శ్రీ పి. రాజగోపాల నాయుడు:—అధ్యక్షా, 9న తేదీన ఉదయం అసెంబ్లీ ముందు జాతీయ సత్యాగ్రహ సమితి వారు, స్త్రీలు picketing చేశారు. వారు picketing చేస్తున్నప్పుడు, శ్రీ సుందరయ్యగారు చెప్పినట్లు, వారిని Arrest చేశారు. Arrest చేయాలని అనుకొన్నారు. Arrest చేశారు. దాని మీద మేము ఏమీ complaint చేయడంలేదు. ఎందుకంటే, వారు arrest కోరి వచ్చారు, arrest చేశారు. అయితే నేను చెప్పేది ఒకటి. ఇప్పుడు అక్కడ men పోలీసులే కాకుండా, women పోలీసులు కూడా వచ్చి ఉన్నారు. మరి అక్కడ women పోలీసులు ఉన్నప్పుడు, ఆ స్త్రీ సత్యాగ్రహులను arrest చేయడం కాని, లేక వారిని అవతలకు నెట్టడంగాని, ఆ women పోలీసులు చేయకుండా ఒక responsible officer, Assistant Police Commissioner గా ఉన్నవారు కర్రి పట్టుకొని వారిని వెనుకకు నెట్టడము, భుజము పట్టి తోయడము ఈ విధంగా చేయవచ్చునా అనేది ప్రశ్న. Arrest చేయాలని అనుకొన్నారు. Arrest చేయవచ్చు. బహుశా Women Polices లేకుండా ఉన్నట్లయితే ఏదో కారు లోపలికి పోవాలని ప్రయత్నిస్తూ ఉంటే, వారిని తోసినామని చెప్పడానికి వారికి వీలుండేది. ఇప్పుడు ఆ విధంగా చెప్పడానికి కూడ వీలులేదు. ఎందువల్లనంటే, 7,8, women పోలీసులు అక్కడ ఉన్నారు. ఆలాగు వారు ఉన్నప్పటికీ, వారితో నిమిత్తం లేకుండా, పోలీసు ఆఫీసరుగా ఉన్న ఆయన వచ్చి వారిని కర్రితో నెట్టడం, భుజము పట్టి తోయడము చేశారు. ఈ విధంగా స్త్రీలను చేసినట్లయితే, ఇంగత స్త్రీలు ఎవరూ కూడా ముందుకు వచ్చి సత్యాగ్రహము చేసేదానికి వీలులేకుండా ఉంటుందని, వారిని terrorise చేసేదానికి ఈ ఎత్తు ఎత్తి ఉన్నట్లయితే, అది విఫలం అవుతుంది. ఇది అమానుషమని చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వము కూడా దీనిని అంగీకరించవలసిన అవసరం ఉన్నది. చాలా మార్లు ఈ విధంగానే జరుగుతున్నది. అసలు ప్రభుత్వము వారిని ఎందుకు గాను arrest చేస్తున్నది వారికి బయటి ప్రజలతో Contact లేకుండా ఉండేదానికి arrest చేస్తున్నారు. Rule of law maintain చేయాలని దాని కోసం arrest చేస్తున్నామని అంటున్నారు. దానిని అంగీకరించినప్పటికి వారిని మీరు custody లో పెట్టుకొన్నారు. వారిని జైలులో పెట్టుకొన్నప్పుడు వారి ఆరోగ్యమును చూడవలసిన అవసరం ఉన్నది. ఆ వ్యక్తి ముందు ఏలాగైతే జీవిస్తున్నాడో ఆలాగే అక్కడ కూడా జీవించడానికి అవకాశములు కల్పించవలసిన అవసరం ఉన్నది. అంతే గాని లాఠీలతో కొట్టడంగాని, లోపలికి తీసుకువెళ్లి వారికి ఏలాంటి సౌకర్యాలు కల్పించకుండా చేయడంగాని చాలా తప్పు. అంతే కాకుండా, అక్కడ కూడా పోలీసువాళ్లు, ఇంగతా వాళ్లు ఏమంటున్నారంటే, మీరు ఎందుకుగాను జైలుకు రావలసివచ్చింది, జైలుకు వచ్చిన వాళ్లకు కావలసిన సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదా? అందులో మీరు rules ను వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి అన్ని కష్టాలు పడేదానికి సంసిద్ధంగా ఉండాలని చెప్పుతున్నారు. ఇదేమిటో నాకు అర్థం కావడంలేదు. జైలుకు పోవాలని అనుకొన్నప్పుడు, ఏ సౌకర్యము లేకుండా ప్రతి వాడు తిండిలేకుండా స్నానం లేకుండా ఉండాలని ఉన్నదా? మరి ఈ విధంగా ఎంత

దన్నారు. కాని ఆయన కట్టి ఇచ్చి పుచ్చుకొని కూర్చున్నారు; అంటే అక్కడివారిని నెట్టి అయినా నెట్టి ఉండవచ్చును, లేక obstruct చేసినట్లు ఉండవచ్చును. మంత్రిగారు చేసిన statement లో స్త్రీ సత్యాగ్రహులను స్త్రీ పోలీసులతో handle చేశారుగాని మగ పోలీసులుగాని, ఆఫీసర్లుగాని, వారి వద్దకు పోలేదనేది, జోక్యం చేసుకోలేదనేది సరైనదికాదు. నా వద్ద పార్వతమ్మగారు వ్రాసిన ఉత్తరం ఉన్నది; జైలులో ఉన్నవారు వ్రాసిన ఉత్తరం నా వద్ద ఉన్నది. సబ్ జైలులో పరిస్థితుల గురించి వ్రాశారు.

Mr. Speaker :—Perhaps after that lady wrote to you and after it was brought to the notice of the Government, they would have taken all precautions.

శ్రీ పి. సుందరయ్య:—తరువాత సౌకర్యాలు చేశాము కాబట్టి, అంతకు ముందు చేసినది మాత్రం నిజం కాదనుట సబబుకాదు. But to deny is not correct. వెంకటమ్మ గురించి, ఆ రోజున సత్యాగ్రహంచేసిన వారు ఇచ్చిన స్టేటుమెంట్సు ఉన్నవి. అడ్వకేట్సు ఇచ్చిన స్టేటుమెంట్సు ఉన్నవి. తరువాత మళ్లీ నాకు టెలిఫోనుమీద చెప్పారు. ఇక్కడ మీరు చర్చ allow చేస్తే. ఆ రికార్డు తెచ్చి వర్షన్ మా (version) సరైనదని చెప్పడానికి వీలుంటుంది. ప్రతి మంత్రిగారు deny చేయడం లాభంలేదు. అక్కడ ఒకరు కాదు, ఇద్దరు కాదు, వందమున్నప్పుడు లాఠీచార్జి జరిగింది. హాస్పిటల్‌లో పెట్టింది, రికార్డులో అక్కడ జరిగిన రెప్రెజెంటేషన్ శాసన సభ్యులు వి. కె. ఆదినారాయణరెడ్డిగారు నాకు స్వయంగా చెప్పారు. నాగిరెడ్డిగారు కబురు చెప్పారు. మంత్రిగారికి వచ్చిన రిపోర్టుప్రకారం అదంతా నిజం కాదని చెబితే ఈ పోటో ఒక్కటి చాలు వారు చెప్పింది నిజంకాదనడానికి.

Mr. Speaker :—I will announce my decision on Modnay.

BUSINESS OF THE HOUSE

Sri K.V. Narayana Reddy :—Regarding Azamjahi Mills I wanted to say that it is a very important vital industrial concern in the whole of the South and gross mismanagement was going on for the last three years and several times most of the hon. Members on the floor of the House demanded for a thorough enquiry and we do not know....

Mr. Speaker :—You have given notice of that to the concerned Minister ?

Sri B.V. Gurumurthy :—Only yesterday he has given that paper to me ; I think it is too premature to make any statement. I need some time. Just now I am not in a position to make any statement.

Mr. Speaker :—(*To Sri K. V. Narayana Reddy*) Do you have any objection to convert this into a motion under Rule 74 ?

Sri K. V. Narayana Reddy : No Sir, I don't have any objection.

Mr. Speaker :—Then on Monday you can have the reply of the Minister.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు—నేను ఇచ్చిన Adjournment motion call attention motion గా convert చేశారు. యింకా చాలదినాలు పట్టుతుందా? ఇక్కడ తీసుకోనటుకు.

Mr. Speaker :—It will be answered during the next three or four days.

STATEMENT BY THE MINISTER FOR PLANNIG AND PANCHAYAT RAJ.

re : Elections to the Panchayats reorganisation of Panchayat Samith Blocks and elections to Panchayt Samithis and Zilla Parishads.

Dr. M. Chenna Reddy :—Mr. Speaker Sir, as I promised the other day in the context of questions and answers on the budget demands, I am making a statement with your permission, Sir, about the elections to the Gram Panchayats, reorganisation of Panchayat Samithi Blocks and elections to Panchayat Samithis and Zilla Parishads.

The question of prescribing criteria for the constitution of Panchayats has been engaging the attention of Government for quite some time. This matter was discussed at various stages, namely, at the time of consideration of the Integrated Panchayats Bill in the Joint Select Committee of the Legislature, at the discussions on the Bill in both Houses of the Legislature and also after the Bill has been passed into Law.

2. Originally, it was proposed that population-cum-economic viability should be the basis for the constitution of a Gram Panchayat. Accordingly the following criteria were then adopted.

(*i*) Population of not less than 1,000 for a Panchayat.

(*ii*) Income of Rs. 1,000 in Andhra area and Rs. 500 in Telengana area where the population is less than a thousand.

(*iii*) Grouping of villages on the basis of distance.

3. When these criteria were applied, representations were received by Government that many of the existing Panchayats would have to be merged with the neighbouring Panchayats to conform to these rules. Specific instances of Srikakulam district was brought to the notice of the Government, where the application of the above

treat చేస్తున్నారు? ఎందువల్లనంటె, ఏ విధంగానైనా వీళ్లను భయపెట్టి ఇక ఎవరైనా జైలుకు వచ్చినా, Sub-Jail కు వచ్చిన చాల కష్టాలు పడవలసివస్తుంది. అందువల్ల ఇక మీదట జైలుకు పోతే కష్టము అనే విధంగా మిగతా వారిని భయపెట్టడానికొరకు, harrass చేయడానికి కొరకు ఈ విధంగా arrest చేసినటువంటి వారిని సక్రమంగా చూడకుండా, వాళ్లను నానా కష్టాల పెట్టి, లాఠీచార్జీలు చేస్తూ అదంతా చేస్తున్నారు. ఇది నీచమునీ చాలా అక్రమమని అమానుషమని నేను తెలియజేస్తున్నాను. దీనికొరకు కొంత చర్చ పెట్టినట్లయితే, అందర చెప్పేదానికి అవకాశం ఉంటుంది, దాని మీద గవర్నమెంటు గూడా ఒక విధానాన్ని అవలంబించేదానికి వీలుంటుంది. కాబట్టి ఈ విధంగా దీనిని allow చేయాలని కోరుతున్నాను.

Sri P. V. Narasimha Rao :—Mr. Speaker, Sir, regarding the allegations in the adjournment motion, I have to submit as follows :—

(*a*) Regarding the ill-treatment of women satyagrahis at the gate of the Assembly :—

The above allegation is baseless. Women satyagrahis numbering 12 were dealt with at every stage by women Police only. No male Police Officer at any stage dealt with the women satyagrahis, much less an Assistant Commissioner of Police.

At about 8 a.m. on the 9th March,some women workers of Bharatiya Jana Sangh arrived at the gate of the Legislative Assembly in batches of 3 and 4 in cars and joined together, despite the prohibitory order enjoining that more than 5 persons should not gather, and raised slogans on their demands. Later the 12 satyagrahis led by Smt. Ramadevi, w/o Sri B. V. Reddi, stopped cars and blocked the passage leading to the Assembly, including Minister for Law. The satyagrahis became out of control and restrained people entering the Assembly and obstructed flow of traffic. They were therefore arrested and removed by the Women Police.

(*b*) Regarding the satyagrahi named Smt. Venkatamma and the injuries she is said to have received at Anantapur :—

This allegation also is totally baseless. There was no satyagraha or any other incident at Anantapur on 29-2-1964 and therefore the question of anyone becoming unconscious or receiving injuries does not arise. However on 27-2-1964 at about 0915 hrs. about 100 persons including 20 women collected before the Taluk Office, Anantapur. Seven of them obstructed the staff and behaved in a disorderly manner. They were therefore arrested and removed. The remaining persons suddenly tried to rush into the office in a riotous manner, when they were prevented by the Police. No lathi charge was resorted to as alleged. In the process of the crowd trying to rush forward and the police trying to prevent them, there was a sort of stamped in the course of which one Venkatamma, aged 38 years, a vegetable vendor of

Anantapur fell down. She soon got up and walked away. She was later taken to the hospital and admitted by some one, without the knowledge of the Police. Intimation from the hospital was received by the Police only after her admission. The Accident Register in the Hospital disclosed that she had an abrasion on the lower lip and tenderness over the chest and left hip joint. She was never unconscious.

(c) Regarding Smt. Parvatamma, sister of Sri V. K. Adinarayana Reddy and the conditions alleged, at the sub-jail, Tadpatri :—

The Judicial Second Class Magistrate, Tadpatri, who is the Superintendent of the sub-jail, Tadpatri, states that Smt. B. Parvatamma is kept in a separate cell. An adjacent cell with a curtain has been provided for her as bath-room-*cum*-urinal. There is a separate latrine for the females in the sub-jail. The cell, the bath room and latrine are kept well cleaned with phenyl, and soap. A female warder also is provided to attend on her. It will thus be seen that elementary facilities for latrines, urinals and bath are provided for women satyagrahis.

I would also wish to add, Sir, that a representation from the Collector has been received to the effect that there are a number of under-trials in the sub-jails and that he may be permitted to shift them to some other sub-jails. Orders have been issued and I think they will be issued to-day—the file came to me yesterday—I am sure there won't be any trouble regarding over-crowding hereafter. Therefore I request you to kindly disallow the motion, Sir.

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు :—ఈ ఫోటో మీరు చూచివుంటారు.

Mr. Speaker:—I have seen it myself. Of course I don't see whether it is the Assistant Commissioner or somebody obstructing the ladies or something like that. I do not know who that police officer is who is obstructing ladies from coming to the front.

Sri P. V. Narasimha rao:—For some minutes I was myself a witness of what all happened there. I may submit that while my car was entering the gate suddently about 6 or 7 women satyagrahis obstructed the way. They only wanted to give some pamphlets, Sir. For that it was not necessary to obstruct the car, but they did not obstruct in large number—about 6 or 7—came all of a sudden and just when the women police were trying to stop them I myself volunteered to take the pamphlets from their hands and after I took the pamphlets my car was allowed inside the gate. That is what happened and I am sure that is generally what happened on that day. I don't know if any men police officers overtly obstructed or pushed themback, but from this photo it is not very clear whether the officer is actually pushing her back. For all that we can understand, he is perhaps pleading with her and asking her not to come forward.

శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులో స్త్రీ సత్యాగ్రహులను స్త్రీ పోలీసులతో handle చేశారుగాని మగ పోలీసులు చేతే

8. The Government have since decided upon the following election programme.

Publication of draft electoral rolls of Gram Panchayats	24-3-1964
Publication of final electoral rolls	24-4-1964
Last date for division of panchayats into constituencies	4-5-1964
Publication of election Notices	10-5-1964
Receipt of Nominations	18-5-1964
Scrutiny of Nominations	19-5-1964
Last date for withdrawal of nominations ..	22-5-1964
Date of publication of valid nominations :	
(*a*) if no appeal	23-5-1964
(*b*) in the event of appeal	26-5-1964

	I Panchayat.	II Panchayat.	III Panchayat.	IV Panchayat.	V Panchayat.
Polling	29-5-1964 (8 a.m. to 12 noon).	31-5-1964 (8 a.m. to 12 noon.)	2-6-1964 (8 a.m. to 12 noon.)	4-6-1964 (8 a.m. to 12 noon.)	6-6-1964 (8 a.m. to 12 noon.)
Counting	29-5-1964 (to start from 2-30 p.m.)	31-5-1964 (to start from 2-30 p.m.)	2-6-1964 (to start from 2-30 p.m.)	4-6-1964 (to start from 2-30 p.m.)	6-6-1964 (to start from 2-30 p.m.)
Publication of results ..	29-5-1964 (4-30 p.m.)	31-5-1964 (4-30 p.m.)	2-6-1964 (4-30 p.m.)	4-6-1964 (4-30 p.m.)	6-6-1964 (4-30 p.m.)
Oath-taking by members and election of Sarpanch and Upa-Sarpanch.	29-5-1964 (from 6 p.m. to 7 p.m.)	31-5-1964 (from 6 p.m. to 7 p.m.)	2-6-1964 (from 6 p.m. to 7 p.m.)	4-6-1964 (from 6 p.m. to 7 p.m.)	6-6-1964 (from 6 p.m. to 7 p.m.)

NOTE.—In the agency areas, each zone will consist of only 3 panchayats as against 5 in other areas and the interval in the dates of polling from one panchayat to another will be 2 days instead of one day as in other areas, *i.e.*, the dates of poll will be on 29th May 1964, 1st June 1964 and 4th June 1964.

criteria was resulting in the reduction of the Panchayats to the extent of 385 out of a total number of 1,845 panchayats. As a special case, it was considered that the financial limit in this district may be reduced to Rs. 500.

4. Subsequently, during the discussions on the Panchayats Bill in the Legislature, the consensus of opinion was that the existing panchayats may continue and the criteria may be modified for formation of new panchayats—Economic viability need not be the main test; for constitution of panchayats as this may be a varying factor from year to year and place to place depending on the releases, grants, collection of taxes, etc. and that population and distance should mainly form the basis. The question was again discussed with the representatives of all the parties. Ultimately, the following criteria were prescribed and rules were framed accordingly.

(1) (*i*) Where any local area comprised in a village is at a distance of two kilometres or less from the village, such area may be excluded from the village and declared to be a village for the purpose of the Act; provided that the population of each of the areas so excluded and of the residuary village is not less than 1,000.

(*ii*) Where any local area comprised in a village is more than two kilometres from the village such area may be excluded from the village and declared to be a village for the purposes of the Act; provided that the population of the area so excluded is not less than five hundred and of the residuary village is not less than 750.

(*iii*) In Scheduled Areas, where any local area comprised in a village is more than five kilometres from the village, such area may be excluded from the village and declared to be a village for the purpose of the Act; provided that the population of the area so excluded is not less than 300.

(2) Where a local area comprised in a village has a population of less than five hundred but is at a distance of more than two kilometres from that village and another local area comprised in a neighbouring village has a population of less than five hundred but is at a distance of more than two kilometres from the village in which it is comprised and the said local areas are continuous and their combined population is not less than five hundred, the Commissioner, may, with the previous approval of the Government, exclude the said local areas from the respective villages in which they are comprised and declare them to be a village for the purpose of the Act."

(3) Where a gram panchayat passes a unanimous resolution that a local area comprised in the village shall not be excluded therefrom, the Commissioner, if satisfied that such resolution is not vitiated by an irregularity, impropriety or illegality shall not exclude such area from the village.

(4) Notwithstanding that a local area comprised in a village or contiguous local areas comprised in neighbouring villages fall short of the requirements specified in tests (1) and (2) for their exclusion from the village or villages and declaration as a village, the Commissioner, if satisfied that such shortage is negligible and that such exclusion and declaration is necessary or desirable, may so exclude and declare, with the previous approval of the Government.

(5) The District Collectors have been taking action for re-constituting the Panchayats with reference to the criteria mentioned above. From the preliminary reports received from the Collectors it has transpired that this re-grouping has resulted in considerable increase in the total number of panchayats to the extent of about 4,000 more than the number of panchayats that existed earlier.

6. Representations have also begun pouring in for and against such re-grouping and also complaining that the criteria are not being uniformly followed in respect of all villages now being re-grouped. The Government found on a preliminary examination of the proposals sent by the Collectors that there is some substance in the apprehensions. The Collectors have also brought to the notice of Government many practical difficulties in the matter of implementation of these rules, especially in the Telangana area where hamlets are not clearly demarcated in the revenue records. As the Government programmed to push through the elections before the monsoon sets in, there is not enough time now left to consider all such representations and complaints received in this regard and anything done in a hurry within this short period may lead to more confusion and anomalies may arise. They have, therefore, decided that the ensuing ordinary elections to Gram Panchayats should be conducted only in respect of those which have been in existence on 18th January 1964, the date of commencement of the Andhra Pradesh Gram Panchayats Act 1964.

7. The question of re-examining the criteria prescribed for the re-grouping of panchayats in all its aspects will be taken up by the Government after the elections are completed.

9. The Government have considered the report of the High Power Committee on the re-organisation of the Panchayat Samithi Blocks in the State. They have since decided that the total number of Blocks should be reduced to 306 as against 448, now existing. But there will be no reduction in respect of Tribal Blocks.

10. The details of the district wise reduction of blocks are as shown below.

Name of the district.	Number of existing Blocks.	Number of Blocks Proposed.	Reduction.
(1)	(2)	(3)	(4)
1. Srikakulam	34	24	10
2. Visakhapatnam	33	24	9
3. East Godavari	29	19	10
4. West Godavari	25	16	9
5. Krishna	24	16	8
6. Guntur	35	23	12
7. Nellore	28	19	9
8. Chittoor	25	17	8
9. Cuddapah	18	11	7
10. Anantapur	23	15	8
11. Kurnool	25	16	9
12. Mahboobnagar	23	15	8
13. Hyderabad	10	8	2
14. Medak	16	10	6
15. Nizamabad	12	8	4
16. Adilabad	15	11	4
17. Karimnagar	21	14	7
18. Warangal	18	13	5
19. Khammam	15	13	2
20. Nalgonda	19	14	5
Total ..	448	306	142

11. The aotual delimitation of the blocks in each district based on the criteria suggested in the above report will be worked out by the Government and the final list will be announced in due course.

12. The mode of election of the Presidents and Vice-Presidents of Panchayat Samithis and the Chairmen and Vice-Chairmen of the Zilla Parishads will, however, continue to be the same, as at present.

18. The election programme for the elections of the office-bearers of the samithis and zilla parishads will be announced subsequently.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.— స్పీకర్, ఇది [illegible] మంత్రిగారు ఇదివరకు ఇచ్చిన వాగ్దానాలను వెనక్కు పెట్టినట్లు [illegible]. గ్రామ పంచాయతీ యాక్టులోని ముఖ్యమైన సెక్షన్సు ప్రకారం [illegible] తీసుకుంటున్నామని ఇదివరకు మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు దానిని క్రమక్రమంగా [illegible] చేశారు. అసలు ఏవి లేదు. 18–1–64 నాడు [illegible] పంచాయతీ కమిటీ [illegible] పంచాయతీ కమిటీలో ఉంచాము. కొత్తగా ఏవి రావు అని చెప్పినాడు [illegible] నాడు ఎవైతే పంచాయతీ కమిటీలు ఉన్నవో వాటినే తీసుకుంటున్నామని [illegible] చెప్పారు. ఈ మధ్య సమితులకు సంబంధించి ఏదో ఆలోచిస్తున్నామని చెప్పారు. [illegible] తిలోదకాలు ఇచ్చినట్లు కనబడుతున్నది. ఇది చాలా ముఖ్యమైన [illegible]. [illegible] ప్రకటన మీద సభ్యులందరు మాట్లాడడానికి అవకాశం [illegible]. [illegible] కొంత టైమ్ స్పీకర్‌గారు ఎలాట్ చేయాలని మనవి చేస్తున్నాను. ఇది ముఖ్యమైన గ్రామీణ జీవనానికి సంబంధించిన సమస్య. పంచాయతీ కమిటీ [illegible] మంత్రిగారు ఇచ్చిన హామీలను వెనక్కు నెట్టినట్లు ఇప్పుడిచ్చిన స్టేట్‌మెంటు [illegible] తెలుస్తున్నది. ఈ స్టేటుమెంటు బట్టి చూస్తే, ప్రభుత్వం మీద మంత్రిగారి మీద [illegible] వత్తిడి వచ్చినట్లు కనుపిస్తున్నది. ఆ వత్తిడి యొక్క ఫలితంగా యీ స్టేటుమెంటు [illegible] కనపడుతుంది. కాబట్టి మంత్రిగారి స్టేటుమెంటుపై చర్చకు [illegible] ఎలాట్ చేయాలని ఇందుకు ఒక రోజు ఎలాట్ చేసినా తప్పు లేదని చెప్పుతున్నాను. స్పీకర్ గారిని దీనిపై చర్చకు టైమ్ నిర్ణయించి ప్రకటన చేయమని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు.—ఇది చాలా ముఖ్యమైన స్టేటుమెంటు. ఇందులో రెండు విషయాలు ఉన్నవి. గ్రామీణ పరిపాలన చాలా ముఖ్యమైనదని మంత్రిగారు చాలాసార్లు సెలవిస్తూ వచ్చారు. ఆ గ్రామీణ పరిపాలనకు పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన చాల ముఖ్యమైన స్టేట్‌మెంటు ఇది. ఆ పంచాయతీ సమితుల రిడక్షన్ అన్నది దీనిలో చాలా ముఖ్యమైనది. బడ్జెట్ డిమాండ్స్‌పై చర్చలలో తప్ప, ఇంతవరకు అసెంబ్లీలో ప్రత్యేకంగా దీనిపై చర్చ జరుగలేదు. ఈ ఫారమేషన్ ఆఫ్ పంచాయతీ విషయంలో పాపులేషన్ ఇన్ కమ్ యీ రెండు క్రయిటీరియన్స దృష్టిలో

పెట్టుకొని ఏర్పాటు చేస్తామని మంత్రిగారు ఇదివరకు చెప్పారు. కాని యీ స్టేటుమెంటులో ఇన్‌కమ్ ఉన్నది తీసివారేసి, ఒక పాపులేషన్ మాత్రమే తీసుకొన్నట్లుగా మంత్రిగారు చెప్పటం జరిగింది. పంచాయతీ రాజ్య పరిపాలన, పంచాయతీ సమితి పరిపాలన వ్యాప్తి చూసినప్పుడు, యీ రిడక్షన్ ఎలా వున్నాయి ఉవుతుందని ఆలోచించటం చాలా ముఖ్యమైనది. కాబట్టి దీనిపై చర్చకు ఎకాశం ఇవ్వాలని, ఇందుకు ఒక రోజు ప్రత్యేకంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, అటువంటి ఎకాశం కలుగజేయువలెనని అధ్యక్షులను కోరుతున్నాను.

(*Mr. Deputy Speaker in the Chair.*)

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: Delimitation Committee Report సభ్యులందరికీ అందజేయలేదు. party meeting లో కాంగ్రెసు సభ్యులకు మాత్రం అందజేసినట్లు తెలిసినది ఇక్కడ నాకు ఇది High Power Committee కాబట్టి యిక్కడ ఈ సభ్యులకు కూడ అందజేస్తే బాగా వుంటుంది

Mr. Deputy Speaker :—They want some discussion. Have you any objection to have discussion on the statement.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇక్కడ పంచాయతీ వీటి ప్రకారం గా delimit చేయమన్నారు. దానికి కలెక్టరుకు అధికారం ఇచ్చి చేయమన్నారు. కాని ఇప్పుడు చేసేవన్నీ యివ్వాళ Notice లో కి వచ్చినవి రాకుండా వున్నవి, రూల్సు ప్రకారం జరగకుండా పాయినటువంటివి వాటని ఏవిధంగా చేస్తారో కూడ తెలపమని నా మనవి.

Mr. Deputy Speaker :—If the Minister wants time for extending the election dates, why should there be a debate on this ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అదే point కూడ ఉన్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:—అదే point గురించి తెలుసుకున్న తరువాత చెప్పవచ్చు

డా॥ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు శెలవిచ్చినట్లు నిజంగా యిది ముఖ్యమైన Statement పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వివరాలు అస్పష్టంగా ఉండి అనేక ఊహాలకు అవకాశం కల్పుగుతూ ఉండేటప్పుడు స్పష్టంగా కొన్ని విషయాలు చెప్పడం తప్పనిసరి అని భావించే ఈ నిర్ణయాలు చేసి House ముందర పెట్టడం జరిగింది. పంచాయితీ యాక్టు జరిగే టప్పుడే పంచాయతీలను ఎట్లా reconstitute చేయాలనే విషయం దృష్టిలో పెట్టుకొని ఎన్ని ప్రయత్నాలు జరిగినాయో వివరంగా చెప్పబడ్డాయి. అయితే ఈ కొద్దిపాటి సమయంలో దీనిని చేయడం ఎట్లా అసాధ్యమై చిక్కులు మరింత కలుగుతాయనే సంగతిని కూడ వివరంగా చెప్పి ఏమైనాసరే, ఈ ఎన్నికలు యీ వర్షాకాలానికి

పూర్తికావాలానేటటువంటిది గౌరవ సభ్యులకు, ప్రభుత్వానికి చేరికీ కు ఉ ఉదుర్దో ఉన్నదనే సంగతి దృష్టిలో పెట్టుకొని యిప్పుడు ఉండే పంచాయతీలు దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు జరుపుకోనడం యిప్పుడు ఏ మార్పులు చేసినా ఎన్నికల కొరకు చేస్తున్నారు. అనేదానికి అవకాశం లేకుండా ఉన్నటువంటి పంచాయతీలపైన ఎన్నికలు జరుపుకోనడం అవసరంగా భావించి ఈ కార్యక్రమాన్ని గౌరవ సభ్యులముందు, House ముందు పెట్టడం జరిగింది. అయితే పంచాయతీలను సౌలభ్యం కొరకు, పరిపాలన సౌకర్యం కొరకు మార్పు కావాలన్నప్పుడు, దానిని ఎన్నికల తరువాత బాగా జాగ్రత్తగా చూసుకొని చేసుకోడానికి అవకాశం వున్నది అందువల్ల దానిలో ఒప్పైనా పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొనడానికి ప్రయత్నం ఆలోచించడంలేదని చెప్పినాటు ఎందుకోదేమోనని మనవి చేస్తున్నాను పంచాయతీ సమితి బ్లాకుల ఎటింతీ రేషన్సు copy ఈ రోజు అందజేయాలని మా Department వారు విశ్వప్రయత్నం చేశారు దురదృష్టవశాత్తు press లో సమయానికి అందనందుకు, నేను ఈ పుస్తకం గౌరవసభ్యులకు అందజేయక పోయినందుకు విచారిస్తున్నాను అది రాగానే గౌరవ సభ్యులకు అందజేస్తానని తిరిగి మనవి చేసుకుంటున్నాను. ఈ విషయాన్ని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో Informal consultative committee లో ముందుగా తేదీ చర్చించు కున్నాము అనే మాట budget demand సందర్భంలో కూడ నేను మనవి చేశాను. వారందరి అభిప్రాయాలు తీసుకొనడం జరిగింది అసెంబ్లీలో ఈ విషయాలు చర్చించాలనే గౌరవ సభ్యులకు, budget discussions లో చెప్పినప్పుడు నేను అప్పుడే వినయపూర్వకంగా మనవి చేసుకున్నాను. ఈ విషయాలను అసెంబ్లీముందు పెట్టి చర్చించుకొనడానికి కాదు ఏరకమైన consultation సాధ్యం అవుతుందనే మాట నేను మొదటే మనవి చేశాను. Informal consultative committee లో షుమారు 60 మంది గౌరవ సభ్యులు ఉన్నారు. అసెంబ్లీ సభ్యులు పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వారినే కాకుండా కొందరు ముఖ్యమైన రాజకీయపార్టీ నాయకులను కూడ ప్రత్యేకంగా ఆహ్వానించి వారితో కూడ చర్చించడం జరిగింది పంచాయతీ సమితుల యొక్క delimitation స్పష్టంగాలేకపోతే మాకు గ్రామాల్లో ఎట్లా ఈపంచాయతీ ఎన్నికల వ్యవహారాలు చేసుకోవలసి వుంటుందని రోజూ జిల్లాలనుండి, తాలూకాలలో నుండి Enquiries వస్తున్న సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. కాబట్టి ఈ విధంగా చేయబడిందని మనవి చేస్తున్నాను. ఎన్నికల పద్ధతిని మార్చాలనే ఆలోచన ఉన్నదనే సంగతిని నేనుకూడ అంగీకరిస్తున్నాను. ఆ విషయాన్ని ఆలోచించే Final decision కాలేదు, చేస్తాము. అనే మాటకూడ నేను ఎప్పటికప్పుడు చెబుతూ వచ్చాను. Final గా నిర్ణయం చేసేటప్పుడు సహజంగా సాధక బాధకాలు, మంచి, చెడ్డలు అన్ని జాగ్రత్తగా ఆలోచన చేసుకొని ప్రభుత్వము, మంత్రివర్గము చేసిన నిర్ణయం నేను ఈ పూట సభముందు

పెట్టాను. దీనిని గురించి నేను ఏమీ వ్యాఖ్యానం చెప్పడం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా దీనిపైన మరొక చర్చ అవసరంలేదనుకొననిసేను మీరు ముందు వినయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: —Blocks delimitation వచ్చినప్పుడు వారికి ఈ report ఇవ్వలేదు. చాల ముఖ్యమైనది ఇప్పుడు Blocks delimitation విషయం చూసినప్పుడు ఆదిలాబాద్‌లో 15 బ్లాక్సు వుంటే 11 అయినాయి. ఖమ్మంలో 15 వుంటే 13 అయినాయి. కడపలో 18 వుంటే 11 అయినాయి. 18 వున్నవి 11 అయినాయి, 15 వున్నవి 13 అయినాయి ఏ విధంగా బ్లాక్సు delimitation అయినదో చెప్పేటందుకు కూడ report లేదు. కాబట్టి మేము చెప్పడం కూడ సాధ్యం కాదు. Instances మాత్రం quote చేస్తున్నాము గాని. ఆ జిల్లాను ప్రత్యేకించి పేర్కొనాలనే ఉద్దేశ్యంతో కాదు. ఆ delimitation report లేకుండా యాదేదో ప్రభుత్వంవారు table మీద పెట్టి, పేరు ఏదో informal consultative committee లో discuss చేశాము. అప్పుడు పార్టీ నాయకులను పిలిచాము అని చెబితే పిలిచి వుండవచ్చు. పార్టీ నాయకులనే కాకుండా మొత్తం శాసన సభలోనే చర్చించినప్పుడు సభ్యులంతా తమ తమ నియోజక వర్గాలలో ఉన్న పరిస్థితులన్నిటిని వివరించుటానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం అనేక పర్యాయములు చెబుతూ వచ్చినది ఇది administrative set up లో new set up అని పరిపాలన ఎక్కువ సమర్థవంతంగా చేయడానికి యిది ఉపయోగించేటట్టు వంటిదని పంచాయితీ రాజ్యాన్ని గురించి, పంచాయతీ సమితుల గురించి చెబుతూ వచ్చారు. అటువంటప్పుడు ప్రభుత్వం High Power Committee లో discuss చేశాము Informal Consultative Committee లో discuss చేశాము యిక్కడ అవసరం లేదు అనడం న్యాయంకాదని, దీనికి తప్పకుండా ఒక రోజు కేటాయించవలసిన అవసరం వున్నదని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ఆ రిపోర్టును ప్రత్యేకించి పార్టీ report కాకుండా అందరికీ అందజేసేటట్లుగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల):—Actual delimitation will be announced in due course అన్నారు. మేము పల్లెటూళ్ళకు గాని లేకపోతే towns లోగాని వెళ్ళినట్లయితే మొట్టమొదటిప్రశ్న, అన్నిటికన్న, పంచాయతీ elections కన్న Blocks ఏవిధంగా మారుస్తారు అనేది due course అంటే ఎన్నాళ్ళు దానికి ఏమైనా time limit చెప్పగలరా? చెబితే అందరికీ సంధిగ్ధావస్థ పోతుంది.

డా. ఎం. చెన్నారెడ్డి :—మొత్తం జిల్లాలలో ఉండే బ్లాకుల సంఖ్య ఎంత? ఎంత తగ్గించినారు అనేది తెలపడం జరిగింది. ఒకొక్క చోట తగ్గించడం అనేటటువంటిది?

ఎట్లా చేయాలి అనే దానిపైన వివరాలు చూచి, గ్రామాలు, geographical conditions యివన్నీ చూడడానికి అవకాశం ఉంటుంది. April 15th లోగా ప్రయత్నం చేసుకోడానికి వీలు పడుతుందని నేను మనవి చేసుకుంటున్నాను.

శ్రీ ఎ. సుందరయ్య :—Informal committee of leaders గా వేసి పెట్టాము. కాని అక్కడ ఉన్న ప్రతిపాదనలకు final గా నిర్ణయించినవి చేసిన ప్రతిపాదనలకు చాల తేడాలు ఉన్నాయి. అక్కడ 290 అయితే ఇక్కడ 306 ఉన్నారు. అక్కడ కొన్ని principles ఏర్పాటు చేశారు. 16 ఎక్కువ చేశారు అక్కడ వచ్చిన చర్చలో సంఖ్యకు కొంచెం తగ్గించాలని నిర్ణయం కూడా ఉన్నాయి. 16 ఎక్కువ చేయడం జరిగింది. ఏ సూత్రాలమీద చేశారో ఏ రకంగా చేశారో లేదో మాకు తెలియదు. గ్రామాలు ఎట్లా చేశారు అనేది సంగతి కాదు. ఆ గ్రామ పంచాయతీ ఎన్నికలు పాత basis మీద చేసినా యిప్పుడు ఎన్నికలు జరుపుతున్నారు. పంచాయతీ సమితులు కూడ పాతపద్ధతి ప్రకారంగా పంచాయతీ అధ్యక్షుల ద్వారానే, సమితి అధ్యక్షుల జిల్లా పరిషత్ అధ్యక్షులు అవుతారు, సమితులు తగ్గిస్తున్నారు. మార్పులు చేస్తాము అంటున్నారు. 5 ఏళ్ళదాకా గ్రామ పంచాయతీలలో మార్పు ఉండదు. గ్రామ పంచాయతీలలో ఏమైనా మార్పులు తెచ్చినట్లయితే పంచాయతీ సమితుల మీద రేపు గ్రామానికి అధ్యక్షులు అయితే వాళ్ళందరు పాల్గొంటారు. రెండు గ్రామాలు 1 పేట పంచాయతీలు అయితే 4 పేటలు ఒక పంచాయతీ అధ్యక్షులు ఒకచోట ఉంటే హక్కుగాని అధ్యక్షుణ్ణి ఎన్నుకొనే దానికిగాని లేకుండా పోతుంది. మొత్తం complicated అవుతుంది. జూన్ నెలాఖరులోపల పంచాయతీ ఎన్నికలు జరపాలని పంచాయతీలకు పంచాయతీ సమితులకు ఉన్న అవినాభావ సంబంధం వల్ల, బ్రహ్మముడి సంబంధమువల్ల అనేక చిక్కులు వస్తున్నాయి. వీటన్నిటినీ శాసనసభ కూడ ఆలోచించాల్సిన పరిస్థితి వుంటుంది. కాబట్టి ఎప్పుడైనా Budget sessions లో వారి demand ముందు వచ్చింది. వెనక వచ్చినట్లయితే మళ్ళీ చర్చించవల్సిన పని ఉండేది కాదు. దీనికి ఒక అవకాశం యివ్వడమే మంచిదిగా వుంటుంది. లేకపోతే చాల గందరగోళానికి, చాల చిక్కులకు కూడ దారి తీస్తుందేమో ఆలోచించమని కోరుతున్నాను. 28వ తారీఖు adjourn అయ్యే లోపల ఎప్పుడైనా ఒక మధ్యాహ్నంపూట పెట్టి చర్చించకపోతే, సభ్యులయొక్క అభిప్రాయం తెలుసుకొనిచేసే దానికి వీలు లేకుండా ఉంటుంది. అది చేయడం మంచిదేమో ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏదైతే ఈ High Power Committee తో ఉద్దేశిస్తున్నాము అని చెప్పారో ఆ vital nerve కాస్త తెగిపోయింది. పంచాయతీ సమితులు direct గా పంచాయతీ మెంబర్లే ఎన్నుకొనేటట్లువంటి proposal తెస్తామని expedite చేయడం యిదంతా జరిగింది. చెన్నారెడ్డిగారు ఈ సందర్భంలో ఎందువల్ల

defeat అయిపోయినారో నాకు తెలియ లేదు. ఇది ఏ పరిస్థితులలో తీసుకు వచ్చారు ఇంత కష్టపడి మనం act చేసి ప్రయోజనం ఏమున్నది? ఈ ప్రసవవేదనంతా నిష్ప్రయోజనం అయింది. దీనికి ఏదైనా క్రొత్త ఆలోచన చేయడానికి గాను సభ్యులకు అవకాశం యిచ్చే టాగా ఫైనలైజు చేసేవిధం ఆలోచించమని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—In the light of the discussion, you can revise in consultation with the Consultative Committee. If the Minister wants time for prolonging the election dates, why debate on this ?

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—డిస్కషన్‌కి అవకాశం ఇవ్వడానికి అభ్యంతరం వుండకూడదు.

Mr. Deputy Speaker :—He says that he does not have the patience

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—రెండు మూడు రోజులు సాయంత్రం కూర్చొని చర్చ కొనసాగిద్దాం. It is an important matter and the Speaker should come to our rescue and give us time.

Mr. Deputy Speaker:—The leader of the opposition has said that it is not in consonance with what was said. You can call for a consultative committee and discuss.

Sri P. Sundarayya :—The Government might have taken its own course of discussions. Finally, we are not responsible. There are so many suggestions. కొన్ని suggestions గవర్నమెంటు తీసుకుని వుండవచ్చును. మేము యిచ్చిన suggestions మాత్రం అవి కావు. అంతవరకు చెప్పగలను. ఫైనల్‌గా వచ్చిన నిర్ణయానికి మేము బాధ్యులము కావు. మేము చెప్పేది ఒకటి, చివరకు జరిగేది ఒకటి ఆ కమిటీలలో వీరు తీసుకున్న అన్ని నిర్ణయాలకు మేము బాధ్యులము అయినట్లుగా. మేము అంగీకరించినట్లుగా వాతావరణం ఏర్పడుతున్నది కాబట్టి చెప్పవలసి వస్తున్నది, ఆ విషయములు యిక్కడ తిరిగి చర్చించడం మంచిది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాల్ని దృష్టిలో వుంచుకుని దీనియొక్క importance గుర్తించి స్పీకరుగారు నిర్ణయించ వలసిన అవసరమున్నది హౌస్ యొక్క హక్కును కాపాడవలసి వున్నదని నేను అధ్యక్షులను కోరుతున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—అధ్యక్షా: ఇందులో పట్టుదలగా, ఎప్పైనా సరే హౌస్‌లో డిస్కస్ చేయడానికి వీల్లేదు అనేదేమీ లేదు. practicability ని దృష్టిలో వుంచుకుని నేనీవిషయం మనవి జేస్తున్నాను. అంతేతప్ప మరేమీ కాదు. ఇన్‌ఫార్మలీ కన్సల్‌టేటివ్

కమిటీలో చర్చలు దృష్టిలో పెట్టుకున్నాం అన్నానుగాని, గౌరవనీయులు ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా వారు చేసిందే మేము చేశామని గాని, లేక మేము చేసినదంతా వారు అంగీకరించారని గాని, ఏవిధంగానూ నేను అపాదించ దలచుకోలేదు. అది నేను స్పష్టం చేయదలచుకున్నాను. అప్పట్టి చర్చల తర్వాత, 290 [illegible] 16 [illegible] జరిగింది. మళ్ళీ ఆ విషయం తమకు గుర్తుకు తేవడానికి మాత్రమే నేను మనవి చేస్తున్నాను. కమిటీవారు ఇచ్చిన దానిలో మార్జినల్ కేసులు కొన్ని వున్నాయి. లక్షా యాభై వేలు వున్నచోట్ల ఒకటి పెట్టవచ్చునా, లేక రెండు పెట్టవచ్చునా, లక్షా తొంభై వేలు వున్నచోట రెండు పెట్టవచ్చునా, ఒకటి పెట్టవచ్చునా, ఏరియాను, పాపులేషన్ను దృష్టిలో వుంచుకొని ఆ మార్జినల్ కేసెస్ విషయంలో నేను స్పష్టపరచాను. ఎన్ని చేస్తాం అనేది మంత్రివర్గం, డిపార్టుమెంటు ఆలోచించి, ఆ రిపోర్టులోని క్రైటేరియాను దృష్టిలో వుంచుకొని మార్జినల్ కేసుల హద్దు వరకు మాత్రం యీ విధంగా నిర్ణయించడం జరిగింది. అంతేగాని, ఇందులో ఇన్ఫార్మల్ కన్సల్టేటివ్ కమిటీ చెప్పినవి మాత్రమే పెట్టామని కాదు. నాన్‌అఫిషియల్ మెంబర్సు యింకా అదనంగా వేసుకోవాలి, లేకపోతే ఎట్లాగయినా House ముందుకు తీసుకురావాలి అన్నప్పుడు la.t time నేనొకమాట మనవిజేశాను. ఏరకంగానైనా సరే consult చేసి, ఆలోచన చేస్తాం అభిప్రాయం తెలుసుకొనడానికి ప్రయత్నిస్తాం అని మనవిజేశాను. అయితే మనకు కొద్దిపాటి సమయం మాత్రమే ఉన్నది. వావిలాల గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా యివన్నీ నిరుపయోగం అనే వారి అభిప్రాయంతో నేను ఏకీభవించలేక పోతున్నాను. ప్రసవవేదన అంతా నిరుపయోగం అయిపోయిందని అనుకొనడం మంచిది కాదు. ఇదేమీ "స్టిల్-బార్న్ చైల్డ్" కాదు. 8 పౌన్ల బిడ్డ పుట్టాలనుకుంటే 7 పౌన్ల బిడ్డపుట్టిందని నేను అంగీకరించడానికి సిద్ధంగా వున్నాను.

సీక్రెట్ బాలెట్, వార్డుల విభజన మొదలైన విషయాలెన్నో ఇంకా యిందులో వున్నాయి. ప్రాణం లేదనే నిస్పృహ వావిలాల గోపాలకృష్ణయ్యగారికి రాకూడదు. మంత్రివర్గం చివరికి ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది. ఆ నిర్ణయం సంపూర్ణంగా వారు చెప్పే విధంగానే వుంటుందని అనుకోడానికి లేదు. ఈ కమిటీ ఈ లిమిటేషన్సు అన్ని దృష్టిలో వుంచుకొని మంత్రివర్గం నిర్ణయానికి రావలసి వుంటుంది. గౌరవ సభ్యులకు బాధ కలిగించి, మా ఇష్టంవచ్చినట్లుగా చేస్తామనే దృక్పథం మాత్రం లేదని నేను సవినయంగా మీద్వారా వారికి మనవిజేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—తమరు స్పీకరుగారితో ఆలోచించి రూలింగ్ ఇవ్వండి. ఇప్పుడే దానిని రిజెక్టు చేయకండి.

Mr. Deputy Speaker :—I will send this to the Business Advisory Committee, and if they so feel that it may be taken up for discussion then the matter will come to the House.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65.

Voting of Demands for Grants.

Demand No. I—Land Revenue—Rs. 93,97,000

Demand No. X—District Administration and Miscellaneous—Rs. 5,76,22,000

Demand No. XLIII—Compensation to Zamindars—Rs. 48,64,500.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అధ్యక్షా, మరొక విషయం ఇప్పుడే గౌరవనీయ మంత్రిగారు మరొక స్టేటమెంటు యిచ్చారు. ఈ స్టేట్‌మెంటులో కొన్ని ఫిగర్సు కూడా ఉన్నాయి. ఈ ఫిగర్సులో నాకు కొన్ని సందేహాలు వున్నాయి. బహుశ మంత్రిగారు వాటిని నివృత్తి చేస్తారని ముందుగానే అడుగుతున్నాను. నిజామాబాదుకు సంబంధించి లాండు రెవిన్యూ, అడిషనల్ అసెస్‌మెంటు ఆక్టు రాకముందు 34 లక్షల 92 వేలకు పైగా ఉండేది. అదే 72 లక్షల 42 వేలకు పెరిగింది అన్నారు. తెలంగాణా ఆక్టు ప్రకారం సెస్సుకూడా తగ్గాలి. ఇదివరకు 31 నయాపైస, ఇప్పుడు 25 నయాపైసల ప్రకారం వసూలు చేస్తున్నారు. ఆ విధంగా చేస్తే 17 లక్షల 60 వేలు ఉన్నది. మిగిలిన జిల్లాలకు సంబంధించి చాలా వ్యత్యాసం కనబడుతున్నది. ఈ ఫిగర్సు కరెక్టేనా, అయితే ఎందువలన వ్యత్యాసం కనబడు తున్నది ? తిరిగి లెక్కవేయు వలసి వున్నదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను)

Mr. Deputy Speaker :—Do you (to Sri N. Ramachandra Reddy) want to say anything ?

Sri N. Ramachandra Reddy :—At every stage, how can I answer. They can ask for clarification at the end or I must be allowed to speak.

Mr. Deputy Speaker:—Is there any difference between his statement and your own statement ?

Sri N. Ramachandra Reddy :—I don't think so.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఫిగర్సు ఇవ్వము అని అంటున్నారా ?

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ఇచ్చిన స్టేటుమెంటులో మార్పులేమీ వుండవు క్లారిఫికేషన్సు వుంటే చివరను చెబుతాను అంటున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మొదట కొద్దిగా మాట్లాడతాను అన్నారు మంత్రిగారు.

Mr. Depuy Speaker :—Do you want to give your observations now?

Sri N. Rumachandra Reddy :—I will speak at the end.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు కానివ్వండి కానివ్వండి అంటున్నారు దేశంలో పెద్ద అలజడి జరుగుతున్నదిగదా, దాని దృష్ట్యా రెవిన్యూ మంత్రిగారు ఏమైనా చెబుతారేమో దానిపై చర్చను ఆధారం చేసికోవచ్చును అని మేము అనుకున్నాం. చివరన చెబుతాం అంటే చివరిమాట వారిదే అవుతుంది ఇంక డిస్కషనుకు స్కోపు వుండదు.

ఐనప్పటికీ, "ఇదేగదా పద్ధతి" అని ఆరంభిస్తాను. మొట్టమొదట గవర్నమెంటు వారు ప్రతిపాదించిన ఈ రెండు డిమాండ్సును, అండ్ రెవిన్యూ డిమాండు, డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ డిమాండు, రెంటిని హృదయపూర్వకంగా వ్యతిరేకిస్తున్నాను. కారణాలు తమకు తెలుసు. తరువాత మనవిజేస్తాను.

ప్రప్రథమంగా డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషనుకు సంబంధించి నాలుగు మాటలు చెప్ప దలచుకున్నాను.

ఈ అసెంబ్లీ కొత్తగా ఫారం అయిన రోజుల్లో నేను చెప్పాను. ప్రభుత్వంవార ఆ సలహాలను వేటిని కూడ పాటించినట్లుగా కనుపించదు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ప్రజలందరికీ కూడ విశ్వసనీయంగా వుండాలంటే కొన్ని కొన్ని పనులు జరగాలని అప్పుడు మనవి జేశాను. ఈ సంవత్సరంకూడ తిరిగి మనవి చేస్తున్నాను. జిల్లాలలో వుండే స్టాట్యూటరీ అథారిటీస్ అంతా కూడ with in the limits impo:ed by the statutes స్వేచ్ఛగా వారి అథారిటీని నిర్వహించడానికి అవకాశం ప్రభుత్వం వారివ్వాలని మనవి చేస్తున్నాను. స్టాట్యూట్స్ పాస్‌చేసుకోవడం, ఒక ఆఫీసరు పేరు పెట్టుకోవడం, వారికి కొన్ని పవర్సు వున్నాయని చెప్పడం జరుగుతోంది. అవి నిజమైన పవర్సుక్రింద వుండాలి. ఒకవేళ జిల్లాలలో వున్న ఆఫీసరులు స్టాట్యూట్స్ ప్రకారం నిర్వహణ చేయడంలో పొరపాటు చేస్తే, ప్రభుత్వం దగ్గరకు ఫిర్యాదు వచ్చినట్లయితే సరిచేయడానికి యత్నాలు చేయాలి కాని స్టాట్యుటరీ లిమిట్స్‌లో ఫంక్షన్ చేయకుండా అనేకవిధాల ప్రెషర్స్ తేవడం న్యాయం కాదు. ముఖ్యమంత్రిగారు కొత్తగా అడ్మినిస్ట్రేషనులో వచ్చారు. కాబట్టి దీనిని వారు దఖలు పుచ్చుకోవలసిందని మనవి చేస్తున్నాను. రెవిన్యూ బోర్డు అఫీషియల్స్‌కు, కలెక్టరులకు, తహశీల్దారులకు—యావన్మందికి వర్తిస్తుంది. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషనులో వున్న వారికి ఆక్టు ప్రకారం నడుచుకుంటున్నాము.— without fear or favour without affection or ill will దేవుడి మొహం చూసి చేస్తున్నాము అనే ధైర్యం వుండాలి. ఏదైనా చేస్తే వెంటనే ట్రాన్స్‌ఫర్ అయిపోతామేమో ననే భయం వారిలో వుండకూడదు. పలుకుబడి గల ఎం.ఎల్.ఏ.లు, పొలిటీషియన్స్ వెళ్లితే, వారు చెప్పినట్లు వినకపోతే ట్రాన్స్‌ఫరు అయిపోతామనే భయం చాల మంది ఆఫీసర్సులో వుంది. ఆభావం విస్తృతంగా వుందని నేను వేరే

చెప్పక్కరలేదు. అది ఫ్యాక్ట్, ముఖ్య మంత్రిగారు దీనినిగమనించాలనిసూచిస్తున్నాము రూల్సు ప్రకారం రెండేళ్ళో,మూడేళ్లో తాము వుండవలసినస్థలాల్లో వుంటామనే ధైర్యంతో ఆక్టు ప్రకారం చేసుకుంటే ఒత్తిడులు కాని, యిబ్బందులు కాని రావనే నమ్మకం వారికి కలగాలి. వారి పనులలో తప్పు వుంటే ప్రభుత్వం దిద్దవలసిందే. వారు చక్కగా మెలగడానికి నూతన వాతావరణం సృష్టించవలసిందని మనవిచేస్తున్నాను జిల్లా పరిషత్తులక, కలెక్టరులకు వున్న సంబంధం విడదీయాలని నేను రెండు మూడు పర్యాయాలు సూచించాను. సీనియర్ ఆఫీసర్, జిల్లా పరిస్థితులన్నీ కూడ అదుపులోవుంచుకోవలసినవాడు, అన్ని శాఖల విషయాలు బాగా తెలుసుకోదగినవాడు. అటువంటి వారికి యీ జిల్లా పరిషత్తు వ్యవహారాలిచ్చి, స్టాండింగ్ కమిటీలనీ, యివ్వనీ, అవ్వనీ, పెట్టి కొంతవరకు పార్టీ ఎం.ఎల్.ఏ.లతో కూడ సంబంధం కలిపి, పార్టీ నానఫీషియల్ ప్రసిడెంట్సుతో సంబంధం కలిపి యిరుకులో పెట్టడం జరుగుతోంది. మొదటే నేను సూచించినప్పుడు ప్రభుత్వంవార్య అంత నమ్మకపోయినా ఇప్పుడు అనుభవంవల్లనైనా నమ్మవలసిందని మనవిచేస్తున్నాను. జిల్లా కలెక్టరును ఒక సుప్రీం ఆఫీసరుగా వదలి పెట్టవలసినదని నా మనవి. జిల్లా పరిషత్తులకు, అవి వున్నన్నాళ్లు సీనియర్ ఆఫీసర్సు సలహాలు కావలసినట్లయితే ఒక జాయింటు కలెక్టరును, మంచి వారిని వేసుకోవచ్చు. ఆ జాయింటు కలెక్టరుకు జిల్లా పరిషత్తు వ్యవహారాలు అప్పజెప్పాలి.కాని జిల్లా కలెక్టరుకు అప్పజెప్పడం జిల్లా పరిషత్తులకే భంగకరమని మనవి చేస్తున్నాను. అడ్మినిస్ట్రేషనులో స్టాండర్డ్సు పడిపోవడానికి యిదొక కారణం అవుతున్నది.జిల్లా కలెక్టరును ప్రభుత్వ ప్రతినిధిగా ప్రత్యేకంగా వుంచినట్లయితే పరిషత్తులలో సంబంధంలేకుండా అడ్మినిస్ట్రేషనులో పకడ్బందీవస్తుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలో తగాదాలుతగ్గడానికి, ఉద్యోగస్థులందరికీ ఒక విధమైన ఆత్మవిశ్వాసం, ధైర్యం రావడానికి వారికి ప్రభుత్వం పాస్ చేసిన ఆర్డరులవల యిబ్బంది కలిగితే ఇప్పుడున్న ప్రొవిజను అపీలు చేసుకోవడం. ఇబ్బందికరమైన ఆర్డర్లు పాస్ చేసిన వారి ద్వారానే సుపీరియర్ అధారిటీకి అపీలు ఫైలు చేసుకోవలసివుంటుంది. అది వెడుతుందో, వెళ్లదో, అన్ని చోట్లా వెళ్లదు. కాగితం త్రొక్కేస్తారు. వెళ్లలేదని మరోసారి వ్రాస్తే ఇట్ యిజ్ ఆల్రెడీ కన్సిడర్డ్, అందుచేత రిజెక్టెడ్ అంటారు. మూడవ సారి మళ్లావస్తే ఇకపైన మళ్లా అప్లికేషను పెడితే నిన్ను నేను పనిష్ చేస్తాను అని వ్రాస్తారు. జిల్లాలలో ఇది జరుగుతోంది. సెక్రటేరియట్‌లో కూడ తక్కువ రాంక్సులో వున్న ఉద్యోగస్థులకు యీ యిబ్బంది కలుగుతోంది. అందువల్ల అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేయవలసిందని మనవి చేశాను. ప్రభుత్వం తమ చేతిలో అన్ని హక్కులు రిక్రూట్‌మెంట్ ప్రమోషను, పోస్టింగ్, పనిష్మెంటు స్టేజీలలో వుంచుకోవచ్చును. కాని గ్రీవెన్సు వచ్చినప్పుడు మాత్రం అపెలేట్ అధారిటీ,రివైజింగ్ అధారిటీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు అప్పచెప్పవచ్చు. ప్రతి జిల్లాకు ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వేయవచ్చు.హైదరాబాదులో సెక్రటేరియట్ లెవెల్‌లో వున్నవారికి వేరొక ట్రిబ్యునల్ వేయవచ్చు. ఇట్లు వేసినట్లయితే ఉద్యోగస్థులకు సంతోషం వుంటుంది. మూడవ వారు జుడిషియల్ మైండ్‌తో నిష్పక్షపాతంగా చేశారు, ఆ తరువాత మన అదృష్టం అనే ఆత్మవిశ్వాసం

వుంటుంది. కాని, దీనికి ఒకటే అభ్యంతరం విని వున్నాను.—ఆఫీసర్ల మీద కంట్రోలు పోతుందని. ఆఫీసర్ల మీద కంట్రోలు ఎప్పుడూ పోదు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను వేసినట్లయితే ప్రభుత్వం మీద భక్తి పోతుందని, అందువల్ల చెప్తున్నాను. కంట్రోలు పోతుందని సీనియర్ ఆఫీసర్లు కొందరు యిటువంటి అభ్యంతరాలు లేవదీస్తారని నాకు తెలుసు. తమకు జూనియర్ ఆఫీసర్ల మీద, మిగిలిన ఉద్యోగుల మీద కంట్రోలు తగ్గుతుందనే వుంది. హైకోర్టుకు ఏ విధంగా మున్సిఫ్‌ల మీద, డిస్ట్రిక్టు జడ్జిల మీద కంట్రోలు పోదో అదే మాదిరిగా ప్రభుత్వానికి, సీనియర్ ఆఫీసర్లకు మిగిలినవారి మీద కంట్రోలు పోదు. మున్సిఫ్ కోర్టుపై అపీలు డిస్ట్రిక్టు జడ్జికి పోతుంది. డిస్ట్రిక్టు జడ్జి పైన హైకోర్టుకు పోతుంది. ఆ మున్సిఫ్ మీద వున్నటువంటి కంట్రోలు తప్పిపోదు. అడ్మినిస్ట్రేషనులో ముఖ్య మంత్రిగారికి తెలుసు. ప్రతి మంత్రిగారికి కూడ అనుభవం వుంటుంది. నూటికి 40 స్థలాల్లో సర్వీసు మాటర్స్‌తో వుంటాయి. ఇవి డిస్పోజ్ ఆఫ్ చేయడంలో బ్రహ్మాండమైన ప్రెషర్స్ వస్తాయి. తాలూకాల నుంచి, జిల్లాల నుంచి హైదరాబాదులోకి వచ్చే సగం మంది సర్వీసు మాటర్లు కోసం, మిగతా సగం మంది పబ్లిక్ సర్వెంట్లకు వస్తారు. అందుచేతనే యీ ఊరంతా కంజెషన్, ఢిల్లీలో కూడ యిదే జరుగుతోంది. మదరాసులో వున్నప్పుడు కూడ యిదే జరిగేది. ప్రభుత్వంవారు దీనిని దృష్టిలో వుంచి అపెలేట్ పవర్సు తీసేసుకొని, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ డిస్ట్రిక్టు లెవెల్లో, స్టేట్ లెవెల్‌లో కూడ వేసుకొని, వారిచ్చిన తీర్పుల ప్రకారం ఆర్డర్లు పాస్ చేసినట్లయితే కాన్స్టిట్యూషను కూడ భంగం కాదు. ఉద్యోగస్థులకు భంగం కాదు. ప్రభుత్వానికి పెండింగ్, పొలిటికల్ ప్రెషర్స్ యివన్నీ కూడ తగ్గుతాయి. కాబట్టి నేను చెప్పేది ఓపెన్ మైండ్‌తో నిష్పక్షపాతంగా ఆలోచించి అడ్మినిస్ట్రేటివ్ మెషీనరీలో నూతనమైన అధ్యాయం ఆరంభించవలసిందని ప్రార్థిస్తున్నాను. ఈ మధ్యన గ్రామోద్యోగస్థులు స్ట్రయిక్ చేస్తామన్నారు; మంత్రిగారు అప్పుడు చెప్పేశారు. నూటికి 75 వుంది. ప్రభుత్వంవారు డిస్మిస్ చేస్తామన్నారు. కాని ఏ కారణంచేతనో ఆ కారణాలు ప్రజలు ఊహించుకోవచ్చు. కొద్ది కాలంలోనే వారందరినీ తీసుకున్నారు. అసలు వారిలో అసంతృప్తి ఎందుకు వస్తుంది అంటే సుప్రీంకోర్టు జడ్జిమెంటు తరువాత వారి పొజిషను ఏమిటి అనేది ఇదమిత్థంగా తేల్చలేదు. ప్రభుత్వం ఇదమిత్థంగా వారి పొజిషను తేల్చి స్టాట్యూటరీ బేసిస్‌లో పెట్టాలి. ఒక స్టాట్యూటరీ బేసిస్‌లో పెడితేనే సెక్యూరిటీ ఆఫ్ సర్వీస్, కండిషన్స్ ఆఫ్ సర్వీస్ యివి, ఎమాల్యుమెంట్స్ యివన్నీ వీటి ప్రకారం మేము శక్తి కొలది విధులు నిర్వహించుకొని దేశం అభివృద్ధి కోసం తోడ్పడతాము అనే ఆత్మవిశ్వాసం విలేజి ఆఫీసర్స్‌కు కూడ కలుగజేయవలసిందని మనవి చేస్తున్నాను. ల్యాండ్ రెవిన్యూ విషయంలో యీ ఆక్టు కాన్స్టిట్యూషనల్‌గా యిన్‌వాలిడ్ అని చెప్పుతున్నాను. ఎందుచేతనంటే ఇది అడిషనల్ ఎసెస్‌మెంటు కోసం ఉంది. ఇదివరకే ఉన్నటువంటి ల్యాండ్ రెవిన్యూ అసెస్మెంటు 100% కాని 75% కాని raise చేయవచ్చునని ఉంది. ఇదివరకు అసెస్మెంటు వేయడానికి legal authority లేదని సారా వారి ఖాష్యం అయ్యాంగారి జడ్జిమెంటులోను సుబ్రహ్మణ్యం అయ్యరు గారి జడ్జిమెంటులోను వారు ప్రకారం ల్యాండ్ రెవిన్యూ కలెక్టు చేయడానికి statutory

authority లేదని వారు వ్రాసారు. Sovereign authority క్రింద చేస్తూండే వారు అని కూడా వ్రాసారు. Statutory authority లేకపోయినా గవర్నమెంటుకు ఉన్న Sovereign authority క్రింద వసూలు చేస్తున్నారని వ్రాసారు. Sovereign authority అన్నది Constitution వచ్చిన తరువాత పోయింది. బ్రిటిషు గవర్నమెంటు పోయింది. మన Constitution ప్రకారం statutory authority లేనిదే, అంటే legislative authority లేనిదే,ఏ పన్ను వసూలు చేయ కూడదని ప్రత్యేకంగా వ్రాయబడి ఉన్నది. ఇటువంటప్పుడు దానిని legalise చేయాలనే నేను బ్రతిమాలు కునేది అన్యాయంగా వసూలు చేస్తున్నారని రేపు ఎల్లుండో 18 కోట్లు వరకు పంచిపెట్టాలని నేను వాదన చేయడంలేదు. దీనిని Legal basis మీద పెట్టండి. పెట్టకపోయినట్లయితే డబ్బు ఇచ్చుకోవలసి ఉంటుంది. అనేక పర్యాయాలు ప్రతిపక్షంలో నుంచి చెప్పాము. మేము ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రంచేత ప్రభుత్వంవారు చెప్పింది కాదంటున్నామనే ఉద్దేశం ఉండకూడదు. మేము భారతీయులము; మేము కూడా ఆంధ్రదేశంలోని ఆంధ్రప్రజలము. మాకు కూడా ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉన్నదో అంత బాధ్యత ఉంది. దేశం అభివృద్ధి కావాలని వారికి మనస్సులో ఎంత ఉన్నదో అంతకంటె హెచ్చుగానే ఉంది. ప్రతిపక్షంవారు చెబుతున్నారనే మాట వదలిపెట్టాలి. తమకు జ్ఞాపకం ఉండవచ్చును. Motor vehicles act లో అనేకమైన ప్రావిజన్సు unconstitutional అవుతాయని మేము వాదించి నపుడు ఈ విధంగానే ప్రభుత్వం వాదించారు. ఫరవాలేదు, ప్రతిపక్షంవారు చెబుతున్నారు అన్నారు. మేము ఏ ప్రావిజన్సు unconstitutional అన్నామో అన్నీ హైకోర్టు స్టేజిలోను సుప్రీం కోర్టు స్టేజిలోను పోవడం, ఆంధ్రప్రదేశ్ రాజ్యం ఏర్పడిన తరువాత compensation ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడి మనం రెండు కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చుకోవలసిన విషయం ఆర్థిక మంత్రిగారికి జ్ఞాపకం ఉండే ఉంటుంది. మేము ఏదైనా unconstitutional అవుతుందన్నప్పుడు ఆలోచించాలి కాని ఫరవా లేదు, ఇదివరకు చేస్తున్నారు కదా అనేటటువంటి అభిప్రాయాలు ఉండకూడదు ఏదీ taken for granted గా ఉండకూడదు. Constitutional authority లేకపోతే పన్నులు వసూలుచేయడానికి లేదు. లాండ్ రెవిన్యూవసూలుచేయడానికి Constitutional authority లేదు. లేని దానికి ఇప్పుడు అడిషనల్ అసెస్మెంటుకు ఇప్పుడు ఈ Act pass చేసారు. కాబట్టి చెల్లదని మనవి చేస్తూన్నాను. మనకు వచ్చిన తగాదా అదనపు భూమి శిస్తు చట్టంవచ్చిన తరువాత బ్రహ్మాండమైన అలజడి దేశంలో బయలు దేరింది. ఇది brush aside చేస్తే లాభంలేదు. లేదు అనుకుంటే లాభంలేదు. సత్యాగ్రహం వరకు వచ్చినతరువాత ప్రభుత్వంవారు పత్రికలలో ఒక advertisement వేసారు. దుబారా ఖర్చులలో ఇది ఒకటి. మినిష్టర్ల speeches అన్నీ బాగా విస్తృతంగా ప్రకటనలు జరుగుతూ ఉంటాయి. న్యాయంగా advertisement వేయవలసిన అగత్యంలేదు. అయినప్పటికి వేస్తారు. పోని నా లాంటి వాడికి పెద్ద అక్షరాలలో చదవడానికి

వీలుగా ఉంది. సులభంగా వేసినప్పటికైనా న్యాయంగా వ్రాయవలసింది. అందులో తప్పులు వ్రాయడం న్యాయం కాదు. ఒకప్పుడు మాకు చేతులలో భాగట్టు లేక మేము తప్పులు చెబితే చెప్పవచ్చును. ప్రభుత్వంవారు మాత్రం తప్పులు చెప్పడం ఏ విధమైన న్యాయం కాదు. ప్రజారాజ్యంలో తమ పదవికికాని శాసనసభకుకాని గౌరవదాయకం కాదని మనవిచేస్తున్నాను. అందులో ఏమి వ్రాశారు. 1890 లోనో ఎప్పుడో re-settlement అయిన తరువాత మేము ఎప్పుడు పన్నులు increase చేయలేదని వ్రాసారు. Standardisation Act అని వ్రాసారు. అది ఏమి న్యాయంగా ఉంది. Stock file తీసుకొని ఒకసారి చదువండి. అందులో ఏమి వ్రాసారు— కొంతవరకు ప్రభుత్వం re-settlement policy ని ఆపివేసినప్పటికి prices లోని వ్యత్యాసం వలన కొన్ని జిల్లాలలో ముందు, కొన్ని జిల్లాలలో తరువాత సెటిల్మెంటు అవడం వల్ల వాటిని standardise చేస్తే బాగుంటుందని వ్రాసుకొన్నారు. అందులో 1914 కు ముందు సెటిల్మెంటు అయిన వాటికి రెండు అణాలు, ఒక అణా కలిపారు. 1914–23 మధ్య సెటిల్మెంటు అయిన జిల్లాలకు అణా ఏదో కొంత కలిపారు. 1923 తరువాత సెటిల్మెంటు అయిన వాటికి ఏమీ కలుపలేదు. 1923 తరువాత అయిన వాటికి ఆధునిక పరిస్థితులలో సమన్వయింపబడి ఉన్నాయి కాబట్టి దానిపై హెచ్చు చేయనక్కర లేదు అన్నారు. ఇటువంటి సిద్ధాంతంపై ఉన్న Standardisation Act అయినప్పటికి పాస్ చేసారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినది. దానిని మరచిపోయారు. మరచిపోయినప్పటికి ఇక్కడకు వచ్చే ముందు ఆంధ్రప్రదేశ్ రాక పూర్వమే వెంటనే ఒకటి పాస్ చేసారు. 18 3/4% హెచ్చు చేసామని పాస్ చేస్తారు. వారు చెప్పిన సిద్ధాంతానికి కొంచెం వ్యతిరేకంగా ఉన్నా 18$\frac{3}{4}$% అంత బ్రహ్మాండమైన హెచ్చు కాదనే ఉద్దేశంతో ప్రజలలో అలజడి బయలు దేరలేదు. ఒక్క ఏడాది అయినది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి హైదరాబాదు వచ్చేసరికి 18 $\frac{3}{4}$%ను తెచ్చి 37 $\frac{1}{2}$% చేసారు. 1890 నుంచి మేము ఏమీ హెచ్చుచేయలేదు అని advertisement చేసారు కదా! 37 $\frac{1}{2}$% పెరుగు తూనే ఉంది. 1956వ సంవత్సరంలో 18 $\frac{3}{4}$% పెంచినపుడు అప్పటి పరిస్థితులను ఆర్థిక పరిస్థితులను ధరవరలను ఆలోచించుకుని రైతు 18 $\frac{3}{4}$%ఇస్తే చాలును అని అనుకున్నాడు. ఒక్క ఏడాదిలోనే బుద్ధి మార్చుకొని 37 $\frac{1}{2}$% చేసారు. నాలుగు సంవత్సరాలలోనే తిరిగి 100% increase చేస్తామంటే అందులో ఏమైనా న్యాయం ఉందా అంటాను. ఇది Merits మీద జరిగిందా అంటాను. merits మీద జరిగితే. 1956–57లో 37 1/2% increase చేస్తే న్యాయం అను కొన్నాము. 1962 వచ్చేసరికి నాలుగు సంవత్సరాలలో నూటికి నూరు హెచ్చు చేస్తారంటూ ఇదివరకు ఏమీ హెచ్చుచేయలేదని చెప్పిన కారణం సరిగాలేదు. మాకు హెచ్చు చేయాలని ఉంది, ఢిల్లీవారు ఆదేశించారు. కొన్నింటిలో వారు చెప్పిన మాట మేము వినకపోయినా కొన్నింటిలో వింటాము, ముఖ్యంగా పన్ను హెచ్చుచేయడంలో తప్పకుండా వింటాము అని ఆ reasoning వ్రాస్తే బాగుంటుంది. మేము ఈ మధ్యకాలంలో హెచ్చుచేయలేదంటే న్యాయంగా లేదని మనవిచేస్తున్నాను. అసలు ఆలోచించండి. 1956

లో హెచ్చించింది, 1957లో హెచ్చించింది, ప్రభుత్వం మాకు పూర్వం ఇచ్చిన వాగ్దానాలకు వ్యతిరేకంగా చేసారు. 1929వ సంవత్సరంలో re-settlement ఆరంభమైనపుడు సర్కారు జిల్లాలలో re-settlement చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చిన ఐను వెంటనే బ్రహ్మాండమైన ఆందోళన బయలుదేరింది, సత్యాగ్రహ ఉద్యమం క్రింద అనేక మంది నాయకులు జైళ్లలోనికి వెళ్లారు.అపుడు బ్రిటిషు గవర్నమెంటువారి time లో మూడు అణాలు cancel చేయడం జరిగింది. బ్రిటిషు ప్రభుత్వంవారు, కాంగ్రెసు ప్రభుత్వంవారు ఒకరి authority ని రెండవవారు తీసుకొనే సంధి సమయంలో దానిని cancel చేసారు. తరువాత వివరంగా ఆలోచించి రైతుల ఆర్థిక పరిస్థితిని దేశంలోని వ్యవసాయ పరిస్థితిని వ్యవసాయంలో వ్యవసాయదారునికి రాబడి ఎంత ఉంటుందో ఆర్థికంగా ఆలోచించి 1939 వ సంవత్సరంలో కాంగ్రెసు ప్రభుత్వమే పరిపాలనలో వుంటూ re-settlement as a policy abandon చేసారు. 1890 నుంచి ఏమీ చేయలేదు కాబట్టి ఇపుడు చేస్తున్నామని అనడం ఏమి న్యాయంగా ఉంటుంది. Resettlement as a policy abandon చేసినపుడు ప్రజలతో సంబంధములేని ఏ బ్రిటిషువారో గద్దెమీద కూర్చొని ఈ మాటలంటే ఫరవా లేదు కాని మనలోనుంచి వచ్చి వ్యవహారాలు తెలిసినవారు, 1929 ఉద్యమంలో పాల్గొన్న వారు 1890 నుంచి హెచ్చు చేయలేదంటే ఏమి బాగుంటుంది. Resettlement as a policy abandon చేయడం జరిగింది. ఆ వాగ్దానానికి వ్యతిరేకంగా జరిగింద లాప్రకారము చెల్లనిది, ఇదివరకు వాగ్దానాలకు వ్యతిరేకంగా చేసినది ఈ తీర్మానం కాబట్టి మనవి చేస్తున్నాను. పదిమాట్లు చెబుతూంటారు. ధరవరలు వస్తున్నాయి కదా అంటారు. ఎంతమందికి వస్తున్నాయి? అమ్ముకునేవారు ఎంతమంది? సర్కారు జిల్లాలలో 26 లక్షలమంది holders ను లెక్కపేసుకుంటే అందులో 22 లక్షల మంది చిన్నవాళ్ళు వారికి అమ్ముకునేందుకు surplus ఉండదు. తహశీల్దారు రెవిన్యూ ఇనస్పెక్టరు వెళ్ళి జప్తు చేస్తామంటే శిస్తులు ఇవ్వాలంటే అమ్ముతాడు. వారికి అమ్ముకోడానికి surplus లేదు ధరవరలు వచ్చాయంటే ఎవరికో 1% మందికి వచ్చి ఉంటాయి. ధరవరలవల్ల లాభం ఆ one per cent కే separate treatment ఇవ్వండి ఆ one per cent కే ధరవరలు హెచ్చి బాగా లాభం కలిగింది కదా అని మిగిలిన 99% కి రేటు హెచ్చు చేయడం ఆ హెచ్చుచేయడం అనేటటువంటిది 18% కాదు, 37% కాదు, 100% చేసేయడంఅనేటటువంటిది ఇంకా కొన్ని cases లో 300%అవడం అనేటటువంటిది ఏమీ న్యాయం కాదు. మేము చెప్పే విషయాలు ఇదివరకు చెప్పినవే కదా అని ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు అనుకోవచ్చు. చెప్పిందే వినే వరకు చెబుతాం, ఉట్టినే కేవలం చెవులతో వింటూ అసలు వినకపోయినట్లయితే తప్పకుండా మనస్సు, చెవులు కలిపి, వారు వినేవరకు మేము మొఱపెట్టుకుంటామని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న ఉద్యమంకూడా మేము పదేపదే చెబుతున్నాము. ఈ మంత్రివర్గం ఉన్నదా మరో మంత్రివర్గం ఉన్నదా అనే ప్రశ్న లేదు. మాకు ఏమీ సంబంధం లేదు. మాకల్లా వున్నటువంటి మీరీ మామీద పడ్డ బరువు తీసివేయవలసిందని, వారు చేసినటువంటిది న్యాయంకాదు,

భూమి భరించలేదు. రైతు భరించ లేడు, అని ఇదే మా వాదం. కాని పొలిటికల్‌గా ఉండి, ప్రతిపక్షంగా ఉన్నాంకాబట్టి మాట్లాడుతున్నాం అనే ఉద్దేశ్యముతో ఎన్నడూ కూడా అనుకోవద్దని మనవి చేస్తున్నాను. వారికి మాకూ తాపాదేవీలున్నాయా ? వారు అక్కడఉంటే మాకు ఏమికష్టం ఉంది ? మాకు అటువంటిది ఏమీ లేదు అని మరొకసారి మనవి చేస్తున్నాను. వారే ఉండవచ్చును. పూర్వజన్మ సుకృతంవల్ల మంత్రులయ్యారు. ఎప్పుడూ కూడా అలా వుండే మోస్తరుగా చేయాలి. మా బరువు తగ్గించాలి. మాకు కావలసినది అంతే. ఇంకా ఏమి చెప్పారంటే, అనంతరామన్ కమిటీ రిపోర్టు మీరు చూసే ఉంటారు. అందులో కూడా వ్రాశారు. ధరవరలు హెచ్చు ఏదైతే వచ్చిందో అది తాలూకా కచేరీలు చుట్టూ తిరగడానికి వ్యవసాయ ఆఫీసులకు వెళ్ళిరావడానికి అయ్యే ఖర్చులకి ఆ మధ్య ఇవ్వవలసిన దక్షిణలకి ఏదయినా ఒక చోట రూపాయికి పావలా వచ్చినా కూడా అదంతా మాయమై పోతున్నది, మామూలు రైతుకి కట్టడం లేదని ఆ రిపోర్టులో కూడా వ్రాసేవున్నది. అదేమీ ప్రతిపక్షంవారు వ్రాసినటువంటి రిపోర్టు కాదని మనవి చేస్తున్నాను. అంతే కాక వారికి సాధారణంగా ఫెర్టిలైజర్సు available గా లేవనే సంగతి నేను చెప్పినట్లయితే ప్రతిపక్షంవారు చెబుతూనే వుంటారు అని అనకుండా III plan midterm appraisal సెంట్రల్ గవర్నమెంటు publish చేశారు. ఇండియాలోని విషయాలను గమనించారు. మన రాష్ట్రంలోని విషయాలను గమనించి ఇలా వ్రాశారు. In many areas co-operative agencies are not yet undertaking the distribution of phosphate fertilizers and of mixtures on any appreciable scale. అందుచేత వాడికి ఏమైనది, He is obliged to go to the black market వెళ్ళితే Often co-operative credit does not become available to farmers for purchasing the phosphatic fertilizers from private agencies. ఇదీ situation ఇటువంటి situation లో యివన్నీ మేము ఇస్తున్నాముకదా agricultural orientation ఇదంతా మీకోసమే చేస్తున్నాము అంటే, అభిప్రాయం చేద్దామనే. దానికి ఉన్న ఏర్పాట్ల వల్ల మెషినరీ అంతా కూడా కట్టుడీఅంతా మరొక మోస్తరుగా వెళ్ళుతున్నది. నీరు నా ఏరియాకు రావడం కోసం మొట్టమొదట ఉద్దేశించి వాటరువర్క్సు కట్టారు. కాని ఏదో కారణం చేత, levels మారిపోవడంవల్ల నాకు రావలసిన నీరు మరొవైపు వెళ్ళి పోతున్నది ఎక్కడికి వెళ్ళిపోతున్నదో అనేకమైన కాలువలనుంచి ఎక్కడికి వెళ్ళి పోతున్నదో మహాలనబీస్ కమిటీ రిపోర్టు పబ్లిషు కాలేదు కాబోలు వాటి extracts publish అయినాయి. అంతమంది చదువుకున్నారు. మనం అంతా conduitpiper మోస్తరుగా ఉన్నాం. దేశంతో నిగ్గు అంతాకూడా జాగ్రత్తగా అన్ని విధాలుగా ఎక్కడికో పోతున్నదో, అందడం లేదని మనవి చేస్తున్నాను. నేను mid-term appraisal లోంచి చదివినది పలు నాదికూడా కాదని మనవి చెప్తున్నాను. అంతేకాదు ప్లాను అభ్యుదయంకోసం

పన్నులు వేస్తున్నామన్నారు. పన్నులు చెల్లించకపోతే పనులు ఎలా జరుగుతాయని మంచి clever slogan బాగా ఎవరో కనిపెట్టారు "పన్నులు లేకపోతే పనులు ఎలా అవుతాయి?" అది చాలా clerar slogan అయితే మేము చూసేది ఏమిటి ఎలాంటి పనులు చేస్తున్నారు? ఎంతెంత పన్నులు వసూలు చేస్తున్నారు? ఎవరిదగ్గరినుంచి వసూలు చేస్తున్నారు, పనులు చేయండి. పనులు చేయడం కోసమే ప్రభుత్వం ఉంది. పనులు చేయకపోతే ప్రభుతం వెంటనే పోతుంది. పనులు చేయాలి, కాని న్యాయంగా చేయాలి, పక్షపాతం లేకుండా చేయాలి. పని Economical గా చేయాలి. ఈ మధ్యనే Prime Minister గారు Public Administration Institute దగ్గర మాట్లాడుతూ ఆయన చెప్పారు. Bad and uneconomic constructions వల్ల 20% of the డబ్బు waste అయిపోయింది అన్నారు. అది ఏడు కోట్ల యాభై లక్షలు అవుతుంది. నందాగారు హోం మినిస్టరుగారు చెప్పారు. నాలుగు నెలల క్రిందట చెప్పారు, హోం మినిస్ట్రిలోకి వస్తున్న సమయంలో, దుబారా ఖర్చువల్ల 500 కోట్లు పోయిందని చెప్పారు. పనులు చేయలేదని ఎవరూ అనడంలేదు. ఆ పనుల నెపంక్రింద పెట్టుకుని ఎవరికో లాభం చేకూర్చడం ఎప్పుడూ కూడదు. ఒకప్పుడు నెపంలేదు. ఉద్దేశ్య పూర్వకంగా కాదు. కాని ప్రతిపక్షంవారుకాని ప్రభుత్వంలో ఉన్నవారు కాని అయ్యా, దగా జరిగిపోతున్నది. సిమెంటు black market లోకి పోతున్నది. పని సరిగా చేయలేదు. వేసిన కాంక్రీటు చేతో నలిపితే పిండి అయిపోతున్నది. ఒకదగ్గరనుండి తీసుకువచ్చాను అందరికీ చూపిద్దామని. బ్రహ్మానందరెడ్డి గారు నాకంటే సత్తువ ఉన్నవారు. నా సత్తువకే పడిపోయింది. కట్టడం పడిపోయింది. ఏమిరా సిమెంటు ఇలావుంది అంటే పోతున్నది. కోట్లలో కూడినటువంటి వ్యవహారమే అనుకోండి. పనులు చేయండి పన్నులు పుచ్చుకోండి పన్నులు పుచ్చుకోతగ్గ ఇచ్చుకోగలిగిన వాడిదగ్గర వసూలు చేయండి. ఏభూమి యిచ్చుకోగలదో దానిమీద వేయండి. సారంలేని భూమిపైన శక్తిలేని రైతులపైన వేసినట్లయితే అన్యాయమని చెబుతున్నాను. పనులు చేస్తున్నాంకదా అన్నారు. ఆ పనులు న్యాయంగా చేయండి. 500 కోట్ల దుబారా ఖర్చు 700 కోట్ల uneconomic constructions మీద తగలబెట్టి 3 వేలు unaccounted for అయితే 12,500 కోట్లు యిప్పటికి ఖర్చయినది. ఖర్చయితే 3 వేలు un accounted for అయితే పన్నులు యివ్వకపోతే పనులు ఎలాగ జరుగుతాయనే slogan అంతవరకే అక్కడనుంచి ఒక అంగుళం దాటితే ఆ slogan . . రైటుకాదు. అన్యాయం చేసినట్లయితే. తరచు అన్యాయం చేస్తావా అనవచ్చు. అయితేతరచు అన్యాయం జరుగనక్కరలేదు. ప్రభుత్వంలో వున్నవారు వేయికళ్ళతో ఉండాలి. ప్రతిపక్షసభ్యులు దుబారాఉంది, లంచగొండితనం జరిగింది అంటే baseless అనగానే వాడి కరప్షన్ Pyramid heights లోకి వెళ్ళిపోతుంది. దేశంలో ఉన్న పొరపాటు అక్కడే జరుగుతున్నది. Superficial గా ఏమాత్రం slakness వచ్చినా ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని కాదు. ఇక్కడ point out చేయగానే చూడందే immedite గా base-

les; అని అన్నరు సెక్రటరీ వ్రాయడం మంత్రిగారు చదువుతారు. ఈ రోజు ప్రొద్దున్న Woman Police ఉంటూ ఉండగా female సత్యాగ్రహిని మగవారు తోస్తున్నారంటే baseless అని మాయగా మినిస్టరు చదువగా photographs చూపిస్తే clear గా లేదన్నారు. వాడు మొగవాడు అని క్లియరుగా లేదా, ఆవిడ ఆడది అని క్లియరుగా లేదా? అడ్డంగా ఇతను వుండడం క్లియరుగా లేదా? Woman పోలీసు వుండగా Man పోలీసు ఉద్యోగస్తుడు ఆవిడ దగ్గరకు వస్తూ యత్నం ఎందుకు చేయాలి? అది వేరే సంగతి, కాని నేను చెప్పేది, ఏదయినా చెబుతున్నప్పుడు మాకు ప్రత్యక్షంగా నమ్మతగినటువంటిది చెబుతాం. కాని ఈ రోజు ఆయన photographs తీసుకు వచ్చారు గాని అయినా baseless అన్నారు. కాని photograph లో సంబంధంలేని బాధలు land revenue బాధలు. ఇవి కేవలం చెవి మనస్సుతో చూడవలసినవి. నా వెంటవస్తే తీసుకువెళ్ళి మా ప్రాంతంలో కన్నులతో చూపిస్తాను ఎటువంటి ఆర్థిక స్థితిలో ఉన్నారో, ఎటువంటి ఇళ్ళలో ఉంటున్నారో, ఎటువంటి గ్రామాలలో ఉన్నారో, ఎటువంటి నీటి వసరులు లేక భగభగ్గున మండిపోతున్న స్థలాలలో ఉన్నారో, నాతో వస్తే చూపిస్తాను. కాని రాకపోయినప్పటికీ మన మనస్సు, దృష్టి బాగా లగ్నంచేస్తే తప్పకుండా మనం బుద్ధిమంతులం కాబట్టి ఊహాకి అతీతమైనది కాదని మనవి చేస్తున్నాను అభ్యుదయంగా అంతా చేస్తున్నాం అన్నారు Over all effect తీసుకోండి చేస్తే సంతోషమే. అభ్యుదయమే జరుగుతున్నట్లయితే ప్రతిపక్షంలో నిల్చుని మాట్లాడవలసిన అగత్యం ఏముంది అదికూడా లేదు. Third Plan Mid-term appraisal లో ఎన్ని Short falls వ్రాశారో చూసుకోండి Targets exceed అయినాయన్నారు. దేనిలో Exceed అయినారు. పన్నులు వేయడంలో Exceed అయినారు. second

Planలో 11 కోట్లు వసూలు చేయాలని 21 కోట్లు వసూలు చేశారు Target Exceed అయిపోయింది. Third Plan లో సెంట్రలు గవర్నమెంటు వచ్చి 1100 కోట్ల పన్నులు వసూలు చేసుకుంటాం అన్నారు. వసూలు 1,900 కోట్లు. రైల్వేకి ఈ మాదిరిగా ఆదాయం వస్తుందనుకున్న Target Exceed అయిపోయింది. ప్రజల దగ్గరనుంచి పిండి లాక్కోవలసినది కాబట్టి, పోస్టల్ చార్జెస్ ప్రజల దగ్గర లాక్కోవలసిన Income Target Exceed అయిపోయింది Un employment ఉంది తగ్గించాం అన్నారు Un employment figures Exceed అయినది Prices అదుపులో వుంచాం అన్నారు. Target Exceed అయిపోయింది. Public borrowing నియమితంగా ఇలా ఇలా పుచ్చుకుంటాం అని ఉంది. 86% వసూలు చేశారు అయిదు సంవత్సరాలలో యింత borrowing తీసుకుంటాం అన్నది $2\frac{1}{2}$ సంవత్సరాలలో 86% అప్పుడే వసూలు చేశారు. అప్పుడే వసూలు చేశారంటే అప్పుడే ఖర్చు అయిపోయింది తొందరగా ఖర్చు పెట్టినట్లయితే యిదివరకు అనుకున్న పరిస్థితులలో ఎంతదూరానా అయిపోతుందో ఎంతపాయం అవుతుందో విగారే ప్రతిపాదనలే యిక్కడే దేనిలో short fall power లో shortage, transport లో

shortage,coal లో shortage, education standards లో Shortage food grains Production లో shortage 79 మిలియన్ల టన్నుల దగ్గర నుంచి 77 మిలియన్ల టన్నులకు తగ్గినది అంటే 2 మిలియన్ల టన్నుల shortage Fertilisers production లో Shortage National Income growth లో Shortage Raw material Industries కి ఇవ్వడములో shortage Targets వ్రాశారు. Extent of the area to be benefited by fertilisers ఇందులో shortage public sector projects లో 15 కోట్లు లాభము వచ్చినదని అంతా సంతోషిస్తారని వ్రాశారు. Targets ఎంతో వ్రాయలేదు తక్కువ వస్తుందని Mid-term appraisal లో వ్రాశారు Public sector projects లో వచ్చే profits లో short fall. ఒకరు అప్పు ఇస్తాము అని అన్నారు. అప్పుకు పైదేశాల లో authorisations అయిపోయినది. అందులో short fall. అప్పు తీసుకొని సరిగా utilise చేసుకొన్నట్లయితే ఇంతంత పన్నులు వేయనక్కర లేదు. Plant అంతా production లోకి వస్తుంది. తొందరగా Production లోకి వస్తే ఖర్చులు తగ్గుతాయి projects cost తగ్గుతుంది. ప్రాజెక్టుల cost తగ్గినట్లయితే production cost తగ్గుతుంది. Agricultural production cost తగ్గుతుంది ఇక Co-operative credit సంగతి చెప్పాను కదా. Often Co-operative credit does not became available to farmers for purchase from Private agencies Plan of ఈ విధముగా నడుస్తుంది. ఒక సంవత్సరము ఒకటి explain చేయవచ్చు. ఒక గ్రామము గురించి explain చేయవచ్చు. దేశము మొత్తముపైన ఏమి జరుగుతోందనేది చర్చించు కోవడము అవసరము. ప్రతిపక్షాల వారు Raise చేశారు కదా అనేది కాదు మనందరము దేశాన్ని బాగు చేసుకొనడానికి నూతనమైన భారత ప్రజలను పునః సృష్టించుకొనడానికి యావన్మంది ఒక యత్నములో వున్నాము. ఈ మహా యత్నములో పని జరుగుతున్నదా లేదా అని కొంత వరకు వెంట వెంటనే చూస్తూ వుండాలి. కొండ ఎక్కినపుడు చూస్తూ వుంటారు కొండ ఎక్కుతున్నంత సేపు ఏమీ కన్పించదు. కొంతవరకు వెళ్ళి నిలబడి చుట్టుప్రక్కల land scape ఎలా వుంది చూస్తాము. ఆ మోస్తరుగా మనము progress అనుకొన్నది ఎలా వుంది అని చూసుకొన్నట్లయితే, ఇవన్నీ సరిగా వున్నట్లయితే రైతులకు benefits వస్తున్నట్లయితే రైతులు అంత బాధ పడరు. భరించలేని పన్నులను వారి మీదనే వేయ వద్దని అన్నాము. ఒకరో, ఇద్దరో భరిస్తారని అన్నారు. ప్రతివానికి ఒక limit వుంటుంది. నాకు 4 వేల రూపాయలు వస్తున్నాయనుకోండి నేను పెట్టవలసిన ఖర్చు [illegible] దాన్ని, ఇవ్వవలసిన దానికి గాని అది చాలదు. ఒక [illegible] మనము కుంటాడనుకోండి. ఆ కర్రకు రూ. 150లు ఇస్తారా? [illegible] రూపాయలు వస్తున్న మనిషియొక్క [illegible] ఒక [illegible] వుండి [illegible] వుండి. రైతులు పోతారు కార్లలో / తిరుగుతున్నారు అందువల్ల రైతుల [illegible]

గలరు అని అన్నారు. మంత్రుల దగ్గిరపలుకుబడి వున్నట్లయితే మోటారుకార్లలో తిరగ వచ్చు. ఆ తిరిగినవారిమీద వేయవలసిన పన్ను అందరిమీద వేయడము న్యాయముకాదు. ఆ మోటారు కార్లలో తిరిగినవారు భరించ వలసినదంతా distribute అవుతుంది. ఎంత లక్షాధికారియైనా weight అంతా distribute కావాలి. నెత్తిమీద మోయవలసిన బరువు ఇలా చెయ్యెచ్చు, అరచేతిలో పెడతాను అంటే చేయి వంగిపోతుంది 26 లక్షలమంది భూస్వాములలో 22 లక్షలు చిన్నకమతాలు వున్నవారే వారిమీద బరువు వేయవద్దని మనవి చేస్తున్నాను. కేవలము ఒక రూపాయి హెచ్చు వచ్చినదా, అణా హెచ్చు వచ్చినదా 480 లక్షలా, లేక 460 లక్షలా అనేది కాదు అంకెల సంగతి తరువాత మనవి చేస్తాను. ఒక overall view తీసుకోవలసినదిగా మనవి చేస్తున్నాను ఇదీ అంతా మీకోసమే చేస్తున్నాము కదా అన్నారు ఒప్పుకొన్నాము. first plan తరువాత food deficit ఎంత? First plan report చూడండి. 2 మిలియన్ల టన్నుల కోసం deficit plan వేశారు 3వ ప్లాను అయిన తరువాత కూడ food deficit 3 to 5 మిలియన్ల టన్నులు వేశారు మనము ఎందులో progress అవుతున్నాము అని అడుగుతున్నాను. Availability of food prices అందుబాటులో వున్నవా లేదా అనేవి రెండు ప్లాను succeed అయినదా, అభ్యుదయ కార్యక్రమాలు చేస్తున్నారా అనేదానికి గీటురాళ్ళు ఈ రెండు fail అయినవి. ఒక్క పేగులతో మంత్రిగారు వచ్చినప్పుడైనా శుభ్రమైన, చిరుగులు లేని చొక్కా వేసుకొని ముందు కూర్చొన లేక వెనుక కూర్చుని వుంటూండే పన్నులు ఇవ్వాలి అంటేఎలా భరిస్తారో ఆలోచించండి. ఇది human point of view తోను Economic point of view తోను చూడాలి కాని political point of view ను పూర్తిగా మరచి ఎవాలి అని మనవి చేస్తున్నాను దీనికి తోడు ఇతర పన్నులు ఇచ్చుకోవలసినది లేదా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినపుడు sales tax ద్వారా 9 కోట్లు వచ్చేది ఈ రోజున 19 కోట్లు అని బడ్జెటులో వేశారు 7 సంవత్సరాలలో 19 కోట్లకు పెరిగింది పట్టణవాసులు sales-tax ఇస్తున్నారు పల్లెటూళ్ళ ప్రజలు ఇవ్వలేదని ప్రభుత్వము చేసిన ప్రకటనలో సూచించారు అదీ న్యాయముగా వున్నదా? ప్రజల డబ్బుతో వేసిన ప్రకటనలో, అలా సూచించడము మంత్రుల ప్రతిష్టకు ఎంత భంగకరమో ఆలోచించండి. ప్రత్యక్షముగా కాకపోయినా, పరోక్షముగా అయినా వారు ఇచ్చుకోవలసిన పన్నులు వున్నవి. ప్లాను ప్రారంభమైనప్పుడు Excise duty 70 కోట్లు వుండేది ఈ రోజున 70 కోట్లనుంచి 700 కోట్లకు పెరిగినట్లు బడ్జెటులో వుంది. రైతుకు కావలసిన అవసర వస్తువులు. fertilisers గాని, Co-oprative credit గాని అందుబాటులో లేవు. పలుకుబడి వున్న వారికి పెడుతున్నట్లయితే దానికి తోడు ఈ రోజున రూపాయకు రూపాయి పన్ను హెచ్చు చేశాము అన్నట్లయితే ఏమి న్యాయముగా వుంది అని అడుగుతున్నాను. political point of view తో ఆలోచించ వద్దని మనవి చేస్తున్నాను. Capacity ని చూసుకోకుండా బరువు మోపినట్లు

యితే వెన్ను విరుగుతుంది. వెన్ను విరిగితే ఆ మనిషి useless అయిపోతాడు. రైతుకు వెన్ను విరిగితే దేశానికి వెన్ను విరుగుతుంది అనేది మరచి పోవద్దని మనవిచేస్తున్నాను. ఎవరో ఏకనమిస్టు వచ్చి Industrialists అన్ని పన్నులు భరిస్తున్నారు అగ్రికల్చరిస్టు pay చేయడము లేదని ఢిల్లీలో వుండి, అగ్రికల్చరుతో సంబంధము లేకుండా, ఈ లెక్కలు, ఆ లెక్కలు చూసి చెప్పిన మాటలను బట్టి ఇంత భారాన్ని మోపడము న్యాయముకాదు. ఇండియాలో వున్న రెవిన్యూలో 140 కోట్ల వరకు అగ్రికల్చరల్ రెవిన్యూ వస్తున్నది. మిగిలిన రెవిన్యూ అంతా Industrialis's ఇస్తున్నారు. కాబట్టి అగ్రికల్చరిస్టుపైన వేయవలసినదని చెప్పడము తనకు వున్న లాభాలను హెచ్చుచేసుకొనే ఉద్దేశముతో చెప్పిన proposal కానిఇది న్యాయమైన proposal లేదని మనవి చేస్తున్నాను. దానిని కేంద్రము నమ్మినది, ప్లానింగు కమీషన్ వారు నమ్మారు అగ్రికల్చరిస్టు తన due Share ఇవ్వలేదని రాష్ట్రాలకు వ్రాసేసారు. ప్రకటనలలో శిలాక్షరాలతో వ్రాసినట్లు వ్రాసేశారు Stat income కి అగ్రికల్చరిస్టులు 19 శాతమే ఇస్తున్నారు Sales-tax వల్ల ఎంత ఇస్తున్నారు. Excise duty వల్ల ఎంతఇస్తున్నారు. Invisible expenditure ఎంత అవుతోంది అని రైతు ఆర్థిక పరిస్థితులు గమనించ వద్దా అని అడుగుతున్నారు. ఆర్థిక మంత్రిగారు కొన్నిఅంకెలను చెబుతూ అదనపు శిస్తుచట్టము క్రింద 480 లక్షలకంటె ఎక్కువ వసూలు చేయలేదని అన్నారు. అది దేనినిబట్టి చెప్పారని అడిగాను ఇప్పుడు కూడ అడుగుతున్నాను. క్రొత్తగా అదనపు శిస్తు చట్టముక్రింద వచ్చినదీ 480 లక్షలా అది ఏ ఆధారాన్నిబట్టి చెబుతున్నారు పాతదానికీ క్రొత్తదానికి వచ్చిన వ్యత్యాసమా కాదు. పాతది ఎంత? దేనిని cent pe c nt చేస్తామని అన్నారు. దాని effect 200% 300% మాట అలా వుంచండి 1962 సంవత్సరము జూలైలో సెలక్టు కమిటీ సమావేశములు జరుగుతున్నప్పుడున శిస్తులు ఎంత ఇపుడు ఉన్న క్రొత్త ఆక్టు క్రింద ఎంత foresee చేస్తారు-అని అడిగితే ఒక స్టేటుమెంటుఇచ్చారు 1957 లో అదనముగా వేసిన 37½% water rate తో కలుపుకొని 7 కోట్ల 19 లక్షలు అని తీసివేసినట్లయితే 6 కోట్ల 61 లక్షలు అన్నమాట దేనిని అయితే cent percent increase చేయదలచుకొన్నారో అదే normal income అదే Ryotwari income అదే సరియైన income అది 6 కోట్ల 61 లక్షలు. దానిని Cent percent కు increase చేసినట్లయితే ఎంత వస్తుంది? ఈ సంవత్సరం 19 కోట్లు ఎలా వచ్చింది? ఇవన్ని arrears అంటారా? Arrears అయితే ఉద్యోగస్తులు ఇన్నాళ్ళు ఏమి చేస్తున్నారు. ప్రతి సంవత్సరము వసూలు చేసిన డబ్బు ఏమి అవుతోంది 480 లక్షలే అని చెప్పడానికి ఏ ఆధారములేదు. ప్రభుత్వముఇచ్చిన రసీదులో క్రొత్త ఆక్టు క్రింద వచ్చినది. పాత ఆక్టుక్రింద వసూలు అయిన శిస్తులు ఎంత? 480 లక్షలని ఏ ఆధారముతో చెబుతున్నారు? మేము అడిగిన దానిమీద మంత్రిగారు ఇవాళ ఒక స్టేటుమెంటు ఇచ్చారు. దానిలో ఏమివుందీ స్టేటుమెంటు రైటా, తప్పా అనేది చెప్పడము కష్టము. కాని మొదటి విషయము నాకీ

తెలుసు. ఇందులో శ్రీకాకుళం జిల్లా గురించి ఏమి చెప్పాలంటే అదనపు శిస్తు చట్టము అమలులో రావడమువల్ల 84 లక్షలకు increase అయినది అని చెప్పారు. 84 లక్షలు రైటా? ఇది దేనినిబట్టి చెప్పారు? ఇది రైటుం కాదని చెబుతున్నాను. ఇది పూర్వకాలములో వేసిన అంచనా అని మనవి చేస్తున్నాను.

నేను ఆ విధంగా చెప్పటానికి అథారటీ ఏవిధంగా వస్తుందని మంత్రిగారు అడగవచ్చు. ఈ మధ్య సత్యాగ్రహోద్యమం వచ్చిన తరువాత ప్రాపగండా చేయటానికి కలెక్టర్లకు అథారటీ ఇచ్చారు. శ్రీకాకుళం కలెక్టరుగారు ఆ అథారిటీని పురస్కరించుకొని ఒక స్టేటుమెంటు చేశారు. అదనపు శిస్తు చట్టం క్రింద శిస్తు ఎంత పెరిగిందని సత్యాగ్రహులు ప్రచారం చేస్తున్నారో అది వాస్తవం కాదు. ఇప్పుడు వస్తున్నది ఒక కోటి పదహారులక్షం రూపాయిలు మాత్రమే అని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన 84, 85 లక్షలు ఎక్కడ, ఒక కోటి పదహారు లక్షలు ఎక్కడ. ఈ లెక్కలన్ని నమ్మమంటే నమ్మటానికి వీలు ఎలావుందని అడుగుతున్నాను. మేమే కాదు, మీరుకూడా నమ్మటానికి వీలులేదని చెపుతున్నాను. కలెక్టర ఇచ్చిన ఫిగర్ పత్రికలలో కూడా పడింది 12-2-64 నాడు పత్రికలో పడింది దానిని ఎవరు కాంట్రడిక్ట్ చేయలేరు. దానిని రెవిన్యూ బోర్డు కూడ కాంట్రడిక్ట్ చేయలేదు. ప్రభుత్వం ఈనాడు దయాపూర్వకంగా కొన్ని లంకెలు ఇచ్చారు. కాని అవి ఎంతవరకు విశ్వాసనీయంగా వున్నాయి? ఆ లెక్కలను ఆధారం చేసుకొని మేము వసూలు చేసింది 4 కోట్ల 80 లక్షలు అని ప్రభుత్వం చెబితే ఎలా నమ్ముతారు? నేను మనవి చేశాను, ముగ్గురి నలుగురితో ఒక కమిటీని వేయండి, ఈ లెక్కల సమాధానం చూద్దాం. మేము మొట్టమొదట ఈ యాక్టు ప్రవేశపెట్టినపుడు ఎంత వస్తుందని అడిగితే 5 కోట్ల 39 లక్షలు వస్తుందని చెప్పారు. మేము హెచ్చు అనుకొన్నాము. డిసెంబరులో కొంతవరకు మార్పులు చేశారు. మార్పుల్లో 2 కోట్లు, తాలూకా తగ్గించి మేము ప్రజాభిప్రాయం విన్నట్లు కానా అని అన్నారు. ప్రభుత్వం 3 కోట్ల 39 లక్షలని [illegible] చార్జి చేస్తున్నదో అది అండర్ ఎస్టిమేట్ చేస్తున్నారని మా వాదన. 40 [illegible] ఎస్టిమేషన్. ఇట్లాగా పట్టుకొని సత్యాగ్రహం తప్పు. దానిలో [illegible] అని మంత్రులుస్థానంలో కూర్చుని మాటలు చెప్పటం [illegible] సభ్యులకు ఏమి గౌరవంగా వుంటుంది. [illegible] మా అభిప్రాయం ఓవర్ ఎస్టిమెంట్లు, ఓవర్ ఎస్టిమెంటుగా [illegible] హెచ్చు చేయటానికి వీలులేదు. ఆర్థికంగా రైతు చక్కని [illegible] గావున్నవాడి సంగతి మరోవిధంగా చూడండి, అంతేకాని జనరల్ [illegible] అని మేము చెప్పాము. ప్రభుత్వం పోర్స్ చేసింది 3 [illegible] 4 కోట్ల 80 లక్షలు. అంతకంటే హెచ్చు [illegible] మేము బుజావు చేస్తాం, మాకు లెక్కలు [illegible] పూర్వకాలంలో ఎవరో వ్రాసిన [illegible]

innocent గా **the time and labour spent upon is not worth-while** అన్నారు. పన్ను వసూలు చేయటం వర్త్‌వైల్; సెంట్ పర్సెంటు వసూలుచేయటం వర్త్‌వైల్, వాడి వీపు పగలగొట్టటం వర్త్‌వైల్. ప్రభుత్వం చెప్పింది 30 వేల ఎకరాలు ఆయకట్టుగల సోర్స్‌లో మొదటి అయిదు తరాలకు, 16–12 భాగాలు 20–24 వరకు హెచ్చు చేస్తామన్నారు. మేము అడిగింది ఆ కేటగిరీ క్రింద వచ్చిన భూమి ఎంత, ఆ కేటగిరీ క్రింద వేయబడిన ఎసెస్‌మెంటు ఎంత అని. ఆ లెక్కలు ప్రభుత్వం వద్దకు రాకపోతే, రెండు సంవత్సరాలు అయినా తహసీల్దారులనుండి ఆ కబురు రాకపోతే ఏ అధారిటీబట్టి 4 కోట్ల 80 లక్షలని ప్రభుత్వం చెప్తున్నది? దీనిలో 7 కేటగిరీల వేశారు. ఒకటి చదివారు, అదేవిధంగా డిఫరెంటు కేటగిరీస్ వున్నాయి. ఏ కేటగిరీ క్రింద ఎంత భూమి వున్నది, 1367 ఫసలీ క్రింద ఎంత ఎసెస్‌మెంటు వుండేది, ఈ యాక్టు వల్ల ఎంత హెచ్చు అయినది అని మేము అడిగాము. అది తెలుసుకోకుండా ది టైమ్ అండ్ లేబర్ స్పెంట్ ఈజ్ నాట్ వర్త్‌వైల్ అని చెబితే ఎలా? బ్రిటిష్‌వారి కాలంలో వారికి రెస్పాన్సిబులిటీలేదు. కాబట్టి వారికి చెల్లింది. సంఖ్యాబలం వుంది కాబట్టి ఈనాడు వీరికి చెల్లుతున్నది. కాని ఇది సంఖ్యాబలంతో సంబంధం వున్న విషయం కాదు. ఇది న్యాయంతో, ప్రజల కష్ట సుఖాలతో సంబంధం వున్న సమస్య. ప్రజల కష్టం, వారికష్టం, ప్రజసౌఖ్యమే వారి సౌఖ్యం, వారది దృష్టిలో పెట్టుకొని దీక్షతో వుంటేనే అన్నివిధాలా మనం ముందుకు పెడతామని మనవి చేస్తున్నాను. హెచ్చు కాలేదు అంటే రూపాయికి 58 పర్సెంటు కంటె హెచ్చు కాలేదని ప్రకటన చేశారు దానిని మేము ఏవిధంగా విశ్వసించగలం? వెళ్ళిన ప్రతి గ్రామంలోను మేము అడుగుతున్నాము. ప్రజల గోష తెలుస్తుందని నేను కొన్నిటిని ఇక్కడ చదువుతాను. పిఠాపురంవద్ద కుమారపురం అనే గ్రామం వుంది. అక్కడ పూర్వం వున్న రేటు 9 రూపాయలు 19 గస్పీడీలు వుంటే ఇప్పుడు 30 రూపాయలు అయినవి. మరొకచోట ఇదివరకు ఆరు రూపాయల పావలా వుంటే ఈ యాక్టు క్రింద 20 రూపాయలు అయినవి. ఫకీరుద్దీన్‌పాలెం అనే గ్రామంలో మొదట పదమూడు రూపాయల ఆరు అణాలు వుండేది. సెటిల్‌మెంటు ఆఫీసర్ వచ్చినప్పుడు తొమ్మిది రూపాయల పద్నాలుగు [illegible] కు తగ్గించారు. దానిని ఇప్పుడు 30 రూపాయలకు హెచ్చు చేశారు. హెచ్చు కాలేదని చెప్పటం ఎంత న్యాయమని అడుగుతున్నాను. నేను పర్టిక్యులర్స్ ఎందుకు చెబుతున్నానంటే to general అని అంటారని. మేము గ్రామాలకు వెళ్ళినప్పుడు పేర్లతో ఇన్‌స్పెక్షన్ వున్నాకొద్దీ నోట్ చేసుకొన్నాము; ఒక పెద్దరుగా వున్నప్పుడు. అన్ని [illegible] ఎందుకని చింతలపూడి తాలూకాలో వెంకన్న చెరువు క్రింద అతనప్పు [illegible] 483 రూపాయలు వుండేవి. అది వచ్చిన తరువాత 1,829 రూపాయల 79 [illegible] అయినది. అలాగే ఎర్రచెరువు క్రింద పూర్వం 91 రూపాయలు వుంటే ఇప్పుడు [illegible] రూపాయలు అయినది. [illegible] క్రింద 372 రూపాయలు వుండేవి 1,385 అయింది. [illegible] చెరువు క్రింద 440 [illegible] 1,58[illegible] [illegible] అయింది. వెంకటాద్రి చెరువు క్రింద 950 [illegible] 3,103 [illegible]. [illegible] చెరువు క్రింద 26 రూపాయలు

వుండేది 68 రూపాయలు అయింది. ఫ్యూఎనామిలీన్ వుంటే యాక్ష మారిస్తే ఎనామిలీన్ పోతాయి. అవి అసలు ఎనామిలీన్ కావు. ప్రతిచోటా ఇలాగే వుంది. ప్రతి మీటింగ్ లోనూ మేము అడుగుచున్నాము కావలిస్తే మంత్రిని మాతో రమ్మనండి. మాప్రక్కన నిలబడి మీరు సత్యాగ్రహం చేయవద్దని చెప్పమనండి, మేము చేయండి అని చెబుతాము అంటే నాకేమీ ప్రాపగండా అనుకోకండి. మనుష్యులు బాగా వస్తున్నారు మంత్రులు రాకపోయినా కూడాను ఎక్కడాకూడాను గోలపెట్టి పోతున్నారు, వాళ్ళకు కడుపు కాలి పోతున్న సంగతి....మరి ఏలూరుదగ్గర ఒక గ్రామం వున్నది. ఆ గ్రామం పేరు ఏడో పాడు లోగడ డిమాండు సరే ఇది వారు చెప్పినట్లు 9,800 లు, ఇది సరిగా 18,600 లు. సరిగా సెంటు పర్సెంటు అయినదా లేదాండి. ఇందాకా నేను చదివాను 2న్నర రెట్లు అయిందినని, 3 రెట్లు అయినవి చదివాను, సరిగా 2 రెట్లు అయినవి కూడ చూడండి. లోగడ డిమాండు 9,800, ఇప్పుడు డిమాడు 18,600 అలాగే మరొకటి దొంతమ్మూరు అనే గ్రామము ఉన్నది దానికి పాత డిమాడు 8,000 లు ఇప్పుడు 30,000 అక్కడనే పోతనూరు అనే మరోగ్రామం ఉన్నది, దానికి 1,400 లు ఇప్పుడు 10,000 పెద్దాపురం ధగ్గర రాయివరం అని ఉన్నది. దానికి ఇదివరకు పాత డిమాండు 13,000 ఇప్పుడు 60,000 తరువాత ధర్మవరం గ్రామం వున్నది. దానికి పాత డిమాండు 11,000 ఇప్పుడు 46,000 భూపాలపట్నం అని వున్నది. 10,000 రూపాయలు పాతడిమాండు ఇప్పుడు 40,000 రూపాయలు నేను మనవి చేసేది ఈ మోస్తరుగా ప్రతిచోట కూడా పెరుగుతూ వున్నట్లయితే, లేదు మేము నాటికి 58 వసూలు చేస్తున్నామని వారు ఇచ్చే టటువంటి ఈ అంకెలు చెప్పానుకదా శ్రీకాకుళంలో ఇప్పుడు కొత్తగా వచ్చిన డిమాండు 85 అని వేశారు. కలెక్టరు చెబుతున్నాడు అది 116 అలాగని. ఈ విధంగా ఇంకా ఎంతెంతో హెచ్చు అయినదో మీరు ఆలోచించమని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇది ఎక్కువ అయినదని నేను మొదటే మనవి చేశాను కదా రైతులు వారి అవస్థలు చెబుతున్నారు. ఒక మీటింగులో ఒక కాంగ్రెస్ఆయన దానికి మాకు ప్రసిడెంటుగా వచ్చాడు. ఆ మీటింగులో ఆయన చెబుతున్నాడు—వీళ్ళు మందులు ఇస్తామని చెబుతున్నారు, మందు లనే తింటున్నాయి పురుగులు కనువిప్పి తెలుసుకోండని అన్నాడాయన. ఆయన మామూలు గానే మాట్లాడాడు. ఆ మందులను పురుగులే తింటున్నాయి. తరువాత కొన్నిచోట్ల బాగా వున్నచోట్ల తిండికి మిగిలిందికాని అంటే ఏదో 20 ఎకరాలు వున్న వాళ్ళకు కూడ తిండికి మిగిలినది కాని గుడ్డకు మిగలడం లేదు. పోనీ ఇచ్చినటువంటి సప్లయిస్ ఎలాగా వున్నాయి. అమోనియాలో ఉప్పు, ఎన్డ్రిన్‌లో కిరసనాయిలు, సూపర్‌ఫాస్పేట్‌లో సుద్ద ఇది వారు చెప్పినటువంటిది. ఇది నూజివీడు గ్రామంలో, మీరు కావలసివస్తే వెళ్ళి వారిని అడగండి ఈ మోస్తరుగా ఉన్న పరిస్థితులలో శిస్తులు హెచ్చు చేసేస్తాము అంటే ఏమిటి న్యాయం అని చెబుతున్నారు. ఇలాగే నేను ఇంకా ఎన్నో ఇన్‌స్టెన్సెస్ మల్టిప్లై చేసినప్పటికిని కూడ నేను వ్రాసుకోవడం తక్కువే వ్రాసుకున్నాను కాని ప్రతిచోట కూడాను ఇదే మోస్తరుగా పెరిగిందని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి మిగిలినటువం

పాయింట్సులోకి వెళ్ళుతాను. ఇంకా ఎరియర్సు మంత్రిగారు చెప్పేటటువంటిది ఏమిటంటే వారు మొన్న స్పీచ్ ఇస్తూ నాకు వెరిఫై చేసుకొనేదానికి వీలు లేకపోయింది—ఆయన ఈవిధంగా చెప్పారు. 62–63 సంవత్సరంలో 9 కోట్లు నార్మల్ రెవిన్యూ అన్నారు వారు. 330 లక్షలు ఎరియర్సు అన్నారు. 250 లక్షలు మాత్రమే ఎడిషనల్ ఎసెస్మెంటు క్రింద వచ్చిన దన్నారు. అంతెలు కొంచం వెరిఫై చేయండి. మాకు ఏమంటే చూచు కుందుకు అఫీషియల్ పెర్సన్ మాకు దొరికింది కాదు. టేపు రికార్డింగు వినటానికి వీలు లేకపోయింది, వీలు లేదు అన్నారు. ఆ కారణంచేత ఏమో నేనంటే మీకు తెలియదు లేకపోతే మీకు వినిపిద్దాము అన్నారు ఆఫీసర్సు. దానికి ఒప్పుకోలేదు. లెజిస్లేటర్సుకు ఉన్న పొజిషన్ ఇది. మేము వెళ్ళి మాట్లాడింది, మంత్రులు మాట్లాడింది అఫీషియల్ పెర్సన్ చూసుకోవడానికి వీలు లేదు. అది పోని టేపురికార్డింగులో విందాము వెళ్ళి అంటే మేము వెళ్ళడానికి వీలు లేదు. ఈ రోజున స్పీకర్ గారితో చెబితే, లేదు ఇటుపైన ఏదో ఎరేంజుమెంటు చేస్తాము తప్పకుండా మరేమీ ఇబ్బంది లేదు అన్నారు. కాని నిన్ననే మీదగ్గర చెప్పేముందు ఈ ఫిగర్సు మరోమారు వెరిఫై చేద్దామనుకున్నాను. మీరు చెప్పినటువంటిది 62–63 లో 9 నార్మల్ రెవిన్యూ అన్నారు. 330 లక్షలు ఎరియర్సు వసూలు చేశామన్నారు. దానికి 250 లక్షలు ఎడిషనల్ ఎసెస్మెంటు అన్నారు. అదీ ఏ విధంగా చేశారు. అప్పటికి వున్న ఎరియర్సు ఎంత? 330 లక్షలు డిమాండులో మీరు చూపించారు. ఆ 9 కోట్లు నార్మల్ అనేది ఏది. నార్మల్ అనేది ఇంకాకనే నేను మనవి చేశాను. ఏదైతే ఇప్పుడు డబుల్ చేశామో ఆ ఫిగర్ నార్మల్. ఏది 661 లక్షలు, అది 1367వ ఫసలీకి వారు ఇచ్చారు. మరి దానితో ఇదీ, ఈ 330 లక్షలును ఆ రోజుకు వునవి. ఆ ఫిగర్‌లో ఎంత చూపించారు, చూపించిన దానిలో ఎంత ఎరియర్సు చూపిస్తున్నారు. దానికి 962 లక్షలని స్టేటుమెంటు ఇచ్చారు 63 నవంబరులో అయితే 64–65 లో ఆ 9 కోట్లు ఇందులో కలిపారా? 250 లక్షలు ఎరియర్సు వసూలు చేశామన్నారు. అవి ఎప్పుడు వసూలు చేశారు. మిగిలినటువంటిది ఇందులో కలిపారా? కలిపినట్లయితే మీరు ఇచ్చినటువంటి 17 కోట్ల కంటేకూడ 4, 5 కోట్లు హెచ్చు అవుతుంది. ఎందుకు ఈ లైబార్లు, డిఫరెన్సెస్ అన్నీ రావలని నేను మనవి చేస్తున్నాను. మీరు ఎరియర్సు అన్నీ కూడ బడ్జెటులో చూపిస్తున్నారు మీరు పోర్స్ చేసేటటువంటి ఎమౌంటులో 1763 లక్షలలో ఎంత నార్మల్ రెవిన్యూ నార్మల్ రెవిన్యూ నాకు తెలుసు, 661 లక్షలు మిగిలినది అంతా కూడాను ఎరియర్సు అయినా కావాలి, లేకపోయినట్లయితే అదనపు శిస్తు చట్టంక్రింద అయినా కావాలి. ఎంత మీకు ఎరియర్సు ఉన్నాయో చెప్పండి. నవంబరు 63 లో వచ్చి 9న్నర కోట్లు అన్నారు. మేము వసూలు చేసినది ఇప్పుడు 330 లక్షలు తరువాత వసూలు చేశామన్నారు పోని 63–64లో ఎంత వసూలు చేశారు రూ. 250వసూళ్లు చేశారు. ఈ మిగిలినటువంటి ఏరియర్సు ఎందులో కలిపారు ఆ ఏరియర్సును ఈ అదనపు శిస్తు చట్టంక్రింద ఇచ్చినటువంటి ఎమౌంటు కల్పించినట్లయితే మీరు చెప్పినటువంటి 1763 లక్షలకన్నా కూడ 4, 5 కోట్లు హెచ్చు కావాలి. ఈ అంకెలు ఎక్కడ వేస్తున్నారు. ఈ అంకెలు వేయడంతో మాకు కనుపించేటటు

వంటిది. మరొకటి కనుపిస్తున్నది. ఏమిచేశారు. మీరు ఇప్పుడు బడ్జెటు స్పీచ్‌లో చెప్పారు. మెమొరాండంలో కూడ వ్రాశారు. ఈ సంవత్సరం రివైజ్డు ఎస్టిమెట్ ఎందుకు హెచ్చుఅయినది అన్నట్లయితే 133 లక్షలు మాకు అదనంగా వచ్చింది. అన్నారు పాతది 1969 లక్షలు ఈ 133 లక్షలు ఈ 1699 లక్షలకు కలిపి ఎందుకు వేయలేదు. 1736 లక్షలు ఎందుకు వేశారు. ఒక కోటి ఎందుకు తగ్గించేశారు ఆ కోటిఏమిచేశారో తెలుసునాండి. లాండురెవిన్యూలో తీసివేసి మిసిలేనియస్ రెవెన్యూలో కలిపారు, ఏమి న్యాయం వున్నదండీ 133 లక్షలు వచ్చినదని బడ్జెటు స్పీచ్‌లో కలిపారు చెబుతున్నట్లయితే మరి అందులో ఆ కోటి ఏమి చేశారో అది చూపించవచ్చు. ఆ రివైజ్డు ఎస్టిమేట్‌లో అది బాగా వచ్చినదని నిజముగా ఎక్కడ ఉన్నదని వెతికాను నేను, వెతికితే తెలిసింది. ఈ అదనపు మొత్తము ఎక్కడ కలిపారంటే మిసిలేనియస్ రెవిన్యూలో కలిపారు. మిసిలేనియస్ రెవిన్యూలో ఎరియర్సు ఎప్పుడూ కలపరు. అసలు ఆర్డినరీ రెవిన్యూ అనేదానిలో ఆర్డినరీలాండ్ రెవిన్యూలో బేసిక్ రెవిన్యూ 661 లక్షలు ఆ ఎరియర్సు కూడ కొంత కొంత వేస్తున్నారు అని నేను అనుకొంటున్నాను. లేదు కొంత కొంత కాదు. కొంత కొంత అయినా కాదు అని చెప్పడానికి ఆధారాలున్నాయి. ఇప్పుడు మాకు వచ్చిన ఇబ్బందులలో —బెల్ టయిమ్ అయిపోయిందంటున్నారు. టయిమ్ చాలా వున్నది. అనంతమైనటువంటి కాల ప్రవాహంలో—

Mr. Deputy Speakor :—Only five minutes more.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అయిదు నిమిషాలా! ఇంకా చాలా వున్నదండీ. మనవి చేస్తున్నా అసలు నేను మధ్యను మాట్లాడితే ఈ టైమ్ ఇచ్చేవారు. మొదట మాట్లాడినప్పుడు కొంచం హెచ్చు ఇవ్వవద్దా. ఇప్పుడు చూడండి. ఈ ఎరియర్సు ఏమాత్రం వస్తాయి అంటే 57–58 చూస్తే బడ్జెటు డిమాండు 978, రివైజ్డు ఎస్టిమెట్ 978 కాబట్టి అందులో ఎరియర్సు లేవు తరువాత 58–59 లో మాత్రం బడ్జెటు ఎస్టిమేట్ 1058 వేస్తే వసూలు 953 కాబట్టి 1 క్రోరు ఎరియర్ ఉన్నది. ఆ తరువాత సంవత్సరం. 59–60 లో మీ బడ్జెటు ఎస్టిమేటు 1089, వసూలు 1062. కాబట్టి ఎరియర్సు చాల తక్కువ. ఎక్కడనుండి తీసుకొని వస్తున్నారు ఈ ఏరియర్సు 9 1/2 కోట్లు తరువాత 60–61 కి 1067 బడ్జెటుది, దానితరువాత అక్కౌంట్సులో 887 ఇక్కడ మాత్రం 120 లక్షలు ఆ కోటి, ఈ కోటి చిల్లర కలిపితే 270 లక్షలు అయినది. అయిన తరువాత 61–62 కు వచ్చినట్లయితే మీ బడ్జెటు ఎస్టిమెట్‌కును ఎక్కౌంట్సుకును డిఫరెన్సు 150 లక్షలు ఉన్నది. కాబట్టి మొత్తము ఎరియర్సు మీకు 420 లక్షలు రావాలి. మీ రివైజ్డు ఎస్టిమెంట్సు, అకౌంట్సు చూపినట్లయితే అవి ఎరియర్సు క్రింద మీరు భావించినట్లయితే 420 లక్షలుండాలి. మరి 9 కోట్లు అని అక్కడ ఇచ్చారు. 9 కోట్లు ఇస్తే ఈ రివైజ్డు ఎస్టిమేటులో మీరు ఎందుకు కలపలేదు వచ్చే సంవత్సరం అది ఏమి చేస్తారు. కొంత కొంత ఎరియర్సు అందులో ఎందుకుచూపించారు. ఎరియర్సు కలెక్షన్‌వల్ల మీకు హెచ్చుగా వచ్చినది 133 అన్నప్పుడు అది అందులో కలప

చూపించడం మానివేసి మిసిలేనియస్ రెవిన్యూలో ఎందుకు చూపించాలి ఇవన్నీ నేను ఎందుకు మానవి చేస్తున్నాను అంటే ఈ ఎకౌంట్సు ఆధారం చేసుకొని మీరు ఈ సత్యాగ్రహం మానండి, ఆందోళన మానుకోండి, లెక్చర్లు మానుకోండి అని అన్నట్లయితే ఎలాగు అని మేము అంటున్నాము. మనం నలుగురం కూర్చుందాము రండి, మాకు బోధపరచండి, మీరు బోధ పరుచుకోండి ఇది ఎక్కడో వున్నది మొట్టమొదట 539 లక్షలని వారు అన్నారు. కాదండి అందుచేత ఆ అంకెకు మించకుండా డిపార్టుమెంటు వారు మిమ్ములను నొక్కి పెడుతున్నారు అందులో 2 కోట్లు తగ్గించేశారు. డిశెంబరు 62లో 339 లక్షలు సరిచేయుటంకోసం అని చెప్పి అంకెలు క్రిందుమీద తారుమారు పెడుతున్నారు కాని మరో మోస్తరుగా కాదు. మీకు నేను మనవి చేసేది 62–63 బడ్జెటులో ఇంకా మరొకటి కూడ జరిగిందికదా మీరు 5 కోట్ల రూపాయలు అదనపు శిస్తువల్ల పొర్క్స్‌చేస్తే అసలు లాండ్ రెవిన్యూ డిమాండులో లాండురెవిన్యూ రిసీట్సులో వేయడం మానివేశారు. దానిని మానివేసి మిసిలేనియస్ రెవిన్యూలో ఎక్కడో మరో మేజర్‌ఎహెడ్‌లో వేశారు ఈ రకంగా మనం గాబరా పడుతున్నాం. లేక పోతే పైవాళ్ళు గాబరా పెడుతున్నారు. ఆ అంకెలు చూసి మోసపోయి ఇంతవచ్చింది,ఇంతవచ్చింది అని చెబితే న్యాయంకాదు అంతే వచ్చినట్లయితే ఇప్పుడు గ్రామస్థులంతా ఇంత ఎందుకు ఎక్కువ ఇచ్చుకోవలసి వస్తుంది ఇప్పుడు నేను చదివినటువంటి గ్రామాలలో ఈ మోస్తరుగా ప్రతి జిల్లాలో ప్రతి తాలూకాలో 20 జిల్లాలు కూడ వున్నాయి వారు అంతా ఇచ్చుకోవలసిన అగత్యం ఏమి వస్తుంది అందువల్ల ఇది మీరు సుదీర్ఘంగా ఆలోచించ వలసినదని చెప్పి నేను మనవి చేస్తున్నాను మరొక విషయం ఒకవేళ మీరు చెప్పినట్లుగా 480 రైతు అయినట్లయితే 661 కి 480 కలిపితే ఎంత కావాలి. 11 కావాలి. ఇప్పుడు ఈ 19 కోట్లు ఎలావస్తుంది? ఇదంతా arrears ఏనా! అంతా arrears అయితే వారు ప్రతి సంవత్సరము ఏమి చేస్తున్నారు. ఇప్పుడు మీరు లెక్కవేసి చెప్పారే మీ revised estimate మీ Accounts ప్రకారము 4 కోట్లు, 20 లక్షలు తప్ప arrears లేవని అయితే వారు వేరే అంకెలు చూపించ వచ్చు, Department వారు అంటే ఏమన్నమాట వారికి కావలసినప్పుడు ఒక అంకె మాకు కావలసినప్పుడు ఒక అంకె చూపిస్తారు. అందుచేత, అటువంటి పెద్ద jungle మోస్తరుగా పడిపోయినటువంటి యీ Accounts లో యివి ఆధారము చేసుకొని యిదంతా శుద్ధతప్పు. మీ propaganda కోసం అని అంటే, మా propaganda కోసంగాదు. మాకు propaganda చేయవలసిన అగత్యంకూడ లేదు political అయితే propaganda కాని ఇది political question కాదు. ఇది కేవలము economic question అందులో రైతు సమస్య. నేను కైకలూరు వెళ్ళితే అక్కడ చెప్పారు నేను land mortgagles presidentను అడిగాను, ఇక్కడ మామూలుగా మార్చి కిస్తీలు ఏమాత్రము చెల్లాయని అడిగితే ఆ ప్రెసిడెంటు ఏమన్నాడంటే నేను అప్పు యిస్తే కదా మార్చి కిస్తీలు చెల్లడం అనేది అని అన్నాడు. అది యేమిటి అట్లా అంటున్నారు అని అన్నాను, మా

1947 సంవత్సరము లగాయతు ప్రతి సంవత్సరమూ కూడ సామాన్యంగా అన్ని వస్తువుల ధరలు దిన దినం ప్రవర్ధమానంగా పెరుగుతున్న విషయం అందరికీ తెలుసు. అట్టి పరిస్థితులలోనే ఈ మధ్య తిరిగి taken over estates అయిన తరువాత 1955 వ సంవత్సరములో survey settlement చేసుకొని తిరిగి శిస్తులు ఏర్పాటు చేయటం జరిగింది. అయితే యీ పరిస్థితులలో, యీ శిస్తు హెచ్చింపబడును, తగ్గింపబడును అనుకొంటే అప్పటికి 1931 సంవత్సరంనాటికి యిప్పటికి చూస్తే, సాధారణంగా ఆ రోజులలో బస్తా 4 రూపాయలు అమ్మితే, యీ రోజు బస్తా 25, 30 రూపాయలకు అమ్ముతున్నప్పుడు యిప్పుడు ఏ level లో మనం శిస్తు నిర్ణయించాలనే విషయం వున్నది. అయితే మొట్ట మొదట్లో ఎప్పుడైతే Revenue Recovery Act. ప్రారంభ మయిందో అప్పట్లో ఒక నిర్ణయం జరిగింది. అది 1902 సంవత్సరంలో మన జమీందారులకు permanent settlement చేయడం కూడ జరిగింది. అప్పుడు సిద్ధాంతం ఏమిటంటే, ఆ రోజులలో జమీందారులకు వచ్చేటటువంటి రాబడిమీద one-third ఒక్క పేష్కష్ తీసుకొని One-third estate mangement కొరకు పెట్టుకొని, one-third ప్రభుత్వ స్థాయిలో కార్యకలాపాలు చేయడం జరిగింది. మొట్టమొదటిగా Settlement చేసి నప్పుడు Revenue Recovery Act లో అప్పుడు వుండేటటువంటి రాబడిమీద one-third శిస్తువేయడం జరిగింది. అదే స్థాయిలో వస్తున్నా, ఈ రోజు చూస్తే, అప్పటికి ఇప్పటికి వుండే ధరలు చూస్తే ఇప్పుడు వేసిన శిస్తు తక్కువ, ఎక్కువ అని చూస్తే, దిన్ని గురించి అనేక రకాలుగా చెప్పవచ్చు. కాని ఇప్పుడు అదనపు శిస్తు క్రింద సుమారు 4 కోట్లు 80 లక్షలు హెచ్చు అయిందని ప్రభుత్వ లెక్కలు చూపుతున్నమాట వాస్తవమే. అయితే అంతకు పూర్వము శిస్తు 80 కోట్లు, 72 లక్షలు ఉన్నదని చెప్పినారు. ఆ లెక్కలు ఎక్కడనుండి వచ్చాయి. ఏలాగు వచ్చాయి అని ప్రశ్నల సందర్భంలో చెప్పుతూ వచ్చారు. ప్రభుత్వానికి వుండే లెక్కల ప్రకారం demand ను fix చేసుకొని, తాసీల్దారు ద్వార, కలెక్టరుద్వారా District wise గా వచ్చిన లెక్కలను సమన్వయం చేసుకొని ఆ లెక్కలను మనముందు వుంచడం జరుగుతుంది తప్ప ఇది లెక్కల క్రింద చేసింది కాదు. దాన్ని కొంతవరకు మనము గౌరవించడం సముచితమని తమద్వారా మనవి చేస్తున్నాను. అయితే దీంట్లో ఒక విషయం వున్నది. అది మొట్టమొదలు చేస్తాము ఏమిటంటే, Act 32 of 56 లో కూడ కొన్ని తరాలు ఉన్నటువంటి పల్లపు భూమి శిస్తుల వేయడం జరిగింది. అది మళ్ళీ 18 of 57 లో కూడ జరిగింది. అది 37 దాక ఈ 12½ వేసినాము. 50% రేటు ఇదివరకే వేయడం జరిగింది. అంటే పల్లపు భూమి మీద ½ రూపాయి వేసిన మాట వాస్తవమే దానితోబాటు 1957 లో నే కమర్షల్ క్రాప్సుకు పన్ను వేశారు, సర్‌చార్జి కూడ వేశారు. మొత్తం ఈ నాల్గింటిని సమన్వయం చేసుకొని డిమాండు సక్రమంగా జరిగినట్లయితే 75% వరకు ఆనాటి డిమాండుమీద వచ్చియుండేది. కాని ఆ ఆక్టు ప్యాసయినది గాని సక్రమంగా అమలు జరుప లేదు. అందువల్ల రాబడి సామాన్యంగా 90 లక్షలే వచ్చిందే తప్ప యదార్థంగా నాలుగు డిమాండ్లమీద వేసిన లెక్క చూస్తే 75% రావడానికి అవకాశం వున్నది

ఆ విషయం ఆనాడు నేను చెప్పాను. కాని అవన్నీ రిపీట్ చేశారు, చేసి ఇప్పుడు 100% అన్నారు. ఆనాటి నాలుగు బిల్సు వున్నట్లయితే బాగుండేది. ఆ ప్రకారం డిమాండ్సు కూడ fix అయినది. కలెక్షను అవుతోంది, కాని మందకొడిగా అవడంవల్ల కరువుకాటకాలు ఉన్నందువల్ల ఆయా ప్రాంతాలలో కొంచెం రెమిస్సా యివ్వడంవల్ల, 90 లక్షలే అని చెప్పారు అని, డిమాండు ప్రకారం చూస్తే 70% అన్నమాట వాస్తవం దానిమీద ఈనాడు 25% వేస్తే 100% అయిపోయేది అయితే మెట్టప్రాంతంలో బీదర్రైతునుండి పేరుశెనగ అవి వేస్తుంటే అదనపు పన్నులు పడటం, లేదా గ్రామాధికారుల వల్ల చిన్న రైతులకు వత్తిడి కలుగుతుండటం, పెద్ద భూస్వాములు ఉన్నట్లయితే 50 ఎకరాలు పేరుశనగలేస్తే 10 ఎకరాలని వ్రాయడం, లేదా ఎకరం చిన్నరైతు వేస్తే రెండు ఎకరాలు వ్రాయడం అందువల్ల గోల్‌మాల్ జరుగుతుందనిభావించి అందరికి సక్రమ పద్ధతిలో జరగాలనే ఉద్దేశంతో ఒకే స్థాయిలో కాస్త రైతాంగానికి ఇబ్బందులు లేకుండ, ప్రభుత్వానికి కలెక్షన్‌కు వీలుగా ఉండేట్లు, రకరకాల పన్నులు లేకుండ చేయడానికి ప్రభుత్వం ఈ విధంగా చేయడం జరిగింది. అయితే దీనిలో ఒక విషయం చెప్పక తప్పదు. విశ్వనాధంగారు చెప్పినట్లు taken over Estates లో జమీందారి ఏరియాస్‌లో సర్వే సెటిల్‌మెంటు కాలేదు; కానప్పుడు అక్కడ 10 ఎకరాల పొలం వుంటే దానిని ఈ రోజున సర్వే చేస్తే 50 ఎకరాలున్నది. అట్టిభూమి విస్తీర్ణం ఎక్కువ వుండటంవల్ల ఈ రోజు శిస్తు చూస్తే ఎక్కువ కావచ్చును. ఇదివరకు ఎకరాని : రెండు మూడు రూపాయలుండేది. వంతువారీ సిస్టం ఉండేది. ఒకరు దున్నేభూమి మీద ఇంకొక ఆసామీ పోటీ రావచ్చును. అది సామాన్య రైతు అయితేనే పోటీ వచ్చేవార కాని మాబోటి పెద్దవారు, మోతుబరీ రైతు ఉంటే పోటీవచ్చేవారు కాదు. ఆనాడున్న low rates తో పోల్చి ఈనాడు వేసిన పన్ను రేట్లు చూస్తే ఎకరానికి రెండు మూడు రూపాయలుండే పల్లపు భూమి రేటు Minumum Maximum రు 9 లు, రు 14 లకు వచ్చింది. ఆ విధంగా చూస్తే 400 times 800 times కూడ ఎక్కువైనట్లు కనబడేమాట వాస్తవమే. అది జమీందారీల హాయాములోని రేట్సుతో పోల్చి చూస్తే ఎక్కువగా కనబడేమాట వాస్తవమే. అయితే డెల్టా ఏరియాస్‌లో మొట్ట మొదట వేసిన పన్ను ప్రకారం అవి ఒక స్థాయికి వచ్చినమాట వాస్తవమే గాని ఈ అమెండుమెంటు ఆక్టు ప్రకారం గ్రూపుసిస్టమ్ పెట్టడం చూస్తే మొట్టమొదటి ఆక్టు ప్రకారంకంటే దీనివల్ల కొన్ని లక్షల రూపాయలు డెల్టా ఏరియాస్‌లో తగ్గింది.

Upland areas లోను, tanks, rainfed areas, taken over estates భూములకు ఎక్కువ పెరిగింది. అందువల్లనే మేము మాపార్టీలో పెద్ద నాయకులతో మంత్రులతో పదే పదే చెప్పిన సందర్భంగానే, మళ్ళీ ఆలోచించడం జరిగింది. ఎక్కడెక్కడ ఈ అన్యాయాలు జరిగాయనేది, అవి సెటిల్డ్ లేండ్సా, డ్రై ల్యాండ్ లేండ్సా, కోస్టల్ లేండ్సా, సబ్-మర్జెడ్ లేండ్సా, పరిశీలించి అటువంటి వాటికి టాక్సు ఎక్కువైనట్లయితే తప్పనిసరిగా ఆలోచించాలనే ఉద్దేశంతో ఒకకమిటీని వేయడం జరిగింది. కోస్టల్ డిస్ట్రిక్టులో ఈస్ట్ గోదావరి

అక్కడకు వెళ్ళి అనంతరాముప్, P.W.D చీఫ్ఇంజనీరుగారు ఆ ప్రాంతాలు పరిశీలించి అక్కడి రేట్లు ఏమిటో భూముల పరిస్థితి ఏమిటో తెలుసుకొని తప్పకుండా తగ్గించాలనే ఉద్దేశంతో కమిటీని వేయడం జరిగింది ఇదివరకున్న ముఖ్యమంత్రిగారు ,మాపార్టీ నాయకులు, అమలాపురం వెళ్ళినప్పుడు పబ్లిక్ మీటింగ్సులో ఎన్ని హెచ్చింపుల గురించి రైతాంగం చెప్పినప్పుడు, "మేముకూడ రైతులమే, రైతుకు ఎంత బాధలుంటే వచ్చినవారమే అయితే వర్తమానంలో దేశముయొక్క పరిస్థితులు కూడ తెలుసుకోవాలి" అని చెప్పారు. ఒకవైపు లడక్, నేఫా ప్రాంతాలలో చైనావాళ్ళు పొంచి కూర్చున్నారని, ఒక ప్రక్కన పాకిస్థాన్ కూర్చున్నదని, మనకర్తవ్యంకూడ గుర్తించాలని చెప్పారు. ఈ పరిస్థితులలో 305 కోట్ల ప్లానులు కనీసం పంచం 10 కోట్లైనా సేకరించిననాడే 305 కోట్ల ప్లానింగ్ద్వారా మనరాష్ట్రం పురోభివృద్ధి చెందాలంటే డబ్బు కావాలి. వచ్చే అవకాశం వుంది అనే ఉద్దేశంతో ప్రజలను కొంత భారము సహించాలని చెప్పారు; ఒక ప్రశ్న గూడా వేశారు ఈ రోజున పల్లపు భూమి 15 బస్తాలు పండుతున్నప్పుడు ఒక బస్తా నీకోసం, దేశంకోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఇవ్వవచ్చునుగదా—అన్నారు. మెరకభూమి అయితే రెండు మూడు రూపాయలు పన్ను వున్నచోటవారు పేరు శనగవేస్తే 10, 12 బస్తాలకు తక్కువ పండదు, 15 కాటాలుకూడ పండుతుంది. ధర 15, 16, అమ్ముతోందిగదా, 75% ఇవ్వడానికి ఏమి అభ్యంతరం? ఈరోజున అనేక సౌకర్యాలు తక్కువలోన్లు, స్పెషల్ లోన్సు, మొదలైనవి వున్నవి. ఇదివరకు రెమిషను విషయంలో తూర్పు గోదావరిలో 12 మద్రాసు మెజర్సుపైన పండితే రెమిషన్ లేదు అన్నారు అనంతపురంజిల్లాలో రెమిషన్ ఒకరకంగా వుండేది. ఈ తేడాలన్నీ ప్రభుత్వ దృష్టికి తెస్తే స్టేటుమొత్తంమీద సాముదాయకంగా తీసుకొని ఒక ప్రమాణం ఇవ్వడం జరిగింది. రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఒక జనరల్ రూలు ఏర్పాటు చేశారు. 0–2–0 పంట పండినా full remission ఇవ్వాలి; 0–4–0 పండితే ½ –రెమిషన్ ఇవ్వాలి, అంతకు పైగా లేదు బీదరైతాంగం ఎక్కువ వున్నారు, ఎరువులకు డబ్బు తేకపోతుంది; హెచ్చు వడ్డీకి అప్పు తెచ్చుకోలేరు. వారు సకాలంలో ఎరువులు వేసుకొని పంటలు బాగా పండించాలి. అందువల్ల యావత్తు రైతాంగానికి Large Scale Societies ద్వారా ఎరువులు సరఫరా చేయాలనే ఉద్దేశంతో బ్రహ్మాండమైనటువంటి నూతన ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాము.

బావులు త్రవ్వుకొనుటకు సబ్సిడీలు రు. 750 లు ఇచ్చేవారు. నూతులు త్రవ్వుకొనుటలో చాల చిక్కులువున్నవి రెండు వేలు లోను తీసుకోమన్నారు. ఇంకా తక్కావి లోన్సు అగ్రికల్చరల్ లోన్సు ఇచ్చి రైతుల బాధలు ఏవిధంగా తీర్చాలో దానికి అన్నివిధాలా కృషి చేస్తున్నారు. రైతు గుప్పెట్లో రాష్ట్ర భవిష్యత్తు వున్నదని, వారి క్షేమం కోరకర్త ప్రయత్నిస్తున్న సందర్భంలో రైతులకు ప్రభుత్వానికి అభూత విభేదనలు కల్పించి చెప్పడం న్యాయంకాదు.

"బంజరు భూముల పంపకం విషయంలో ఒకటి చెప్పాలి. బంజరు భూములు పంచడం లేదని బ్రహ్మాండమైనటువంటి యజిటేషన్ వున్నది. కాని ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రోజు వరకు 21 లక్షల ఎకరాలు పంచిపెట్టడం జరిగింది. బీద ప్రజానీకానికి 4 లక్షల 42 వేల కుటుంబాలకు పంచిపెట్టారు. ఇది మందకొడిగా జరుగుతోందనంటే Special drive ఏర్పాటు చేసుకొని సిబ్బందిని వేసి 45 లక్షలు ఖర్చుపెట్టి, వేగముగా కావాలని 2 సంవత్సరాలలో 9 లక్షల 75 వేల ఎకరాలు పంచారు. మొత్తము 21 లక్షల ఎకరాలు పంపకము చేశారు. ఇంకా షుమారు 7 లక్షలు వున్నది. అది ఆపివేశారు. అందులో 5 లక్షలు, బీద ప్రజానీకం సాగుచేసుకొని తింటూ నేవున్నారు. వారిని తొలగించ కూడదని చెప్పడం జరిగింది. అయితే ఈ రోజున దేశం కోసం మంచు కొండలలో హిమగిరి ప్రాంతాలలో చైనావారితో ఢీకొన్ని యుద్ధంచేసే వారికి సానుభూతిపూర్వకంగా ఇవ్వాలన్నారు. ఇది భారత దేశంలోని వారందరికీ కాదు. మన ఆంధ్రదేశంలోఉండే, సైనికులలో ఎవరైతే అక్కడకు వెళ్ళి నష్ట కష్టాలు పడినారో వారికి ఇక్కడ భూములు ఇవ్వాలని మిగతావారికి అక్కరలేదని చెప్పినప్పుడు ప్రభుత్వం అటులనే, సానుభూతితో చేస్తామన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా చేసే ఉపన్యాసాలు న్యాయంకాదని, ప్రభుత్వ పరిపాలనలో చేదోడు వాదోడుగా ఉండి సహకారించాలని సోదర సభ్యులందరు విజ్ఞులు కాబట్టి విజ్ఞత వ్యవహరించి ఈ డిమాండును ఆమోదించాలని కోరుచూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న:—అధ్యక్షా, ఇంతవరకు రాజాగారు మాట్లాడిన దాంట్లో ఒక విషయం మాత్రం వాస్తవము. దేశంయొక్క అభివృద్ధి అంతా రైతుయొక్క పిడికిట్లో ఉంటుందని అన్నారు. అదెవరూ కాదనలేరు. రైతులను అన్నివిధాలా బాగు చేయటానికి, వారి ఆర్థికాభివృద్ధికి కావలసిన అప్పులు ఇస్తున్నామని చెప్పారు అన్ని విధాలా రైతులను ఆదుకొంటున్నామని చెప్పారు. మన రాష్ట్రంలో రైతు లందరు ఏస్థితిలో ఉన్నారు? వారి పరిస్థితి ఏమిటి? పది సంవత్సరాల క్రిందట వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? అప్పుడు వారికి ఆస్తులు ఎంత ఉన్నవి? ఇప్పుడు ఆస్తులు ఎంత ఉన్నవి? [illegible] ప్రభుత్వానికిగాని, ఇతరులకు గాని యీనాడు ఎంత బాకీపడి వున్నది? వారెంత అప్పులపాలైనారు? పదేళ్ళ క్రిందటవారే స్థితిలోఉన్నారు? ఇవన్నీ ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి పరిశీలించినపుడు, ఈనాడు రైతుల యొక్క వాస్తవిక పరిస్థితి ఏమిటో అందరికీ అర్థమవుతుందని మనవి చేస్తున్నాను. టాక్సేస్ [illegible] ఏ ప్రభుత్వ పరిపాలనా నడవదు. అది అందరము ఒప్పుకొంటున్నాము. అయితే టాక్సేస్ వేసే విషయంలో మార్పు కావాలి అంటున్నాము. అది రాజాగారు ఒప్పుకోవటం లేదు. "పన్నులు వేయవలసిన అవసరం వుంది. ఇచ్చుకోగలిగినవారిపై పన్ను వేయండి మనం ఒక వైపున సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీక్రియేట్ చేయాలని అంటున్నాము కాబట్టి అడుగున పడివున్న వర్గానికి పన్నులు తగ్గింపు చేయాలి; వారికి పన్నులు మినహాయింపు చేయాలి" అని మేము ప్రతి బడ్జెట్ సెషన్‌లోను వాదన చేయటం జరుగుతున్నది. సోషలిస్టిక్ పెట్రన్ ఆఫ్ సొసైటీని క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో పై నుండి [illegible]

పార్టీ నాయకులు ఇచ్చే ఆదేశం ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కనీసం పది రూపాయలు శిస్తు చెల్లించే వారికి శిస్తు లేకుండా మినహాయించే విషయం శ్రీ రాజాగారు వారి పార్టీలో ఒప్పించి, అదేవిధంగా గ్రేడెడ్ టాక్సేషన్ విధానం అమలు జరపేదానికి వారి పార్టీలో ఒప్పించి, ఆ ప్రపోజల్సు మనముందుకు తీసుకొని వస్తే బాగుంటుంది. ఒకవైపు పాకిస్తాన్, మరొకవైపు చైనావల్ల మనదేశంలో ఎంతో భయాందోళన ఉన్నట్లు చెబుతున్నారు. ఆయన గారు అది వాస్తవమని అనుకొంటే, పది రూపాయలు శిస్తుని కట్టేవారికి శిస్తు లేకుండా మినహాయిస్తూ, గ్రేడెడ్ టాక్సేషన్ అమలు పర్చటానికి వారి పార్టీలో ఒప్పించి, ఆ ప్రపోజల్సు అసెంబ్లీలో ప్రతిపాదించి దానిని నెగ్గింపజేసి ఈ సత్యాగ్రహోద్యమం విరమింపజేసేదానికి ప్రయత్నంచేసి దేశాభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాను. మంత్రిగా రుఇచ్చిన నోట్‌లో సీజనల్‌రెమిషన్సు అన్నదాంట్లో పేరాగ్రాఫ్ 150 కిలో గ్రాములు—4 మణుగులు వస్తే పూర్తి రెమిషన్ అన్నారు. 300 కిలో గ్రాములు 8 మణుగులు పేసే సగం రెమిషన్ అన్నారు. 300 కిలోగ్రాములు 8 మణుగులు పైన పంటపండితే రెమిషన్ లేదు అన్నారు. డ్రైయిక్రాప్సుకు 4 అణాల పంట తక్కువ వుంటే పూర్తి రెమిషన్ అన్నారు. 4 అణాల పంట అంటే ఎంత? ఎన్ని మణుగులు? ఎన్ని కిలోగ్రాములు అన్నది చెప్పకపోతే పంట ఎంత పండింది, ఎంతపండలేదు అన్నది అర్థంకాకుండా పోతుంది. పూర్తిపంట అంటే ఎన్ని మణుగులు అన్నది ప్రభుత్వం నిర్ణయం చేయవలసిన అవసరం వుంది. ఆ విధంగా నిర్ణయించినపుడే రెమిషన్ ఇవ్వటంలో న్యాయం కలుగజేసినవారవుతారు అని మనవి చేస్తున్నాను. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల లోని పద్ధతులు సమన్వయం చేసే విషయంలో ఒక ప్రాంతంలో ఉన్న మంచిని తీసివేసి ఇంకో ప్రాంతంలో ఉన్న చెడును తీసుకువచ్చి రెండు ప్రాంతాలలో అమలు జరిపి సమన్వయం చేస్తున్నారు. అవుట్‌టరన్ స్టేటుమెంటు ప్రిపేర్‌చేసే దాంట్లో, అజ్మాయిషీ చేసేదాంట్లో, ఆంధ్రలో ఏ ఎస్టిమేట్ తెలంగాణాలో క్రాప్‌ఈల్డు ఎక్స్‌పెరిమెంటల్ చేస్తారు. క్రాప్ ఎక్స్‌పెరిమెంటల్ చేస్తే న్యాయమైన అవుట్‌టరన్ తేలటానికి అవకాశం వుంది. ఎక్స్‌పరిమెంట్‌అంటే మొదట గ్రామాలలో విలేజ్ ఆఫీసర్లు నాలుగణాల పంట పండిందని వ్రాస్తే, తహశీల్‌దారు 8 అణాలు వేసి డిప్యూటీ కలెక్టర్ 10 అణాలువేసి, ఈ విధంగా ఎవరి ఇష్టానుసారము వారు అవుట్‌టరన్ స్టేటుమెంటు వేయటం జరుగుతుంది. అలాకాకుండా ఆ రెండూ సమన్వయం చేసేదాంట్లో క్రాప్‌ఎక్స్‌పర్‌మెంటల్‌నే అజ్మాయిషీకి పెట్టాలని నేను మనవి చేస్తున్నాను. మంత్రిగారు 64-65 బడ్జెట్ స్టేటుమెంటులో ఐదారు సంవత్సరాల వరుసగా అనంతపురం జిల్లాలో కర్వు వస్తున్నదని చెప్పారు. ఒక వైపున ఆ విధంగా చెబుతూనే రెండవ వైపున ఆ జిల్లాలో శిస్తుబకాయీలు వసూలు చేయడానికి స్పెషల్ డ్రయివ్ పేరుతో అదనంగా స్టాఫ్‌ను వేశారు. ఆ జిల్లాలో యీ సంవత్సరం కూడా పంటలు లేకుండా పోయాయి. అక్కడ ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అవుట్‌టరన్ స్టేట్‌మెంటు వేయడంవల్ల తగాదాలు పడటం జరుగుతున్నది. అక్కడ పంటలు పండలేదని తెలిసినప్పటికీ, ఆ గ్రామాలలో జప్తులు చేస్తున్నారు. కర్నూలు, పాలిశీ, హూవల్లి

డ్రోనేకల్, గడేకల్, పాతు, చేబోల, పెంచిలపాడు, విడుపనగల్, కొత్తకోటలలో డిమాండు నోటీసు లివ్వటంలేదు. సెక్షన్ రెండు—నోటీసు లివ్వటం లేదు. ఎటాచ్‌మెంటు చేసిన తరువాత కూడ ప్రాపర్టీ ఏమి ఎటాచ్ చేసినారో అదికూడ ఇవ్వకుండా పోతున్నారు. ఒక విషయం—ఎటాచ్‌మెంటు చేసింది—మీకు తెలుపుతున్నాను. వజ్రకరూర్ గ్రామంలో గొర్గ్యారు తిప్పన్న అను ఒక ఆసామీ ఉన్నారు. ఆయనకు 50 ఎకరాల పట్టావుంది. ఆయనకు ఎటాచ్‌మెంటు నోటీసు ఇచ్చారు. 50 ఎకరాల పట్టావున్న ఆసామి ఇంట్లో ఏమి వున్నదో, ఏమి జప్తు చేశారో తమకు చదివి వినిపిస్తాను. కందిమూట సుమారు 50 శేర్లు 20 రు. లు. ఉలువలు బస్తా 40 శేర్లు 12 రు. లు. చిన్నబస్తా సుమారు 30 శేర్లు (అవి ఏమిటో వ్రాయలేదు) 10 రు. లు. శనగలు చిన్నబస్తా సుమారు 10 శేర్లు 4 రు లు. ఒక టేబుల్, ఒక కుర్చీ, 50 ఎకరాల పట్టావున్న ఆసామి ఇంట్లో జప్తు చేస్తే యీ సరుకు దొరికింది. ఈ జప్తుకు ఏమి చేశారు? డిమాండు నోటీసు ఇవ్వలేదు సెక్షన్ రెండు నోటీసు యివ్వలేదు. ఇంట్లో ఆసామి లేనప్పుడు అతని భార్య తన భర్త వచ్చి కడతాడు; కొంచెం ఆగండి అన్నప్పటికీ రివెన్యూ ఆఫీసర్లు ఇది ఎవరు లేనప్పుడు చేయడం బాగాలేదని అన్నప్పటికీ (డిప్యూటీ కలెక్టరుగారు) తహశీల్దారును రెవిన్యూ ఇన్‌స్పెక్టరును పంపించి జప్తు చేయించి ఆ వస్తువులు తీసుకు రావటం జరిగింది. అనంతపురం జిల్లాలో చాలా ఫిర్కాలలో పంటలు పండకుండా పోయాయి. కాబట్టి మంత్రిగారు సరైన రిపోర్టులు తెప్పించే వరకు ఈ జప్తులు చేయించడం ఆపుదల చేయిస్తారని, ప్రొసీజరు వదలిపెట్టి అక్రమంగా జప్తులు చేసినవారిపై న్యాయమైన విచారణ జరిపించి, ఈ ప్రొసీజరుకు వ్యతిరేకంగా జరుగుతున్న పద్ధతిని తేల్చి, తగు చర్య తీసుకొంటారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరి కటకం). అధ్యక్షా, ఈ మంత్రిగారు ప్రవేశపెట్టిన మూడు Demands ను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. చాల దూర దృష్టితో, ప్రజా శ్రేయస్సును రాష్ట్ర శ్రేయస్సును ఆలోచించి చేసిన డిమాండ్లు అందులో కొన్ని విషయాలకు మాత్రం వారికి సలహాలు అందివ్వాలనుకుంటున్నాను. Taken Over villages లో యిప్పటికి యినాందారుల దగ్గర నుంచి తీసుకొన్న భూములకుగాని తీసుకునే ముందుగాని చేసినటువంటి Collections యిటు ప్రభుత్వానికిగాని, ఈనాందారులకుగాని పోకుండా మధ్యన ఏ తాలూకా ఆఫీసుల లోనో ఏ V. M. ల దగ్గరో మాయం అవుతున్నాయి. అవి ఎట్లా అవుతున్నాయో యిప్పటికి బోధపడదు. మా జిల్లాలో చాల Inam villages లో యిప్పటికి Collections ఏ ఏ డాదికి ఏ Village కి ఎంత డిమాండో తెలియని పరిస్థితి ఉన్నది. ఆ Record గాని ఆ డిమాండ్లుగాని అడిగి నట్లయితే తాలూకా ఆఫీసులలో లేవని లేకపోతే చెదలుపట్టిపోయినవనో, ఎలకలు కొట్టి వేసినవో ఈ రకంగా చెప్తున్నందుకు చాల విచారిస్తున్నాము మంత్రిగారు యిలాంటి Embarassment గాని misappropriation గాని లేకుండా జిల్లా

administration లో, తాలూకా ఆఫీసులలో, అటువంటివి సరిచేస్తారని ఆశిస్తున్నాను. Survey settlement శ్రీకాకుళం జిల్లా లో ఏవో లోటుపాట్లు ఉన్నవని, ఏవో కొన్ని వెలుతులు వున్నవని వాటికి కొంత Time మంత్రిగారు యివ్వడం జరిగింది. ఆ Time లోపలనే దానిని సరిచేయవలసిందని వెలుతులు ఉన్నటువంటి వాటిని వెంటనే సరైన మార్గంలో పెట్టవలదని Estate Assistant Survey Officer కు చాల మంది రైతులు అనేక petitions పెట్టుకున్నప్పటికీ, వాటికి ఈ సరికి కూడ ఏ విధమైన అతిగతి లేకుండా ఉన్నది. మేము మళ్లీ Time యిచ్చి పొడిగించామని మినిస్టర్‌గారి Speech లో కూడ చెప్పారు. time పొడిగించడం కాదు. ఎంత కాలం పొడిగించినా రైతులు Petition యివ్వడమేగాని. పెటిషన్సు ఆఫీసులలో పడి ఉండడమేగాని వాటిపైన Action లేదు. ఒకరి పేర ఉండవలసిన పట్టా ఇంకొకరి పేర వున్నవి. ఒకరికి యివ్వాళ 10 ఎకరాలు ఉంటే వాడికి రెండు ఎకరాలకే పట్టా ఉంటుంది. రెండు ఎకరాలు వుండేవారికి 25 ఎకరాలకు పట్టాలు యివ్వడం జరుగుతున్నాయి. కొంత మంది పట్టాదారులకు ఏమి పట్టా లేదని బంజరుల క్రింద convert చేసే పరిస్థితులు ఉన్నాయి. అలాంటివి సరిదిద్దవలసిందని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను అధిక శిస్తులు ఉన్నాయి. అధిక శిస్తులు మోయలేని భారం అన్న మాట. నిజమే అదీ ఏ పరిస్థితులలోను కాదనేది లేదు. ఇందాక మా గురుతుల్యులు విశ్వనాధంగారు చాల అతిశయోక్తితో మాట్లాడినారు. అయినప్పటికి కూడ మోయలేని బరువు ఉన్నది. వారికి నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. 100కి 75 మంది రైతాంగం వున్నది. Elect అయినవారిలో 100కి 75 మంది రైతులున్నారు. వారికి తెలుసు ఎంతమంది మోయగలరో. భారత రైతాంగం త్యాగానికి ఎప్పుడూ వెనుదీసేది కాదు. దేశం భద్రతకు, దేశం తాలూకు అభివృద్ధి గురించి ఎంతయినా భారత రైతాంగం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉంటుంది ఆ విధంగా ఎంతవరకు త్యాగం చేయగలమో, భరించగలమో నని experimental గా ఆలోచించి యిది పెట్టడం జరిగింది. రైతులు ఏ రోజు అయితే మేము మోయలేము అంటారో, ఏ రోజు భరించలేము అంటారో, ఆ రోజు తగ్గించ డానికి ఎంత మాత్రం వెనుకాడేది లేదు. ఈ రోజు రైతులు మోయలేని బరువులలో కొన్ని వెలుతులు ఉన్నాయి. పై వెలుతులు ప్రభుత్వంతో ప్రజాప్రతినిధులమైన మేము ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాము. మేము అందరము రైతులమే. మేమంతా వ్యవసాయం చేసుకునే వారమే. వ్యవసాయదారుడుగా ఈ రోజు నేను మీ ముందుర నిలబడి మాట్లాడు తున్నాను. విశ్వనాధంగారు మొదటి నుంచి దేశభక్తుడుగా ఒక త్యాగిగా, గాంధీయ సిద్ధాంతంలో ఉండేవారు తప్పు త్రోవల నడిపించి సత్యం అంటే ఏమిటో, అహింస అంటే ఏమిటో అంతా తెలిసి ఉండి కూడ యిలాంటి చిన్న విషయాలలో సత్యాగ్రహోద్యమానికి నడిపించడమనేది చాల విచారకరమైన విషయం. వారు ఈ రోజు సత్యాగ్రహాలు చేయ క్కరలేదు. రైతులకు వుండే కష్టసుఖాలు, రైతులకు వుండే కష్టనష్టాలు ఎప్పటికప్పుడు చూస్తున్నాము. ఏమైనా సవరణలు చేయవలసివచ్చినప్పుడు ఎంతవరకు సవరణాలు చేయాలో

చూసికొని సవరణలు చేయవలసిందని మంత్రిగారికి మీద్వారా మరొకసారి మనవి చేస్తున్నాను వారు చెప్పినట్లు కొన్ని చోట్ల రూపాయికి 4 రూపాయలు, 6 రూపాయలు కూడ పెరిగిన సంఘటనలు ఉన్నవి ఆ విషయంలో కాదనేదిలేదు. ప్రభుత్వానికి నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఇప్పుడు పెట్టేశాము కాబట్టి ప్రతిష్టకు అవి ప్రాకులాడకుండ యిప్పటికైనా రైతుల తాలూక కష్టసుఖాలు చూసి సత్యాగ్రహాలతో సంబంధం లేకుండా, సత్యాగ్రహాలు చేస్తున్నారు శాసనోల్లంఘనం చేస్తున్నారు అనే వుద్దేశ్యం లేకుండా మనమే మన రైతాంగం తాలూకు కష్టసుఖాలు చూసి తగ్గించవలసిందని నేను మనవి చేస్తున్నాను. వెంటనే మంత్రిగారు ప్రత్యేక interest తో, ప్రత్యేక దృష్టితో చూసి అది సవరణ చేస్తారని చేయకలరని ఆశిస్తున్నాను. భూమి తరఖుం మినహాయింపు కొన్ని చోట్ల 30 ఎకరాలు ప్రాజెక్టులు area లలోను, కొన్ని చోట్ల 50 ఎకరాలు అని, కొన్ని చోట్ల 100 ఎకరాలు అని ఉన్నది ప్రాజెక్టు ఏరియాల క్రింద 30 ఎకరాలు ఉంటే 50 ఎకరాలు, యింకా తక్కువ చెరువుల ఆయకట్టు కూడ ఎక్కువచేసి, అలాంటివి కొన్ని సవరణలు చేయడం, యిదివరకు శాసనసభలో ముఖ్యమంత్రిగారు అయితేనేమి, రెవెన్యూ మంత్రిగారు అయితేనేమి, హామీలు యిచ్చినట్లుగా ఆ బిల్లులో చెప్పిన ప్రకారంగా tail ends కు ప్రతి channel కు కొసన ఉన్నటువంటి Villages కు వాటికి ఎండు ఎక్కువే, అధిక నీరువల్ల మురుగు కూడ అధికమే కాబట్టి అలాంటివి వారు మాట యిచ్చిన ప్రకారంగా Spe ial con ideration చేయవలసి ఉంటుంది. ఉంటే అవి సవరణ చేయవలసిందని. మనవి చేస్తున్నాను వారికి ధన్యవాదములు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ వి. సత్యనారాయణ —అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన demand [illegible] ప్రసంగాన్యాసము చూస్తే చాల నిరాశాజనకంగా వున్నది. ప్లైగా ఆంధ్రదేశ అంతా కూడ అధిక భూమి శిస్తుకు వ్యతిరేకంగా ఉండి, లక్షల మంది ప్రజానీకం సత్యాగ్రహా చేసి తమ యిబ్బందులను ప్రభుత్వానికి తెలియపరచుకు ఉంటే అలాగే ఎంతెంత భూముల ఉన్నవాళ్లు, [illegible] సత్యాగ్రహం చేస్తున్నారో ఆ వివరాలన్నీ తమ చేతులలో పెట్టుకున్నప్పుడు కనీసం ఈ మంత్రిగారు ప్రవేశపెట్టిన demands లో నైనా అదనపు భూమి శిస్తును మేము రద్దు చేస్తున్నాము అని ఒక ప్రకటన వస్తుందని ఆశించాము. అది రాక పోవడం చాల నిరాశ జనకంగా వున్నదని చెప్పడానికి చాల విచా రిస్తున్నాము సత్యాగ్రహం విషయం చెప్పినప్పటికి అప్పారావుగారు బలపరిచారు. వారికి అభివందనలు. గౌరవ సభ్యులు కృష్ణంరాజు బహదూర్ గారు, సత్యాగ్రహం రైతు చేయుటంలేదనే భావం వచ్చేటట్లుగా చెప్పారు. విశ్వనాథంగారు స్పష్టంగా చెప్పారు ఏ రకంగా భారం పెరిగిందో చెప్పడం జరిగింది. సత్యాగ్రహం కేవలం కమ్యూనిస్టుల రైతులు కానటువంటి వారు చేస్తున్నారు అనే అభిప్రాయం ఉండడం న్యాయంకాదు. పశ్చిమ గోదావరి జిల్లా జాతీయోద్యమంలో ఎంత ప్రముఖమైన స్థానం వహించింది

ప్రస్తుతం ప్రభుత్వ పక్షంలో ఉన్న కొద్దిమందికి తెలియకపోయినా చాల మందికి తెల్సుననుకుంటున్నాను. జాతీయోద్యమంలో రెండో బార్డోలి అని పేరు గాంచిన భీమవరం ఎంత ప్రముఖమైన పాత్ర వహించిందో వారికి తెలుసు. అటువంటి భీమవరంలో ఈ రోజున 1500 వరకు సత్యాగ్రహంచేశారు. 1500 మందిలో 1300 మంది ప్రభుత్వమును పరిపాలన చేస్తున్న కాంగ్రెసు పార్టీవారు అని చెపుతున్నాను. ఆ 1300 మందిలో 1930 ఉద్యమంలో 1940 వుద్యమంలో 1942 వుద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళి సర్వం త్యాగం చేసిన రామమూర్తి రాజుగారు ఉన్నారు. భూపతి సుబ్బరాజుగారి కొడుకు విజయకుమార్ ఉన్నాడు, అలాగే రామరాజుగారు ఉన్నారు. వీళ్ళందరు కూడ జాతీయోద్యమంలో పట్టుగొమ్మలాటి నాయకులు, వీరంత సత్యాగ్రహంలో పాల్గొని ఇది రైతుల మీద భారం, మేము రైతులము ప్రభుత్వం, ఏ ప్రభుత్వం అయినప్పటికీ కూడ యిది మార్చాలని సత్యాగ్రహం ద్వారా తెలియపరిస్తే యింకా యిందులో రైతులు ఎంత్తో నడం లేదు అనడంలో ఏమైనా న్యాయముందున్నదేమో ఆలోచించండి. తాడేపల్లిగూడెం తాలూకాలో రెండు వేల మంది సత్యాగ్రహంచేస్తే అందులో సుమారుగా 1900 మంది కాంగ్రెసు రైతాంగం పాల్గొన్నారనే విషయం మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. Defence of India Act క్రింద ఈ సంఖ్య 160 మందిని arrest చేసి జైలులో పెట్టారు. ఎవరిని Defence of India Act క్రింది జైలులో పెట్టింది? రైతులను, ఏ రైతులను? చైనాకు మనకు సరిహద్దు తగాదా మూలకంగా చైనా మన భారతదేశం మీద దాడిచేస్తే సంజీవరెడ్డిగారు వెళ్ళినప్పుడు 5 వేల రూపాయలు రైతుల దగ్గర వసూలుచేసిన యిచ్చిన రైతును ఈ నాడు జైలులో వుంచారు. ఎంత సిగ్గు చేటో ఆలోచించుకోండి. పెడిచర్ల భగవత్ రాజుగారు, పేడిచేల కృష్ణంరాజుగారు, ఏకేసి సూర్యనారాయణరాజుగారు, నంద్యాల సత్యనారాయణరాజుగారు వీరందరు జాతీయోద్యమంలో పాల్గొన్నారు ఈనాడు మండలి కాంగ్రెసు మెంబర్లు మండలి కాంగ్రెసు ప్రెసిడెంట్లు. దేశ రక్షణకోసం 5 వేల రూపాయలు రైతులు దగ్గర వసూలు చేసి యిచ్చారో వారినే దేశ రక్షణ చట్టాన్ని ప్రయోగించి జైలులో పెట్టారు. ఇంతకంటె ఏమి కావాలి? రైతులు యిందులో పాల్గొంటున్నారు కమ్యూనిస్టులే కాదు. కాంగ్రెసే కాదు. అన్ని పక్షాలవారు కూడ బరువు అయింది కాబట్టి ఈ సత్యాగ్రహంలో పాల్గొంటున్నారు అనడానికి తాడేపల్లి గూడెంలో జరిగినటువంటి ఉద్యంతంవల్లనే అర్థం అవుతుంది.

అందుచేత ఈ నాడు రైతాంగంపై వేసిన పన్నుల భారమును వారు భరించలేక వేరే గత్యంతరం లేక శాంతియుతంగా సత్యాగ్రహం జరుపుతూ తమ యొక్క బాధను తెలుపుకుంటున్నారు. రెవిన్యూ మంత్రిగారు వారి విన్నపాలను ఆలకిస్తున్నారో, లేదో తెలియదు. ఆ విషయమై యిందులో ఏమీ లేకపోవడం చాలా అక్రమం అని మాత్రం మనవి చేస్తున్నాను. కోట్ల రూపాయలు రెవిన్యూకు కారణభూతమైన రైతాంగం తాలూకా ఆఫీసుల ముందు ఎండలో నిలబడి తమ యొక్క కష్టాలను విన్నవించుకుంటూ వుంటే న్యాయమైన కోర్కెలను యిందులో ఏమీ ఉదహరించకపోవడం దారుణమని మరొకసారి తమ ద్వారా

మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంలో మరొక విషయం కూడా తమ దృష్టికి తీసుకు రావాలి. కృష్ణం రాజబహదూర్‌గారు చెప్పారు, రైతాంగం పై పన్ను భారంలేదని నేను రైతునే, రైతు బిడ్డనే అన్నారు. మేము కూడా కృష్ణంరాజు బహదూర్ వంటి రైతుకుపన్ను భారం అయిందని చెప్పడం లేదు. వారు తప్పకుండా చెల్లించగలరు. అయితే కృష్ణంరాజు బహదూర్ లాంటివారు నూటికి, ఒకరు కూడా లేరు. రైతాంగంలో అందుచేక, మన ఉద్దేశం, రైతు అంటే కృష్ణంరాజు బహదూర్ వంటి వారు కాదు. భూమిపై ఆధారపడి, సేద్యం చేసుకుంటూ జీవితం గడిపే వారు రైతులు. షుగర్ ఫ్యాక్టరీలు వుంటూ, వేరే వ్యాపారాలు వుంటూ, వందల కొలది వేలకొలది ఎకరాలు వుంటూ ఈ చట్టాలకు దొరకకుండా వుండే వారు రైతులు కాదని మా ఉద్దేశం. సత్యాగ్రహం చేస్తున్న సామాన్య రైతాంగం ఎదుర్కొంటున్న కష్టాలను గమనించవలసిందిగా కోరుతున్నాను రెవిన్యూ బోర్డు మెంబర్‌గారు ఆ మధ్య వెస్టు గోదావరి జిల్లాకు వెళ్లారు, అసలు రైతు ఎందుకు చెల్లించడం లేదని చూడ్డానికి వెళ్లారు. కొవ్వూరి, చటపర్రు మొదలైన గ్రామాలకు స్వయంగా వెళ్లారు. అక్కడ స్పష్టంగా చూశారు ఈ చట్టం రాక ముందు పదవతరం భూమికి రు. 4–13 పై.లు వుండేది ఇప్పుడు పన్నెండు రూపాయలకి పెరిగింది. సెస్సులు కలిపి రూ. 16–44 పైసలకు పెరిగింది. అదే గ్రామంలో ఎనిమిదవ తరం భూమిలో రూ. 4–78 న.పై యింతకు పూర్వం వుండేది. అది యిప్పుడు 15 రూపాయిలు అయింది. సెస్సులు కలిపి రూ. 20–55న.పై. అయింది అంటే అయిదు రెట్లు పెరిగిందన్న మాట. ఈ రకంగా ఏలూరు కాల్వ, Western delta క్రింద పెరిగినప్పుడు, యింక కొల్లేరు సేలియన్ లాండ్స్ క్రింద ఎంత పెరిగిందో ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను. రైతాంగం వీటివల్ల ఏ విధంగా బాధపడుతుందో ఋజువు కావడానికి యింకో విషయం కూడా వున్నది. 1372, 73వ ఫసలీలో పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు కోట్ల బకాయి వున్నది రైతులుభూమి లేకపోవడంచేత యింత బకాయి వుంటున్నది. ఏలూరు డివిజన్‌లో 7 లక్షల రూపాయల డిమాండు వుంటే, అక్కడ లక్షా యాభై వేలు మాత్రమే వచ్చింది. కొవ్వూరు డివిజన్‌లో 73 లక్షలు డిమాండు వుంటే పది లక్షలు మాత్రమే వచ్చింది ఎందుచేత ? రైతాంగం భరించలేకపోవడంచేత. ప్రభుత్వం ప్రత్యేక స్టాఫ్‌ను నియమించింది తహసీల్దార్లను వేసింది, రెవిన్యూ యినస్పెక్టర్లను వేసింది. జీపుల నిచ్చింది కాని రైతులు భరించలేక, చెల్లించలేకపోవడం చేత యింత మిగిలిపోతున్నది. జప్తులు చేసినను పరిస్థితి అదేవిధంగా ఉన్నది. చింతలపూడి తాలూకాలో ట్రాక్టరు జప్తుచేసి వేలం వేస్తే ఆ గ్రామంలో ఎవరూ ముందుకు రాలేదు కొనడానికి. రైతాంగం యింత శిస్తును కట్టలేని స్థితిలో వున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఏ తాలూకా చూసినా ఆ విధంగానే వున్నది. అయిదు కోట్ల రూపాయల బకాయి పెరిగిందని అన్నారు. అయిదు కోట్ల దాక ఎందుకు పెరగ వలసివచ్చింది. రైతులు కట్టలేకపోతున్నారు. మంత్రిగారు తమ సమాధానంలో ఈ అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేస్తున్నామని ప్రకటిస్తారని నేను ఆశిస్తున్నాను.

రెమిషన్ విషయమున్నది ఇందులో పశ్చిమ గోదావరికి సంబంధించి 1372వ ఫసలీలో సుమారుగా, 17, 08, 939-52 నయా పైసలు ప్రభుత్వం మాఫీగా చేసే విషయం పరిశీలనలో వున్నది చాలా మంచిదే. అయితే యిదంతా వసూలు చేయడం జరిగింది ఎప్పుడు తిరిగి యిస్తారు సంటలు పాడైపోయినవి. భారం పెరిగిపోయింది. ఇంకా పరిశీలనలో వున్నది అంటున్నారు తాత్సారం లేకుండా వెంటనే అమలు జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రశీదులకు సంబంధించి, ఘనమైన పనిచేసినట్లుగా యిందులో వ్రాసుకున్నారు. రైతాంగం చెల్లించేది భూమి పన్ను ఒక్కటే అని మీరు అనుకుంటున్నారు. వాస్తవంగా రైతాంగం ఈనాడు ప్రభుత్వానికి మూడురకాలైన పన్నులు చెల్లిస్తున్నారు. ఒకటి ప్రభుత్వానికి పన్ను రెండు, కరణం మునసబులకు చెల్లించేది. మూడవ పన్ను గ్రామ మునసబు కరణాలు కలిసి ప్రభుత్వ రెవిన్యూ తినేస్తే రైతాంగం తిరిగి చెల్లిస్తున్నారు. ప్రతి గ్రామంలోను యీ విధంగా జరుగుతున్నది సోదాహరణంగా ఋజువు చేయగలను పక్కా రశీదులు యివ్వకపోవడంచేత మళ్లీ వారు చెల్లించుకోవలసివస్తున్నది ఇరగవరం గ్రామానికి సంబంధించి వ్రాత పూర్వకమైనవి ప్రభుత్వం ముందుపెట్టడం జరిగింది. ఎన్ని సౌకర్యాలు చేసినా, పక్కా రశీదులు మాత్రం యివ్వకపోతే రైతులు యిబ్బందికి ఎప్పుడూ గురికాక తప్పదు. ఏమయితే పన్నుల విధంగా ప్రభుత్వంవారికి ఎంత భూమి వున్నదో, ఎంత కట్టాలో వివరంగా డిమాండు నోటీసు యిచ్చి వసూలు చేసి రసీదులు ఇస్తే తప్పు లాభంలేదు. అలాగే గ్రామాధికారులు రిజస్టరులో కడుతున్నారా, లేదాఅనే చెక్ వుంచాలి.

లంక భూముల విషయమున్నది. మూడవ వంతు పోటీ లేకుండా రైతులకుయిస్తున్నారు. అక్కడ ఏది అవదు. కొద్ది మేర పొగాకు వేస్తే, రైతుకు పన్నులేదు. అవే ఫీల్డు లేబర్ కో ఆపరేటివు సొసైటీలకు యిచ్చినప్పుడు అదనంగా పన్ను వసూలు చేస్తున్నారు. ఇది న్యాయంకాదు. ఆ పన్నును తీసివేయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇళ్లు కూలిపోతే 50 రూపాయలు ఇస్తామన్నారు. కొన్ని చోట్ల నోరు లేని రిప్రజెంటేషన్ లేని ప్రజానీకానికి చెప్పమంటే 30 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయం ప్రతిసారి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. జనరల్‌గా అగ్ని ప్రమాదానికి గురి అయిన వారందరికి 50 రూపాయలు యిచ్చేటట్లు చూడాలి.

ధరలు పెరిగాయి కాబట్టి పన్నులు యిచ్చుకోగలరు అన్నారు కృష్ణంరాజు బహదూర్‌గారు ధరలు పెరిగిన మాట కొంత వాస్తవము అయినప్పటికి, వాటితోబాటుగా బట్టలు, చుట్టలు, ప్రయాణపు ఖర్చులు వ్యవసాయ పనిముట్ల ధరలు మొదలైనవన్ని పెరిగిపోయాయనే విషయం మరచి పోకూడదు. [illegible] నియమిత వస్తువుల ధరలు మరింతగా పెరిగిపోయాయనే విషయం [illegible]

రైతు ఇబ్బందులలో వున్నాడు కాబట్టి వాటిని తొలగించి, యీ చట్టం రద్దు చేస్తారని రద్దుచేసి సత్యాగ్రహం ఆపుచేసే పరిస్థితి క్రియేట్ చేస్తారని ఆశిస్తు ఈ అవకాశ మిచ్చి నందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (హైదరాబాదు—ఈస్ట్):—అధ్యక్షా, రెవిన్యూ మంత్రి గారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ మీద్వారా కొన్ని సూచనలు చేస్తున్నాను. ఇంతకు పూర్వంకంటె పరిస్థితులు చాలా బాగుపడ్డాయని చెప్పక తప్పదు. అయినా, గ్రామాలలో చిన్న చిన్న రైతులను పెద్దరైతులు, గ్రామాధికారులు చిక్కులపాలు చేసి కష్టపెట్టుతున్న సంగతి మంత్రిగారికి తెలియక పోలేదు. గ్రామాలలో పటేలు పట్వారీలదే అధికారం. వారనుకున్నది తప్పకుండా చేసి తీరుతారు వందల ఎకరాలున్న భూస్వామి ప్రభుత్వ భూమిని స్వాధీనంలో పెట్టుకొని లాభాలు పొందుతుంటే బీద రైతులు ఒక కుంటకూడ లేక బాధలు పడుతున్నారు. ఇట్లా కొన్ని గ్రామాలలో జరుగుతోంది. మరికొన్ని గ్రామాలలో కబ్జాలో ఒక రైతు వుంటాడు భూస్వామి గ్రామాధికారికి డబ్బిచ్చి పహానీలో తన పేరు వేయించుకుంటాడు. పది సంవత్సరాలు పోయిన తరువాత నేను కబ్జాదారును, నాకు హక్కు వుంది అని తహశీల్దారును పట్టా ఇవ్వమని అడుగుతాడు. ప్రభుత్వ ఖానూనులో కబ్జా వున్నవారికే పట్టా ఇవ్వాలని వున్నది కనుక అతను పైరవీ చేసుకొని, పట్టా పొందడం జరుగుతోంది పది సంవత్సరాలనుంచి సాగుచేసిన రైతు హక్కు పోతుంది. చెట్లను గట్లను, నరికి సాగుకు తెచ్చిన రైతుకు భూమి వుండదు. తహశీల్దారులు, కలెక్టరులు వెళ్ళి అడిగితే గ్రామాధికారిని, గ్రామ పెద్దలనుచూచి కాదనలేక ఎవరూ కూడ చెప్పరు, మాకు ఎరుకలేదని తప్పించుకొంటారు. చెబితే తరువాత ఏమి బాధలు పెడుతారోనని చెప్పరు. అక్కడి రైతులకు గవాయికూడ దొరకదు. ఇంత అన్యాయం యీ ప్రభుత్వంలో కూడ భరించాలంటే కష్టంగా వుంది. మళ్ళా మళ్ళా మంత్రిగారి దృష్టి ఇటువైపు త్రిప్పుకోవాలని మనవి చేస్తున్నాను. పది సంవత్సరాలనుంచి కష్టపడి సాగుచేస్తున్న రైతును కాదని పహానీలో వున్నవారువచ్చి [illegible] పోతే ఎన్ని కేసులలోనో పోలీసులు చంపడానికి వస్తున్నారని [illegible] ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతి జిల్లాలోనూ కలెక్టరు, డిప్యూటి కలెక్టరు, తహశీల్దారులు, గ్రామాలకు వెళ్ళి మంచిగా పరిశీలించి ఎంతభూమి ఎవరి స్వాధీనంలో వున్నదో చూడాలి. పట్వారీలు వస్తే సరిగా చెప్పరు వారి భాషేవేరు. అది ప్రభుత్వానికి ధక్కా ఇచ్చే భాష, ప్రజలను లోపలకులాగే భాష. ఈ పట్వారీగిరి ఎప్పుడు తీసేస్తారో, కళా వెంకటరావుగారున్నప్పుడు [illegible] వేశారు. ఈ పట్వారీ పద్ధతితీసేసి మునిసిఫ్లుగా పెట్టి జీతాలు యిచ్చి [illegible] ఆఫీసర్లుగా చేస్తే బాగుంటుందనేది వారి ఉద్దేశం. పట్వారీగిరిని [illegible] [illegible] మంత్రులుగాని, ప్రజలుగాని, [illegible] వీరి కష్టాలను తొలగించ [illegible] [illegible]న్నందుకు నన్ను క్షమించండి. చిన్న చిన్న రైతులకు చాలా చిక్కులున్నాయి. పట్టాలయికూడ 3—4 సంవత్సరాలు అవుతున్నది. మంత్రిగారు, ఆఫీసర్లు [illegible]

పాడి అయిపోయినా యింతవరకు కబ్జా దొరకడంలేదు. పెద్దవారు అదాలతుల్లో పెట్టి పేదవారికి నికష్టపెడతారు. మంత్రిగారు నేను ప్రశ్నవేస్తే సమాధానంకూడ చెప్పారు. నా గ్రామంలో పెద్ద భూస్వామికి 800 ఎకరాల భూమి తనదే నని కలెక్టరు ఆఫీసుదగ్గర రుజువు అయింది. ఒక్క కాగితముకూడ ఆయన దగ్గర లేదు. రికార్డు ప్రభుత్వానిది. పాడి చేయించినప్పుడు, సర్వే చేయించినప్పుడు ఎవ్వరు కూడ నాది అనలేదు. 4 సంవత్సరాలనుంచి ఆయన ఆ భూమిని, చెట్లను రైతులకు ఇచ్చి సంవత్సరానికి 4 వేల 5 వేలు ఆదాయం పొందుతున్నారు. ఆఫీసర్సు ఏమీ చేయలేక పోతున్నారు. రైతులకుపట్టాలయి ఒక సంవత్సరం అయిన తరువాత, పహానీలో కబ్జా వున్నదని పట్వారీకి చెప్పి వ్రాయించుకున్నాడు. ఎందుకు యిట్లా వ్రాశావని ఎవ్వరు పరిశీలించిన పాపాన పోలేదు. ఆ పట్వారీని సస్పెండు చేయలేదు. ఇక రైతులు ఎక్కడకుపోవాలో నాకు అర్థం కావడం లేదు. సికింకుంటలు, డ్రెయినేజీ కాల్వలు, నారాయణరావు కొత్వాల్ కాలవలు వచ్చాయి కొన్నిచోట్ల రెవిన్యూ నీళ్ళకుంటలు తీసేశారు. కాలవలు వచ్చినాయి, ఇక అవసరం లేదని వాటిని క్యాన్సిల్ చేశారు. అలాంటి భూములుకూడ గ్రామాధికారులు అనుభవిస్తున్నారు. ఆ భూములు పొలిటికల్ సఫరర్సుకో, చైనామీదకు పోయిన సైనికులకో లేక అక్కడవున్న రైతులకో యిస్తే బాగుంటుంది. మంత్రిగారు శ్రద్ధతీసుకొని కలెక్టరులకు ప్రతీ జిల్లాలోను పరిశీలించ వలసిందని ఉత్తరువులు పంపగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వం భూమిని ఒక్క ఎకరంకూడ లేని బీదరైతులు అనుభవించే పాళ్కు వుండాలి [illegible] వున్నవారే ఎప్పటికీ అనుభవిస్తూ వుంటే ఇక బీదవారు ఎప్పటికీ అభివృద్ధి అవుతారో అర్థం కావడం లేదు. శికింకుంటలు, శికింనాళ్ళను కూడ ఖారిజి చేశారు. ప్రభుత్వ భూములను రైతుల [illegible] ప్రభుత్వం మంత్రిగారు చేయాలని మనవి చేస్తున్నాను. ఒక [illegible] రసీదుల విషయం చెప్పారు. [illegible] రెవిన్యూ రిసీట్సు పుస్తకాలు మనం పట్వారీలకు యిస్తున్నాము. ఇదే రసీదులు యివ్వాలని ఆఫీసరులు గట్టిగా చెబుతున్నారు. అధ్యక్షా, ఆ పట్వారీల భాషనే వేరు. వారి ప్రపంచమే వేరు. ఎల్లిగాడు, మల్లిగాడు అని కూడ ఆ చీటీమీద వుండదు సర్వేనెంబరు పది రూపాయలు తీసుకుంటే రెండు రూపాయలు ముట్టినట్లు చిన్న తుకడామీద సడాకులో చింపి పారవేసిన [illegible] డబ్బీమీద వ్రాస్తారు. అయ్యా, నేను పది సంవత్సరాలనుంచి దున్నుతున్నాను [illegible] లేదు కదా, దున్నుతున్నా, పహానీలో ఆయన పేరుందికదా అని [illegible] ఏండ్లనుంచి నేను బాధపడుతున్నాను. నేను మంత్రిగారిని అప్పుడప్పుడు [illegible] బాధపెడుతూనే వుంటాను. కాని ఇక్కడ మీ ఎదుట, ఆఫీసరుల ఎదుట కూడ చెప్పాలని [illegible]న్నాను. ఈ చిన్న చిన్న ఇక్కట్లు రైతులకు పెద్దవిగా వున్నాయి. రసీదులు సరిగా ఇవ్వకపోతే పట్వారీలను తీసివేసేటట్లు ఏర్పాటు చేయాలి. కొందరు పట్వారీలు గ్రామాలలో [illegible] భూస్వాములు మహారాజులవలె అనుభవించే [illegible] పట్వారీలు వున్నారు. [illegible] కలెక్టరు గ్రామానికి వచ్చినా [illegible] [illegible] [illegible]

పట్వారీ కాడు. కలెక్టరు, డిప్యూటీ కలెక్టరుగాని, తహశీల్దారుగాని వెళ్ళినప్పుడు హాజరుకాని పట్వారిని ఎందుకు తీసేయరని అడుగుతున్నాను. వారు చేసేది దేశద్రోహం. వారి డ్యూటీ నెరవేర్చనప్పుడు, పై అధికారిని చూడనప్పుడు అటువంటి పట్వారీ ఆ గ్రామానికి, దేశానికి శ్రేయస్సు చేసేవారు కాదు. కాబట్టి అతనిమీద తప్పకుండా చర్య తీసుకోవాలి. చిన్న చిన్న చిక్కులకు వకీలును పెట్టాలంటే నన్ను కొట్టాడంటే బాగుండదని, నన్నుకాదు, నా పెళ్ళాన్ని కొట్టాడు అని అదాలత్‌లో రుజువు అవుతుంది. ఆడవారిని కొట్టారంటే సజా అవుతుందని. వకీలును పెట్టడానికి వీరి దగ్గర 50 రూపాయలు కూడ వుండవు. అమ్ముకోడానికి పెళ్ళాంమీద పదిరూపాయల చీరకూడ వుండదు. అతను జైలుపాలుకావాలి, లేకపోతే బిచ్చం ఎత్తుకోవాలి, లేకపోతే ఒక షాపుకారుదగ్గర అప్పుపాలై అవతలవాడి కొట్టాడాలి. మరలమరల మంత్రిగారితో ఇదే నా మనవి. ఈ చిన్న చిక్కుల పైన తమదృష్టిని నిలుపుకుని ఏర్పాట్లు చేయగలరని ఆశిస్తూ ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి. (సుల్తానాబాద్).—అధ్యక్షా, అదనపు భూమి శిస్తు చట్టాన్ని పరిశీలించిన రైతులకు కలిగే బాధలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు శాసనం తయారైనపుడు కొన్ని హామీలు ఇచ్చారు. ఈ శాసనం ద్వారా ఏమైనా anomalies ఏర్పడితే వాటిని తప్పకుండా దూరం చేస్తామని చెప్పారు. శాసనం ప్రాతిపదికచిన్న నీటి వనరులపై ర్వాట్లు తక్కువ అని మనవి చేస్తున్నాను. 50 ఎకరాలలోపు నీటి వనరులు తీసుకుంటే వాటి క్రింద నారుమళ్లు తయారుచేసుకునే అవకాశాలున్నాయి; కాని కుంటలు చాలా ఆలస్యంగా నిండుతాయి. మనం మాత్రం వాటికి కూడా రూ. 12ల వరకు పెంచాము. రూ. 12లు అంటే రూ. 15 లు అయి పోతుంది. వాటికి 50 నుంచి 5000 ఎకరాల resources కు మధ్యఉండే వ్యత్యాసం రెండు రూపాయలు మాత్రమే, రైతులకు సంవత్సరంపొడుగునా అనేక మైన కష్టాలు, ఏ ప్రాతిపదికపై 50 ఎకరాలలోపు resources పై పన్నువేసామో అది తప్పు అని వారి విషయములో శాసనం సవరించబడాలని మనవిచేస్తున్నాను. Open mouth irrigation channels ఒక సమస్య అయిపోయింది. దానిని గురించి పదే పదే చెప్పడం జరుగుతోంది. కొండా వెంకట రంగారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పటి నుంచే కూడ ఈ source వల్ల రైతులు చాల బాధపడుతున్నారు. ఈ నీటి వనరులను సద్దినాలను ప్రత్యేకాలువలగా treat చేసి, 5 రూపాయల కంటె ఎక్కువ తీసుకోవద్దని అన్నారు. ఆ ప్రకారం అమలు జరిగింది. కానీ ఈ వేళ గౌరవనీయులైన మంత్రిగారికి మనం రిప్రజెంటేషన్ తీసుకుపోయినా కరీంనగర్ జిల్లా కలెక్టరుగారు పదేపదే వ్రాసినప్పటికీ ఈనాటికీ ఆ విషయములో సరియైన నిర్ణయం తీసుకోబడలేదు. రైతులు చూస్తున్నారు. కలెక్టరుగారు ఆర్డర్ల కొరకు చూస్తున్నారు. దాని ఫలితం ఏమిటో తెలియలేదు. గౌరవ మంత్రిగారు స్వయంగా ఒక్కటి రెండు సద్దినాలను పరిశీలించి రైతులు ఎంత బాధపడుతున్నారో చూసి, ఈ అనామలీస్‌ను దూరం చేయాలి. ఆ మేరకు చట్టం సవరించాలని మనవి చేస్తున్నాను. ఎన్నడో పాత కాలం నాడు పొరపాటువల్ల నీటి వనరుల వ్రాయబడ్డాయి. సెత్వారీలు వ్రాయబడేటప్పుడు శిస్తు తక్కువే

అయినప్పటికి రైతులను ఇబ్బందులు పెడుతూ జమాబందీలలో నష్టాలపాలు చేస్తున్నారు. ఒక source నద్దీనాలాలు అని ఉంది. అనుకోండి ఆ భూములు పెట్టి అయినా, కురిసిన నీరు పారించుకుపోతే వారు కట్టలు వేసుకుంటే సేత్వార్‌లో నద్దీ నాలు అని వ్రాసి వుంది. కనుక పూర్తి శిస్తు తీసుకోవాలని ఇబ్బంది పెడుతున్నారు. ఇది చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. ఈ అనామలీస్‌ను దూరం చేయాలి. ఇటువంటి ఇబ్బందులవల్లనే రాష్ట్రం అంతటా సత్యాగ్రహం ఏర్పాటు అయినదని మనవి చేస్తున్నాను. దాని వెనుక ప్రజల బలం లేదని వారికి కష్టాలు లేవని మంత్రిగారు అనుకుంటే పొరపాటు. ఒక కమిటీ ఏర్పాటు చేయాలని మనవి ఇదివరకే చేసాను. ప్రతి శాసనసభ్యుడు తన అనుభవం దృష్ట్యా విషయాలను మనవి చేస్తున్నాడు. వీటిని గమనించి పరిశీలించి ఆ మేరకు చట్టం సరిదిద్దుకోవాలని మనవి చేస్తున్నా. ప్రభుత్వం వారు పట్టించుకోడం లేదని తెలుస్తోంది. శిస్తులు వసూళ్లలో జరిగే అన్యాయాలు గురించి ఒకటి రెండుసార్లు మనవి చేశాను. జనవరి నెలలో పంటలు రైతుకు అప్పుడప్పుడే వస్తుంటాయి. చేరిచేరకుండా వుంటాయి. వర్షకాలం తుది అవుతుంది. బాటలు బాగా వుండవు. మార్కెట్ సౌకర్యాలు వుండవు. చాలా దూరం వరకు రైతులు గింజలను తీసుకుపోవలసివస్తుంది. సరియైన ధరలు రావు. అందువల్ల ఫిబ్రవ నెల తుదివరకు వసూలుచేయాలని మనవి చేస్తే దానిని కూడ ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులు తినివేస్తారు. ప్రభుత్వానికి డబ్బు సరిగా వసూలు కాదని అన్నారు. అది సరియైనది కాదు. ఇప్పుడు కూడా సంవత్సరం పొడుగునా రెండు మూడు సార్లు వసూలు చేస్తున్నాము. ఏప్రిలులోను జూన్‌లోను వసూలు చేస్తున్నాము. అప్పుడు రైతు ఇవ్వడం లేదా ? రైతు సౌకర్యం గమనించి జనవరి నెల వసూళ్లకు తగిన సమయం కాదని ఫిబ్రవరి నెల నుంచి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. జమా బందీలో అనేక అన్యాయాలు జరుగుతున్నాయి. పటేలు పట్వారీలకు ప్రభుత్వం వారి ఉత్తరువులు ఏమి జారీ అవుతాయో రైతులకు తెలియవు. జమాబందీలలో ఏమిజరుగుతున్నదీ రైతలకు తెలియవు. Irrigation source చెరువు ఉంటే బావి అని వ్రాసే అవకాశం వుంది. ఇటువంటివి జరుగుతున్నాయి. జమాబందీ అయిన తరువాత కూడా వాటిని తెలుసుకొనే పద్ధతిలేదు. ఒక రైతు కలెక్టరుగారి వద్దకో డిప్యూటీ కలెక్టరుగారివద్దకో పోయి దాని నకలును తీసుకోలేడు. గ్రామములో కాపీ దొరికే పద్ధతి లేదు. పటేలు పట్వారీలవద్ద ఒక పద్ధతి పెట్టాలి. గ్రామాధికారి పక్షాన సీలు ఉండి వారి Signature ద్వారా ఏ రైతు అయినా వ్రాతమూలంకంగా కోరినట్లైతే అందుకు సంబంధించిన నకలు ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేయాలి. అటువంటి పద్ధతి రాష్ట్రము అంతటా అమలు చేయాలని ఈ సందర్భంలో మంత్రిగారికి మనవి చేస్తున్నాను. కొన్నట్లయితే, ఏ రెండు మూడు సంవత్సరాలలో రైతుల నుంచి ఎక్కువగా వసూళ్ళు చేసిన సంగతి కూడా అర్థం కాదు. ఎప్పుడో గ్రామాధికారులను Suspend చేసినా లాభంలేదు. వారిని suspend చేసినప్పటికి అదనంగా కట్టిన డబ్బు రైతుకు తిరిగి రావడం కష్టంగా ఉంటుంది. ఇటువంటి పద్ధతి ప్రవేశపెట్టినట్లయితే రైతు తెలుసుకోగలుగుతాడు. అప్పటికప్పుడే ఏమైనా ప్రయత్నం చేసుకోగలుగుతాడు. సాధారణంగా సేత్‌సింధీల ద్వారా శిస్తుల వసూళ్లు

జరుగుతూంటాయి. డిమాండు నోటీసు ఇస్తాము, రైతే చెల్లించుకుంటాడు. అని చెబితే చెప్పవచ్చును. అదీ మాత్రం తెలంగాణాకు సంబంధించి పొరపాటే. తరువాత సేతుసింధీలు రైతువద్దకు అనేకసార్లు పోతేనే కాని డబ్బు రాదు. ఒక గ్రామంలో 180 ఇండ్లు వుండి 500 మంది జనాభా వుందీ అనుకుందాము. ఆ గ్రామంలో 15 వేలు వసూలు అయ్యే అవకాశం వుండవచ్చు. డబ్బు రావలసిన గ్రామమేమ్ కావచ్చును. ఒక్క సేతుసింధీ ద్వారానే ఆ డబ్బు అంతా వసూలఅవుతుందని ప్రభుత్వం ఎట్లా అనుకుంటోంది ? ఉదాహరణ చెబుతాను. సుల్తానాబాద్ constituency లో కందంపేట్ గ్రామంలో 150 గృహాలు, 500 మంది జనసంఖ్య 9600 రూపాయలు వసూలయ్యే అవకాశం వుంది. అక్కడ సేత్‌సింధీ ద్వారానే వసూలు కాబడడంలేదు. అక్కడ మాలమాదిగల నుంచి వెట్టి చాకిరీ తీసుకోబడుతోంది. ఇది అన్యాయమని మనవి చేస్తున్నాము. ఒకవైపు వెట్టి చాకిరీ నిర్మూలన కావాలని చెబుతూ మరొకవైపు ఆ పాత ఆచారం అట్లాగే ఉండడం సబబు కాదని మనవి చేస్తున్నాను. సత్యాగ్రహం విషయంలో ఈ చట్టాన్ని బాగా పరిశీలన చేయడం అవసరం. ప్రభుత్వంపై బాధ్యతలేదని అనను. మాట్లాడే శాసనసభ్యులపై బాధ్యత లేదని అనను. ప్రభుత్వానికి డబ్బు అక్కరలేదని అనను. ప్రాజెక్టులు మొదలైన వాటికి డబ్బు అవసరమే. అయినప్పటికి ప్రతి Sourceను గురించి సక్రమంగా ఆలోచనచేసి రాబడిఎంత, కష్టం ఎంత, నీటి పారుదల సరిగా చేసినామా, నీరు వచ్చినా రైతులు ఎట్లా బాధపడుతున్నారో ఆలోచన చేయకుండా చేయడంవల్లనే ఇబ్బంది అవుతుంది.

మంత్రిగారు దీని గురించి ఎంత తొందరగా శ్రద్ధ తీసుకుంటే అంత మంచిది. అపోజిషన్ చెసినారని అనుకోకూడదు. మేము చెప్పిన anomalies ను తొలగించడానికి ఆక్టును సవరించాలని కోరుతూ నాకి అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి (బద్వేల్):—అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన బడ్జెటును హృదయపూర్వకంగా నేను బలపరుస్తున్నాను. శిస్తులను వసూలుచేయడం ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అభ్యుదయ కార్యక్రమాల కోసమే కాకుండా దేశానికి వచ్చిన ఆపత్తుల దృష్ట్యా అభ్యుదయ కార్యక్రమాల దృష్ట్యా అవసరం రకరకాల. పన్నులను హెచ్చింపుచేయడంతో న్యాయమైన పద్ధతిని ఆ పన్నులను దుర్వినియోగం కాకుండా చేసేది కూడా ఒకటి వుంది. ప్రతిపక్షాలవారు కూడా దుర్వినియోగం ఎక్కడ జరుగుతున్నదో ఎవరు చేస్తున్నారో అనే పద్ధతిలో నిరంతరం మాట్లాడేదానికంటె ఎక్కువ కృషిచేస్తే చాలా బాగుంటుందని నేను భూమి శిస్తు విషయంలో రైతులు బాధపడితే చెప్పను. 1802 లో Land Revenue Act పెట్టినప్పుడు సెటిల్మెంటు అయిన కాలంలోనే తక్కువగా శిస్తు వేసినా ఎంతో అవస్థ పడ్డారు. ప్రతి సంవత్సరం శిస్తులు చెల్లించలేక ఋణాలుచేస్తూ ఋణాలు చెల్లించ లేక వారి ఋణపరిస్థితిగురించి విజ్ఞాపనలు కట్టలుకట్టలు పేరు కొనిపోతూ ఉన్నవి. రైతుకి మాత్రం యధార్థంగా

చేపా అంటే వేసిన పన్ను అంతా తీసివేసినా పన్నెండు అణాల కూలి కంటె జాస్తి కిట్టింపు కాలేదు. భూమి సొంతంగా ఉండి కష్టం చేసుకుంటే సకాలంలో వర్షాలుపడి పంటలు పండితే పన్నెండణాల కంటె కూలీ కిట్టింపు కాదు. శిస్తు విషయం చెప్పాలంటే భూమిపైన పెట్టుబడిలో పదవభాగం మాత్రం భూమిశిస్తు అవుతున్నది. ఒక విషయం మాత్రం మంత్రిగారికి చెప్పుకోవలసి ఉంది. భూమిశిస్తు వీలయినంతవరకు తగ్గించాలని ప్రతిపక్షాలనేమాట లేదు అందరు రైతులే, ఎక్కువ భూమికలవారు ఎక్కువ శిస్తులు చెల్లించాలి తక్కువభూమి కలవారు తక్కువ శిస్తు చెల్లించాలి. మరింత భూమి కలవారు పన్ను చెల్లించుకోలేక. భూములుఅమ్ముకుంటున్నారు, తక్కువ భూమి కలవారు శిస్తులు చెల్లించలేక చరాస్తి అమ్ముకుంటున్నారు. రైతుల కష్టాలను గురించి ప్రతిపక్షాలు అక్కరలేకుండా ప్రభుత్వమే దృష్టిలో పెట్టుకోవచ్చు. ఇంకొక విషయం పన్నెండణాలు, అర్ధరూపాయి పంట పండితే మాఫీ ఇవ్వడం లేదు. పావలాపంటకంటె ఎక్కువ పండితేనే రెమిషను ఇస్తున్నారు. పన్నెండణాల పంట పండినా కూడా పావలాపంటనష్టం వస్తూనే వుంటుంది. అర్ధరూపాయి పంట పండినా అర్ధరూపాయి పంట నష్టం అవుతున్నది. అందుచేత అర్ధరూపాయి పంట పండినా రెమిషన్ ఇవ్వడానికి ఆలోచించాలి. భూములపైన శిస్తు వసూళ్ళు చేయడంలో కొంత కష్టాలున్నాయి. వెంకన్నగారు చెప్పినది కొన్ని పందర్భాలలో నిజమే. భూమిశిస్తు చెల్లించే విషయం, రెడ్డి, కరణం లేకుండా నాభూమికి ఎంత పన్ను యివ్వవలసి ఉంది అని ఒక బుక్కు తయారుచేసి యిస్తే, వెంకటేశ్వర్లు ముద్ర చెల్లించినట్లు ఎన్నికష్టాలు పడినా రైతు ముద్ర కట్టడానికి వీలుంటుంది. సాధ్యమైనంతవరకు ఒక సంవత్సరం పూర్తి శిస్తు ఖర్చు అయినప్పటికి ఆ ఖర్చు అధికంగా రైతులపైన వేసినప్పటికీ ఆ పని చేస్తే చాలా బాగుంటుందని మంత్రిగారి దృష్టికి నేను తెలియపరుస్తున్నాను. బంజరు భూముల విషయంలో ఒకటి వుంది. అభ్యుదయమహాశయా బంజరు భూముల విషయం అందరిని ఒక గాట కట్టేసినట్లు ఉంది. బొత్తిగా భూమి లేక 20 సంవత్సరాలనుంచి ఎంతో పెట్టుబడిపెట్టి కష్టంచేసి సుక్షేత్రమైన భూమి చేసుకొని కుటుంబజీవనం చేస్తున్న భూములను రైతాంగానికి పట్టాలు ఇవ్వడానికి అనుకూలంగా లేదంటే కొన్ని కుటుంబాలు చూశాను. ఒకచిన్న ఉదాహరణ చెబుతాను ఒక రైతునాయకుడు 50 ఎకరాల భూమిని 15సంవత్సరాల క్రిందట కె.సి. కెనాల్ ఆయకట్టు తీసుకొని రాళ్ళు రప్పలు తొలగించి త్రవ్వి బాగుచేసుకొని యిపుడు పసుపు చెరుకు, వరి పండించే పద్ధతిలో చేసుకుంటూవుంటే ఆ భూమి పట్టాలు యివ్వడానికి సైనికుల విషయం వచ్చింది. ఆ ఊరిలో రైతులు పదిమంది వున్నారు. వారు, ఇంటితో అంతా [illegible] దానికి మొదలుపెట్టారు. వారి జీవనం ఆ భూమిలో వుంది. అటువంటిది మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. దేశాన్ని రక్షించి త్యాగం చేసిన సైనికుల కోసం [illegible] ఉంటమైనా శిస్తులువేసి వారి కుటుంబానికి సహాయం చేయవలసినదే. [illegible] పాకెట్టులు నిర్మించే చోట శాశ్వతంగా దేశరక్షణ కొరకై భూములు కేటాయించవలసినదే. అటువంటివి చేయవచ్చును. దానిని గుర్తించాలని మనవి చేస్తున్నాను. దేశంలో సత్యాగ్రహం [illegible]

రైతులకు నచ్చ చెప్పడానికి తిరిగి వచ్చాను. ఎందువల్లనంటే పన్ను అక్కరలేదని ఎప్పుడైతే అంటారో అందరూ కూడా శబాష్ అనేమాటేగాని ఇంకొకటికాదు. అదనపు శిస్తు వేయకుండా ఉండినకాలంలో అయినా పన్ను సత్యాగ్రహం విజయవంతంగా సాగు తుంది. పన్ను తగ్గితే బాగుండును అనే ఉద్దేశ్యం అందరికీ వుంటుంది. ఒక గ్రామానికి అయిదురోజులనాడు పోయి ఉన్నాను. భూమిశిస్తు 8 సంవత్సరాల క్రితంకంటె 81 ఇంతలు అభివృద్ధి అయినది. ఆ ఊరిలో నచ్చ చెప్పాను. ఇట్లా వుంటుంది మొట్ట మొదట 1802 లో పన్ను రూపాయ ఉండినప్పుడు రెండు బస్తాల ధాన్యం చెల్లిస్తేగాని శిస్తుకి చాలేదికాదు. ఈ రోజు వడ్లధర చూస్తే 1 ½ బస్తా అమ్మితే చెల్లిపోతూఉంది. ఆ విధముగా చెబితే " నిజమే, నిజమే " అన్నారు రైతులందరూ. రూపాయి వెల తగ్గింది. పన్ను జాస్తి అయినది. ప్రస్తుతం ధరలు తగ్గుతున్నప్పటికీ శిస్తులు ప్రజానీకానికి ఉప యోగంగా ఉంటుంది. భూమి శిస్తు తక్కువ అనడం లేదు. సంజీవరెడ్డిగారు " భూమి శిస్తు గురించి చాలా గలాటా లేకుండా ఒకచోట కూర్చుని మాట్లాడుకుందాం. ఏదైనా అవకాశం వున్నప్పుడు రైతులు సహాయం చేయాలి " అంటూవుండే నేను సత్యాగ్రహులను మా ప్రాంతంలోని వారితో " మీరు మేము కలసికొని ఒక చోట మాట్లాడుకుందాం పట్టండి " అన్నాను. ఎందుకంటే మా బంధువులు సత్యాగ్రహులు ఉన్నారు. రాజకీయా లకు ఏ సంబంధములేదు. అవస్థపడేది రైతులు కదా. విశ్వనాథంగారు చెప్పినా రైతుల కొరకే. రామచంద్రారెడ్డిగారు పన్నులు వేసినా రైతుల అభివృద్ధి కొరకే పన్నులు చెల్లించేవారు రైతులే. రైతులే ఇది అంతా ఆలోచించుకోవచ్చు ప్రతిపక్షము వారు చెప్పారని కాకుండా సహాయము చేయండి అని విశ్వనాథంగారు చెప్పారు. ఒక్కొక్క గ్రామానికి రెండింతలు పన్ను నాలుగింతలు అయినది అన్నారు. నాకుకూడ సందేహము వచ్చినది. ఆ గ్రామానికి తొమ్మిదింతలు ఎక్కువ కావచ్చు. నీటి పారుదలవల్ల ఎక్కువభూమి సాగు బడిలోకి రావచ్చును. దానివల్ల శిస్తు ఎక్కువయి వుండవచ్చు. అంతేకాని ఇదివరకు [illegible] ఇప్పుడు 45 రూపాయలు అయినదని ఎట్లా చెప్పారో నాకు అర్థము కాలేదు.

శ్రీ జె. యస్. ఆర్. చౌదరి (చీరాల) :—అధ్యక్షా, పాతకాలపు పన్నుల విధానము అవలంబించినందువల్ల ఇంతసంఘటన, ఇంత రభస దేశములో పన్నుల వ్యతిరేక ఉద్యమము బయలుదేరింది. [illegible] చేసిన తీర్మానాలను కూడ [illegible] చేయకుండా పాతకాలపు పద్ధతులనే అనుసరించడము జరుగుతున్నది. కలవారి [illegible] ఎక్కువగా [illegible] కుండాలేనివారిపైన ఎక్కువగా భారము మోపినందువల్లనే [illegible] ప్రజలతో [illegible] ప్రజలు భరించ గలరు [illegible] కన్పిస్తున్నది. [illegible] వున్నందువల్లనే ప్రభుత్వము [illegible] చిందడానికి నిరాకరిస్తున్నారు. ఒక ఎకరము వున్న రైతును తీసుకొంటే

1-½ పుట్లు పండిస్తాడు. పుట్టి రూ. 300 చొప్పున రూ. 450 లు ఆదాయమువస్తే కనీసము రూ. 150 లు ఖర్చుల క్రింద తీసివేస్తే రూ. 300 లు విలువగల ధాన్యము కుటుంబము యొక్క తిండికి సరిపోతుంది. ఈ రూ. 300 లు విలువకల ధాన్యమునుంచి రూ. 26 లు పన్ను చెల్లించవలసి వుంటుంది. ఏదైనా ఇనుపపెట్టెలో దాచుతాడా అంటే తినడానికే పూర్తిగా చాలని పరిస్థితులలో ఇంక ఏమి దాచుతాడు అని మనవి చేస్తున్నాను. ఇటువంటి పేదవారిపైన రూ. 26 ల పన్ను ధైర్యముగా వేయగలిగి నప్పుడు 20, 50 ఎకరాలువున్న వారిపైన ఎక్కువగా ఎందుకు విధించరు అని అడుగుతున్నాను. 20 ఎకరాలున్న రైతు 30 పుట్లు ధాన్యము పండిస్తే 9 వేలు ఆదాయము వస్తుంది. 3 వేలు ఖర్చులు తీసివేసినప్పటికీ 6 వేలు మిగులు వుంటుంది. రూ. 26ల చొప్పున రూ 520 లు పన్ను కట్టినా మిగిలిన 5,480 రూపాయలులోను వారి తిండి పోగా మిగిలినది ఇనుప పెట్టెలో పడుతుంది. అలాగే 50 ఎకరాలున్నవారు అదనముగా ఇనుపపెట్టెలో వేసుకొనడానికి అవకాశమువుంది. అందువల్ల ఒక ఎకరమువున్నరైతులకు అదనపు శిస్తు తీసివేసినందువల్ల ఏ 50 లక్షలో తక్కువ అవుతుందనుకోండి. ఆ తగ్గిన మొత్తము 20, 50 ఎకరాలున్నవారిపైన సర్దివేయండి. పన్నుల విధానములో మార్పు తీసికొని వస్తే పేదవారిపైన భారము తగ్గుతుంది. వ్యతిరేక ప్రదర్శనలు సత్యాగ్రహముకాని లేకుండా పోయే అవకాశమువుంది. అలాంటి వాటిని తేలిక చేసుకొని తిరస్కరించేస్తే గత చరిత్రను చూసి నపుడు ఆంధ్రదేశములో అవి సమసిన పాపాన పోలేదు. బ్రిటిషువారు తుపాకులు తీసుకొన్నా కూడా నందిపాడువంటి ప్రాంతాలలో ఒక దమ్మిడీ కూడ కట్టకుండా చేసిన ఉద్యమాలు వున్నవి. కాంగ్రెసువారు ఆనాడు నిర్వహించిన ఉద్యమాలే అవి. అనుభవము వున్నవారు కూడ ఇంత దూరము ఎందుకు పోనివ్వాలి [illegible] ప్రభుత్వమువారే. ప్రభుత్వము పునరాలోచన చేయడానికి [illegible] కూడదని మనవి చేస్తున్నాను. [illegible] ఇంకా వేసినా ఇబ్బంది లేదు. సోషలిజముఅని మాటలలో చెప్పడమే కాని ఆచరణలో ఏమీ కన్పించడములేదు. కారణము ఏమిటి? ప్రభుత్వ యంత్రాంగములోని రెవిన్యూశాఖహిమాలయ పర్వతముఅంతఎత్తు వుంటుంది. అంత ప్రాముఖ్యము కూడ వుంది. అక్కడే మంచుగడ్డ వుంది. ఆ మంచుగడ్డను కరిగించకపోతే ప్రాణకోటికి ఎంత నష్టము అవుతుందో అలాగే ఈ యంత్రాంగములో వున్న పాత మార్గాన్ని మార్చకపోతే ఏమీ ప్రయోజనము వుండదు. స్వరాజ్యము వచ్చి 14 సంవత్సరాలైనా కొంచెము కూడ మార్పు రాలేదు. మంత్రుల దగ్గర నుంచి తహశీల్దార్ల వరకు ఎవరినీ ప్రజలు లెక్క చేయడము లేదని చెబితే అతిశయోక్తి లేదేమోఅని అనుకొంటాము. మంత్రులు 5 సంవత్సరాల కొకసారి మారుతారు. ఎవరైన పిటిషన్సు పెడితే కలెక్టరు, తహశీల్దారు మారే అవకాశమువుంది. కాని కరణము, మునసబు మారకుండా శాశ్వతముగా వుండడమువల్ల వీరు ఎవరినీ లెక్క చేయడము లేదు. చట్టాలలో మార్పులు తీసుకొని వచ్చినా

దాని ఫలితాలు ప్రజలకు అందనీయకుండా అభివృద్ధి విరోధకులుగా తయారవుతున్నారు. ప్రజలు ఈ బాధలను భరిస్తూ పన్నుల భారాన్ని ఎలా అంగీకరిస్తారో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. బంజరు భూముల విషయములో ఈ భూములను [illegible] కట్టబెట్టి వారిని [illegible] ఉద్ధరించారు. [illegible] రద్దు చేస్తున్నారు [illegible]

భూసంస్కరణలు తెచ్చి ఏమిచేసాము అని అంటే భూస్వాములను ఉద్ధరించి విడచి పెట్టాము. కావలసినంత compensation ఇచ్చాము. ఆనాడు ఆ ప్రాంతములోని ప్రజలు బానిసత్వముతో బ్రతికారు. ఈ రోజున అందరముబానిసత్వముతో బ్రతక వలసి వస్తున్నది. ప్రజలయొక్క డబ్బును జమీందారులకు ఎందుకు ఇవ్వాలిఅని ప్రశ్నిస్తున్నాను. జమీందారీలు రద్దు అనే పేరుతో compensation ఇవ్వడమే కాకుండా, కలెక్టర్ల నమోదు చేసిన పేలకొలది ఎకరాలను స్వంతము చేసుకొని కోటీశ్వరులై కూర్చున్నారు. జమీందారులను బాగుచేశామేకాని నష్టపడిన జమీందారు ఒక్కరూలేరు అని మనవి చేస్తున్నాను. ఒకప్పుడు అప్పులతో వున్న జమీందారులు కూడ ఈ రోజున కోటీశ్వరులైనారు. అలాంటివారిపైన పన్నులువేయండి. బీదరైతులకు పట్టాలు యివ్వాలని ప్రభుత్వము ఆర్డర్సు ఇచ్చినప్పటికి క్రింది యంత్రాంగములో వున్న ప్రతిష్టంభనవల్ల, issue చేసిన జీ. ఒ. లలో పరస్పర వైరుధ్యము వుండడమువల్ల ఏపనీ సాగడములేదు. ఒక స్థలములో కలవారు ఒక మేడ కట్టుకోవాలనుకున్నప్పుడు ఆయనను ఆపేదిలేదు. ఏ చట్టము అడ్డురాదు. కట్టివేయడము పూర్తి అయినతరువాత పడగొట్టడమెందుకు అని market విలువకు కట్టబెడతారు. అదేస్థలములో పేద వారు ఒక గుడిసె వేసుకొంటే అన్ని డిపార్టుమెంట్సు పోయి పడగొట్టే పరిస్థితి వస్తుంది. బంజరు భూములు ప్రభుత్వమువారు ఇస్తాము అని అన్నా ఇవ్వలేని యంత్రాంగము ప్రభుత్వముచేతిలో వుంది. దానిని సంస్కరించ డానికి పూనుకోవాలి అలాంటి మంచుగడ్డలను కరిగించనిదే ప్రభుత్వము యొక్క ఆర్డర్లకు మన్నన వస్తుందని తలపోస్తున్నారా? ఇక్కడ మంత్రులు ఇస్తామని అన్నా కరణ మునసకు గాని, మునసబుకుగాని, గుమస్తాలకు గాని వందలకొలది ఇచ్చుకోకుండా ఏరాజకీయబాధితుడు భూములను పొందారో చెప్పండి ప్రజలు ఈ పరిస్థితుల్లో ఇరుక్కొని పోయారు. ఏమీ డబ్బు ఇచ్చుకోలేనివారు పిటిషన్సు పెట్టుకోలేనివారు ఆక్రమించుకొంటే 'Forms' లో ఇంకొక తెచరివేరుతోనో [illegible] జరిగే అన్యాయాలకు [illegible] వాం సంగతి ఆలోచించ వల్సి వస్తున్నది. అందుచేత యంత్రాంగంలో సంస్కరణలు చేయనన్నాళ్ళు [illegible] బాధ పడవలసినదే. దేశంలో వున్నది ఆహార సమస్యేగాదు. సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. పట్టా వుంటేనే ఎవరైనా 100 రూపాయలు ఇచ్చేది. 40, 50 సంవత్సరాల నుండి కూడా పట్టాలివ్వని భూములు వున్నాయి. బంజర్లలో ఎలైనేషన్ చేస్తే కాని పబ్లిక్ సంస్థలు బిల్డింగ్సు కట్టుకోలేని పరిస్థితి వుంది. బంజర్ల సమస్యను త్వరగా పరిష్కరించి [illegible] [illegible] ఆదాయానుసారంగా వేస్తే ఈనాడు సత్యాగ్రహాలకు, ఆగ్రహాలకు [illegible] [illegible] ఇప్పుడు [illegible] స్టేజ్ లోనే వుంది. ప్రభుత్వం ఇంకా తీవ్ర చర్యలు తీసుకొంటే [illegible] ఆ పరిస్థితిని ఆంధ్రదేశంలో [illegible] తగ్గిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

سری کمال الدین احمد (جربال) — مسٹر اسپیکر سر ـ ریوینیو کے جو ڈیمانڈس پیش کئے گئے ھیں اون کی تائید کرتے ہوئے میں کچھ باتیں عرض کرنا چاھتا ھوں ـ اپوزیشن کی جانب سے جنرل ڈسکشن کے وقت اور اس ڈیمانڈ کے دوران جو تقریریں ہوئیں اون سے ایسا معلوم ہوتا ہے یا اون تقریروں کے ذریعہ ایسا تاثر پیدا کرنے کی کوشش کی جارہی ہے کہ صرف وہی لوگ عوام کے نمائندہ ہیں اوریہ کہ ہم عوام کی نمائندگی نہیں کرتے ـ میں عرض کرونگا کہ ایسا نہیں ہے ـ ہم بھی عوام کے نمائندے ھیں ہم بھی رعایا کی نمائندگی کرتے ھیں ـ اور عوام کی اکثریت کی نمائندگی کرتے ھیں ـ زائد مالگزاری کے تعلق سے یہ تاثر پیدا کرنے کی کوشش کیجاتی ہے کہ ٹریزری بنچس کی جانب سے زائد مالگزاری کا جو قانون لایا گیا ہے وہ محض ایک فیشن کے طور پر لایا گیا ہے ـ میں عرض کرونگا کہ یہ بات نہیں ہے ـ بلکہ ملک کے غیر معمولی حالات کے مدنظر ـ پلان کی کامیاب تکمیل کے لئے یہ قانون لایا گیا تھا ـ اس لئے اس سلسلہ میں سپیگرہ کرنا ، عوام میں بے چینی پیدا کرنے کی کوشش کرنا میں عرض کرونگا کہ جمہوری اصولوں کے تحت نہیں بلکہ یہ چیزیں جمہوری اصولوں کے مخالف ہیں ـ گزشتہ دو سال کے دوران میں ریوینیو ڈپارٹمنٹ کی جانب سے عوام کی فلاح و بہبود کے لئے جو کام کئے گئے ہیں اگر ہم اون کا ایک مرتبہ جائزہ لیں تو معلوم ہوگا کہ اس اثناء میں ریوینیو ڈپارٹمنٹ کی جانب سے بڑے بڑے کام عوام کے لئے کئے گئے ہیں ـ اس میں شک نہیں کہ یہ جو ٹیکس عائد کیا گیا ہے وہ ایک ان پاپلر میژر (unpopular measure) تھا لیکن یہ مجبوری کے تحت لایا گیا تھا ـ اس کے ساتھ ساتھ سکشن ۴۷ کی ترمیم اور سکشن ۶۷ ـ اے کی جو ترمیم کی گئی یہ ایسے کام تھے جو بالکلیہ رعایا اور عوام کی بھلائی کے لئے ـ ل ریفارمس کے سلسلہ میں ـ کئے گئے تھے ـ اس سلسلہ میں رعایا اور عوام کی اس سلسلہ میں ہم ریوینیو منسٹر صاحب کو جتنی بھی مبارکباد دیں کم ہے ـ کیونکہ ہمیں معلوم ہے کہ تلنگانہ کے لاکھوں عوام اور رعایا نے زمینداران سے زمینات خریدی ـ یہ زمینات مختلف ہاتھوں میں ہوتی رہیں اور

ابھی تک اون کے پٹوں میں تبدیلی نہیں ہوئی - ان پٹوں کو دوبارہ کرانے کے لئیے اور رعایا کے ٹائٹل کمپلیٹ کرانے کے لئے جو میژرس ریونیو ڈپارٹمنٹ کی جانب سے اختیار کئیے گئے وہ قابل مبارکباد ہیں - اوس در ہم جتنی بھی مبارکباد دیں کم ہے - زائد مالگزاری کے تعلق سے میں یہ عرض کرونگا کہ یہ جو اقدام کیا گیا ہے وہ غیر معمولی حالات اور کے تحت کیا گیا ہے - لیکن جونہی یہ غیر معمولی حالات ختم ہو جائیں اور ہمارے چوتھے پلان کے وسائل کی تکمیل ہوجائے ہمیں اوس وقت اوسپر غور کرنا ہوگا - مجھے توقع ہے کہ حکومت اس وقت اوس پر غور کریگی یہ جو ہمارا موجودہ سسٹم ہے مالگزاری کا وہ ایک جمہوری حکومت کلوا-ٹم نہیں ہے - بلکہ شاہی حکومت کا وہ دیا ہوا سسٹم یہ سسٹم شیر شاہ سوری اور اکبر کے زمانے کا سٹم ہے - اور برٹش حکومت نے بھی اوسکو جاری رکھا - اس لئے چوتھے پلان کے وسائل کا جائزہ لینے کے بعد اور مفاجاتی حالات کے ختم ہونے کے بعد اس مسئلہ از سرنو جائزہ لینے اور ری کنسیڈر کرنے کی ضرورت ہے - جہاں تک کہ خشکی آراضیات کا تعلق ہے میں سمجھتا ہوں کہ اس در لینڈ ریوینو عائد کرنا منصفانہ چیز نہیں ہے - کیونکہ خشکی آرضیات کے سلسلہ میں گورنمنٹ پر کسی قسم کا بار عائد نہیں ہوتا - گورنمنٹ کی جانب سے خشکی آراضیات کے سلسلہ میں کسی قسم کی کوئی سہولت فراہم نہیں کیجاتی بلکہ خشکی آراضیات کاشت کرنے والے بالکلیہ قدرت کے رحم و کرم کے محتاج ہوتے ہیں - البتہ تری آراضیات پر جہاں گورنمنٹ اپنے صرفے سے پانی وغیرہ فراہم کرتی ہے واٹر ٹیکس یا دوسرا ٹیکس وصول کیا جاسکتا ہے - میں اس سلسلہ میں آپ کو یاد دلاوں کہ سنہ ۱۹۵۶ ع سے پہلے یہاں پر اگریکلچرل انکم ٹیکس رائج تھا - اگریکلچر انکم ٹیکس میں ایک محدود حد تک استثناء دیا گیا تھا اور بعد کی پیداوار میں یہ ٹیکس لگایا جاتا تھا - وہ یقینا ایک بہت اچھا میژر تھا - اسکو دوبارہ رائج کرنے کی ضرورت ہے - لیکن یہ مالگزاری کا سسٹم پوری طرح چینج کرنے کے بعد صرف ٹیکس وصول کرنے کے نقطہ نظر سے وہ میژر اختیار کیا جائے تو ٹھیک ہوگا - مجھے توقع ہے کہ چوتھے پلان کے وسائل کا جائزہ لیتے وقت اسکو پیش نظر رکھا جائیگا - اور ہماری ریاست اس سلسہ میں

دوسری ریاستوں کے لئے ایک نمونہ بنیگی - اس کے بعد میں عرض کرونگا کہ بنجر زمینات کی تقسیم اور اوسکے پٹوں کے تعلق سے جو مطالبہ کیا جارہا ہے وہ میں سمجھیتا ہوں کہ منسٹر صاحب کے کل کے اسٹیٹمنٹ کے بعد ختم ہوجانا چاہئے - انہوں نے اشورنس دیا ہے کہ مفاجاتی حالات کے ختم ہونے کے بعد ان آراضیات کے پٹوں کے تعلق سے حکومت ضرور اقدام کریگی - اس لحاظ سے میں کھونگا کہ اس مطالبہ کو دھرانے کی ضرورت نہیں ہے -

ڈسٹرکٹ اڈمنسٹریشن کے تعلق سے میں ایک دو باتیں عرض کرونگا - فوجداری قانون کے تحت سکورٹی میژرس دفعہ ۱۴۵ اور ۱۰۷ کے تحت ریوینیو ڈپارٹمنٹ میں رہنا کوئی اچھی بات نہیں ہے - کیونکہ یہ ضروری نہیں کہ ریوینیو ڈپارٹمنٹ کے تمام عہدہ داران قوانین سے واقف ہوں - اس میں شک نہیں کہ کچھ عہدہ دار بعض قوانین سے واقف ہوتے ہیں - لیکن سب نہیں ہوتے - اسلئے دفعات ۱۰۷ اور ۱۴۵ کے جو ڈسڈکشن کے تحت تحقیقات کیجائے تو پورا پورا انصاف ہونے کی توقع نہیں کیجاسکتی - اس کے علاوہ یہ جو سیکیوریٹی میژرس کے دفعات ہیں وہ موقتی تحفظ کے لئے ہیں اس لئے اون کا انفصال جتنا عدالتوں کے ذریعہ اچھا ہوسکتا ہے وہ ریوینیو ڈپارٹمنٹ کے [illegible] نہیں ہوسکتا - کیونکہ یہ چیز ہمارے تجربہ میں [illegible] ہے - اگر ہم اون مقدمات کے اعداد و شمار کا جائزہ لیں جو دفعہ (۱۰۷) کے تحت مختلف ڈپٹی کلکٹرس کے پاس زیر دوران ہیں تو معلوم ہوگا کہ ایسے کئی کیسس ہیں جو اون کے پاس تین تین سال سے زیر دوران ہیں لیکن اونکا تصفیہ نہیں ہونے پاتا - یہاں تک فریقین لڑتے لڑتے تھک کر خاموش ہوجاتے ہیں - اسکے باوجود ڈپٹی کلکٹرس کی جانب سے ایسے میژرس اختیار نہیں کئے گئے کہ صحیح طور پر وہاں نقص امن کو روکا جاسکے - اس لئے میں عرض کرونگا کہ ان دفعات کا جورسڈکشن پھر سے عدالتوں کو دیا جائے تو مناسب ہے - سنہ ۱۹۵۸ سے پہلے تلنگانہ میں عدالتوں کو ان کا جورسڈکشن تھا - اس کو پھر سے عدالتوں کو انکا جورسڈکشن [illegible] جائے تو مناسب ہوگا - ایک اور چیز جو میں عرض کرنا چاہتا ہوں وہ یہ ہے کہ آندھرا پردیش اور تلنگانہ کے کلکٹریٹ کے اسٹاف کے پیٹرن میں اب تک بھی فرق موجود

ہے - آندھرا میں کلکٹریٹ میں کافی اسٹاف ہے لیکن تلنگانہ میں کلکٹر میں کافی اسٹاف نہیں ہے اسکی وجہ سے کام کی اجرائی میں تاخیر ہورہی ہے - اس سلسلہ میں مجھے توقع ہے کہ ریوینیو منسٹر صاحب ضرور کوئی اقدام کرینگے اور آندھرا میں کاکلکٹریٹ میں اسٹاف کا جو پیٹرن کرینگے اور آندھرا میں کلکٹریٹ میں اسٹاف کا جو پیٹرن ہے وہ تلنگانہ کے کلکٹریٹ ڈپٹی کلکٹریٹ اور تحصیل آفس میں بھی لانے کی کوشش کرینگے - آخر میں میں یہ عرض کرونگا کہ ریوینیو ڈپارٹمنٹ کے ڈیمانڈس منظور کرلئے جائیں -

శ్రీ ఎమ్. [illegible] గోపాల్ రెడ్డి.—అధ్యక్షా, ఇంతవరకు శాసనసభ ముందు ఈ విషయం రాలేదు అనుకుంటాను. వచ్చినా చాల జనరల్‌గా ఈ శాసనసభ ముందు వచ్చింది. స్పెసిఫిక్ కేసెస్ ఈ శాసనసభ ముందు చెప్పాలని నేను అనుకుంటున్నాను. ఇప్పుడు కరీంనగరం జిల్లా రైతులతో నాకు గత 2 సంవత్సరముల నుంచి చాల దగ్గర సంబంధం కలిగింది. అక్కడ 65 లక్షల రూపాయల భూమి శిస్తు వసూలు అవుతుందని ఇప్పుడు మంత్రిగారు దీనిని ధృవపరచినారు. కాని నేను అనుకునేది ఏమిటంటే అక్కడ కనీసం 130 లక్షల రూపాయలు వసూలు అవుతున్నవని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది చాల జనరల్ స్టేటుమెంటు అనుకుంటారు. చాల అతిశయోక్తి అనుకుంటారు. అతిశయోక్తి కొద్దిగా అయినా కాని అసత్యము కాదని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే మంత్రిగారి దృష్టికి ఒక గ్రామము విషయం నేను తీసుకొచ్చాను. ఆ గ్రామము లోపట పటేలు పట్వారీ ఒక సంవత్సరం లోపల రూ. 9 వేలు రైతుల దగ్గర రసీదు ఇచ్చి వసూలుచేసి ఆ భూములు సేద్యము కానట్లు రికార్డు లోపల వ్రాసి ఆ రూ. 9 వేలు [illegible] నేను మంత్రి [illegible] న్నాను. అప్పుడు మంత్రిగారు కొంత అనుమానపడ్డారు ఇది నిజమా అబద్ధమా అని. కాని వారు అతి [illegible] కలెక్టరు డెప్యూటీ కలెక్టరు, తహశీల్దార్లకు ఆదేశాలు పంపించి దానిని [illegible] చేయించారు. రూ. 9 వేలు నేమంటే 8,600 [illegible] అయినది. తిన్నట్లు రుజువై మంత్రిగారికి తెలిసినా వారు ఆదేశములను పంపి రూపాయలు వసూలు చేయించారు. కాని రూపాయలు వసూలు అయినంతనే తృప్తి పడితే లాభంలేదు. ఎందుకంటే పూర్వకాలంలో గవర్నమెంటు [illegible] తిన్నవాడిని కారాగృహంలో వేసేవారు. మనకు భక్త రామదాసు సంగతి తెలుసు. [illegible] కార్యానికి వినియోగించిన రామదాసును కూడా కారాగృహంలో వేసినారు. కాని [illegible] కొరకు అక్రమానికి దిగినవారివద్ద రూపాయలు వసూలుచేసి [illegible] కనీసం ప్రాసిక్యూట్ చేయాలని మంత్రిగారితో కోరుతున్నాను. [illegible] గ్రామము [illegible] ముగిసిపోతే మనకు ఏమీ ఇబ్బందిలేదు. ఇదే గ్రామంలో [illegible] 4, 5 సంవత్సరములలో [illegible] ఇదే విధంగా ప్రతి సంవత్సరం రూ. 9 [illegible] స్వాహాచేసినారు. అటువంటి గ్రామములు [illegible] 50 ఉన్నాయి. [illegible]

ఆ వివరాలు ఇవ్వదలచుకున్నాను. అయితే మొత్తం డిస్ట్రిక్టు లోపట ఎన్ని గ్రామాలున్నాయని చెప్పడం కష్టం. అందుకోసం ఎవరైతే మంత్రిగారికి ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చినారో వారికి కనీసం మంత్రిగారు ఏదైనా కొద్దిగా బహుమానం నూరు రూపాయలైనా వారికి ఇవ్వకపోతే ఇక ముందు ఎవరైనా ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చేటందుకు ముందుకురారు. అందుచేత మంత్రిగారు ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చినవారికి కనీసం ఒక నూరు రూపాయలు బహుమానముగా ఇచ్చి ఆ కలెక్టరును, డెప్యూటీ కలెక్టరును, ఆ తహశీల్దారును అభినందిస్తూ పత్రాలు వ్రాయమని నేను మనవి చేస్తున్నాను. క్రైమ్ డిటెక్షన్ కోసం పోలీసువారు ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వాళ్లకు కొద్దో గొప్పో ప్రైకం ఇస్తారు. అందుకోసం కరీంనగర్ డిస్ట్రిక్టులో ఎప్పుడైతే ఇంత పెద్ద గందరగోళం జరిగినదో ఇంత పెద్ద మొత్తం తీసేస్తున్నారో ఎవరైన సమాచారం ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి ఉంటుంది. లేనిచో సంఘ విద్రోహులు లాభ పడతారు. ఇంకో ప్రమాదం కూడా ఉన్నది, రాజకీయంగా చాల పలుకుబడి గల వ్యక్తులు దీనిలో ఉన్నారు. మంత్రిగారు ఇదివరకు వారి ఒత్తిడికి లొంగలేదు. అదే విధంగా ఇక ముందు కూడా ధైర్యంగా వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ తక్కావీ ఋణాలు 50 లక్షల రూపాయలు వడ్డీ లేక చిన్నచిన్న రైతులకు ఇస్తామని అన్నారు అధ్యక్షా, ఆ 50 లక్షలంటే ప్రతి జిల్లాకు $2\frac{1}{2}$ లక్షలు రూపాయలన్న మాట. అందుకోసం ఇది చాల చిన్న మొత్తమని తమద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఏదైతే స్పెషల్ డ్రైవ్ ఆరంభం చేసినారో 4 కోట్ల రూపాయల పై చిలుకు వసూలు చేసినారు. ఇక 4 కోట్లపై చిలుకు వసూలు చేయాలని మంత్రిగారు అన్నారు. కాని దయచేసి ఈ స్పెషల్ డ్రైవ్ ఇంతటితో ఆపివేయాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటె రైతులు యమయాతనకు గురి అవుతున్నారు. రైతులకు ఒక విధమైన ద్వేషభావం కలుగుతున్నది. ఇక నేను ఒక చిన్న విషయం చెబుతా. నేను కరీంనగర్‌లో ఇద్దరు చొక్కారావుగారలు ఉన్నారు. [illegible] పి.సి.సి. జనరల్ సెక్రటరీ ఒకాయన కమ్యూనిస్టు కార్యకర్త. నేను ఏ చొక్కారావు మంచివాడు నాయనా అని ఒక అమాయకపు రైతును అడిగితే, జవాబుగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే చొక్కారావు మంచివాడని పలికినాడు. కాంగ్రెసు చొక్కారావుమంచివాడు కాదనే పద్ధతికి వచ్చినారు. అందుచేత దయచేసి అటువంటి భావం ప్రజలలో కలుగకుండా చూడాలని కోరుతున్నాను. సంవత్సరానికి 3, 4 కోట్లు వసూలు చేసుకుంటె బాగుంటుందని మంత్రిగారితో మనవి చేస్తున్నాను. ఇప్పుడు భూములను సర్వే చేస్తున్నారు. పోట్‌షరాబ్‌ను భూములతో నుంచి మినహాయించుచున్నారు. 20 ఎకరాలలో పోట్‌షరాబ్ భూమి 4 గుంటలు, 5 గుంటలు ఉంటె దానిపై పట్టేదారుకు సంపూర్ణ అధికారం ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం దానిని తీసివేసి దానిని సర్కారు క్రింద నమోదుచేస్తున్నది. సర్కారుకు అంటే గవర్నమెంటు భూమి. 20 ఎకరాల భూమిలోపల ఎక్కడనో 4, 5 గుంటలు వచ్చి గవర్నమెంటు భూమి ఉంటే గవర్నమెంటు భూమిని [illegible] ప్రతిమనిషికి ఉంటుంది. అప్పుడు ప్రతి మనిషి అక్కడకు వెళ్లుతూ [illegible] బయలుదేరుతాయి. పోటుఖరాబు భూములను రైతులు బండలు, చెట్లు తీసి భూమిని సేద్యం [illegible] చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు లాభం చేకూర్చాలని పోటుఖరాబు భూములను సర్కారు క్రింద నమోదు

చేయదలచకుంటే ఒక జీ.ఓ.నైనా కనీసం జారీచేయాలి. నట్టనడుమ పోటుఖరాబు భూములు ఉంటే ఇతరులకు వాడే హక్కు ఉండదు. పట్టేదారునికే అన్ని హక్కులు ఉంటవని పాతాల మీద ఒడ్డు ఉన్నాయి. ఎకరం లోపల 2 గుంటల భూమి ఒడ్డు క్రింద మినహాయిస్తున్నారు. మాగాణి లోపల ఇప్పుడు ఆ మినహాయింపు తీసివేయాలి. మొత్తానికి శిస్తు వేయాలన్నా నిర్ణయానికి రావడం శోచనీయం న్యాయం కాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. పటేల్ పట్వారీలు శిస్తు రశీదులు ఇస్తున్నారో అట్టి రసీదు సం తహశీల్ ఆఫీసు నుంచి కూడా దృవపరుస్తూ రసీదు ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

కరీంనగర్‌లో ఒక గ్రామంలో పట్టు 2 వేల ఎకరాలు గవర్నమెంటు బంచిరాయి ఉన్నది. 2 వేల ఎకరాలు ఒక భూస్వామి స్వాధీనంలో ఉన్నది. అనేక సార్లు నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. రైతులు చాల భయాందోళనకు గురి అవుతున్నారు మంత్రిగారు ఎప్పుడైనా ఆ ప్రదేశానికి వెళితే ఈ సంగతులు వారి దృష్టికి రాగలవు. ఇవి చాలా చిన్నచిన్న సమస్యలు. సర్దుబాటు చేస్తే వారికి ఘనమైన కీర్తి వస్తుందని, వారు మొన్న పటేలు పట్వారీల మీద తీసుకున్న చర్యకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ వానిలాల గోపాల కృష్ణయ్య :—అధ్యక్షా, మన ఆంధ్రదేశం యొక్క ఆర్థి విధానం అంతా రిజర్వు బ్యాంకు రిపోర్టు ద్వారా తెలుస్తుంది. మన రైతాంగానికి 1952 సంవత్సరంలో రూ. 524 కుటుంబానికి అప్పు ఉంటే ఈవాళ తగ్గుతుంది కదా అని ఆశించాము. కాని రూ. 912లకు అయిపోయింది అంటే ఎంత భారం పెరిగిందో బోధపడుతుంది. ఆ తరువాత ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో మొట్టమొదట మేము ఇదివరకు ఒకసారి మారిటోరియమ్ డిక్లేర్ చేస్తారని ఇక్కడ నాన్ ఆఫీషియల్ బిల్ తీసు కొచ్చాము. దానికి ఇప్పుడు కాదు అన్నారు. గోపాలరెడ్డి ఆంధ్రలో ఉండగా తప్ప కుండా తెస్తామన్నారు. కాని అది తేలేదు. ఇప్పటికీ తేలేదు. వాళ్లకు ఇవాళ గవర్న మెంటు ఇచ్చేటటువంటి అప్పు లెక్కలు చూస్తే దాదాపు 10% కూడ కనర్ అప్ కాలేదని తెలుసు. కనుక వాళ్లకు ఏమైనా రిలీఫ్ ఇస్తారా, లేదా? రిలీఫ్ ఇవ్వక ఈవాళ ఈ పన్నులు వసూలుచేసే పద్ధతి చూస్తే చాల దారుణంగా ఉన్నదని చెబుతున్నాను. ఒక్కొక్కరి మీద పడి వాళ్ళ ఆస్తి లెక్కలేకుండా వసూలు చేస్తున్నారు. నేను వారి దృష్టికి తెస్తు న్నాను. ధూళిపాళ్ళ అనే ఊరులో మేము ఇస్తామన్నారు. మా సంగతి ఏమిటంటే ఆడవాళ్లు ఉంటే వాళ్ల ఇండ్లు పగుల గొట్టి లోపలకుపోయి వసూలుచేయడానికి ప్రయ త్నించడం జరిగింది. తరువాత సత్తెనపల్లిలో ఒకాయన సత్యాగ్రహం చేశాడని కోపంతో అతని ఇంటికిపోయి, కందులు అవన్నీ కూడ డిమాండు నోటీసు కూడ లేకుండా తీసుకోవడం ఇదీ నేను ఉదాహరణంగా చెబుతున్నాను. ఇలాంటివి ఇవాళ జరుగుతున్నది చాల జాస్తిగా ఉన్నది. మరి అనంతపూర్ సంగతి చెప్పారు. క్రింది అధికారులేమో పంట తక్కువగా ఉన్నదని వాళ్లు వ్రాస్తే మీరు తక్కువ ఉన్నదని వ్రాశారు. కనుక మేము పైకి పంపించేటటువంటి లెక్కలు తప్పుగా ఉన్నవి, కనుక మీరు సరిదిద్దుతారా లేదా అని చెప్పి

ఈవాళ హూరాన్ చేస్తున్నారు. దానికి రెవిన్యూ బోర్డు మెంబరు ఎవరైనా పంపిస్తామన్నారు. ఇంతవరకు పోయినట్లు లేదు. రెవిన్యూ బోర్డు మెంబరు పోతే తప్పకుండా పై అధికారులను బలపరచడమే జరుగుతుంది. కనుక ఈ విధంగా క్రింద పండినదేమో గుర్తించకుండా పైన అధికారులు వేసిన అంచనాలను కరెక్టుగా తీసుకొని హూరాసీమెంటు తోటి చాల నిర్బంధంగా నిరంకుశముగానే ఈవాళ వసూలు చేయడం చాల తప్పు. ఆ తరువాత ఇంకొకటి ఉన్నది మీరు చెప్పేటటువంటి ఫిగర్సులన్ని ఎంత కరెక్టు అయినవో మాకు ఆలోచడంలేదు. గవర్నమెంటు ఇచ్చేటటువంటి పుస్తకాలలో తప్పులున్నాయా లేక పోతే మా లెక్కలలో తప్పులున్నాయా మేము ఊహించుకోలేకుండా ఉన్నాము. 6 లక్షల ఎకరాలకన్న బంజరులు పంచడానికి వీలులేదని చెప్పారు. స్టాటిస్టికల్ డిపార్టుమెంటులో వేసినారు మొన్ననే ఇచ్చారు. 61వ సంవత్సరములోది. దానిలో వారు 40 లక్షల 20వేల ఎకరాలు కల్టివబుల్ వేస్ట్ ఉన్నదని వారు చెప్పారు. ఇది తప్పో అది తప్పో మాకేమీ తేలకుండా ఉంది ఆ తరువాత బంజరు భూములు ఇవ్వమంటే వారికి ఎట్లా ఇస్తామన్నారు దాని తరువాత ముందే శాసనసభలో ఉదహరించి చెప్పను బంజారా హిల్సు కోఆపరేటివ్ సొసైటీ, దానిలో సెక్రటరీస్ కూడ మెంబర్లే. మంత్రులు కూడా కొంతమంది దానిలో తెలిసో తెలియకో సభ్యులుగా చేరారు. నేను క్రిందటి తడవ దానిలో ఆ స్టేటుమెంటు ఇస్తారేమో 14 వందల ఎకరం పొలం 200 రూపాయలు మార్కెట్ రేట్ ఇచ్చామని అంటే యిది ప్రభుత్వమా లేకపోతే ఎవరికి కావలసినటువంటిది వాళ్ళు వ్రాసుకొనేటట వంటి [illegible] కోఆపరేటివ్ బ్యాంకా, లేకపోతే జాయింటు స్టాకు కంపెనీ యా అని [illegible]

1-30 P. M. The House then adjourned till Three of the Clock on Monday, the 16th March, 1964.